ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



శుక్రవారం న్యూఢిల్లీలో ఖర్గేసమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన రెజ్లర్లు ఫొగాట్, బజరంగ్‌పునియా -9లో

గుంటూరు : fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

7-9-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 220 పేజీలు: 12 వెల: 6.50



**శుభాకాంక్షలు**

వినాయక చవితి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు

-డా. గిరీశ్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**సెలవు** పండుగ సందర్భంగా శనివారం 'వార్త' కార్యాలయానికి సెలవు. ఆదివారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 9వ తేదీ సోమవారం

# బుడమేరును పరిష్కరిస్తా


## కేంద్రం అందిస్తున్న సహకారం మరువలేం..

## తెలుగురాష్ట్రాలకు రూ.3,300 కోట్లు నిధులపై ఎలాంటి సమాచారం లేదు

## వరదనష్టంపై నివేదిక సిద్ధమవుతోంది

## బుడమేరు వరద గత ప్రభుత్వ తప్పిదమే

## ఇంటింటికి నిత్యావసరకిట్లు అందిస్తున్నాం: సిఎం చంద్రబాబు



**విజయవాడ.సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో చోటు చేసు కున్న విపత్తుపై కేంద్రం అత్యవసరంగా స్పందించి సహాయక చర్యలను అందిస్తోందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రాష్ట్ర చరిత్రలోనే కేంద్రం ఇంత త్వరగా వరదలు విలయతాండవం చేసిన పరిస్దితుల్లో సహాయక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ స్పందించి స్వయంగా పరిస్దితులను గమనించారన్నారు.కేంద్ర సహాయచర్యల బృందం ఎంతో త్వరగా రాష్ట్రంలో పర్యటించిందన్నారు.వెంటనే సహాయక చర్యలను అందించడానికి కేంద్రం అంగీకరించిందన్నారు.అయితే కేంద్రం తెలుగు రాష్ట్రాలకు కలిపి రూ.3300కోట్లు విడుదల చేసిందనడంపై స్పష్టత లేదన్నారు.అధికారిక ప్రకటన లేదన్నారు.బుడమేర్లు గండ్లు పూడ్చాలి అదే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు.వరద ప్రాంతాల్లో సహాయక చర్యలపై అన్ని విధాల దృష్టి సారించామన్నారు,వరద ప్రాంతాల్లో బాధితుల కోసం ఉచిత బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వరదల వల్ల రాష్ట్రంలో 28 మంది చనిపోయారు.ఇళ్ళలో సామాగ్రి నష్టానికి ఏం చేయాలనే దానిపై ఆలోచిస్తున్నాం తెలుగు రాష్ట్రాలకు కేంద్రం సాయంపై ఇంకా సమాచారంలేదన్నారు. కేంద్రానికి ఇంకా ప్రాథమిక నివేదికలే పంపలేదు.వరద నష్టంపై అంచనాపై శనివారం ఉదయం ప్రాథమిక నివేదిక పంపుతామన్నారు.బాధితులకు సాయంపై కేంద్రంతో మాట్లాడుతున్నాం,ఏరియల్ సర్వే ద్వారా ముంపు ప్రాంతాలన్ని పరిశీలించామన్నారు. ప్రస్తుతంపైనుంచి ప్రవహం రావడం లేదు.ముంపు ప్రాంతాలన్ని పరిశీలించాను, ముంపు ప్రాంతాల్లో క్రమంగా నీరు తగ్గుతోంది.ముందు బుడమేరు గండ్లుపూడ్చాలి. ఇదే మాలక్ష్యం, బుడమేరు మూడోగండిని పూడ్చేందుకు

>>2



బుడమేరు ముంపులో రాయనపాడు

# ఇంకా తగ్గని ఉధృతి

## బుడమేరు గండిపనులు స్వయంగా పర్యవేక్షిస్తున్న మంత్రి నిమ్మల

**విజయవాడ సెప్టెంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ పరిధిలోని అనేక కాలనీల్లో ఇప్పటికీ వరద ఉద్ధృతి తగ్గలేదు. కొన్నిచోట్ల ఇళ్లలోకి వచ్చిన నీరు వెనక్కి తగ్గినా, వీధులు కాల్వలను తలపిస్తున్నాయి. అధిక శాతం జనం ఇళ్లకే పరిమితమయ్యారు. కొత్త రాజ రాజేశ్వరి పేటలోని పేదలు నివసించే కాలనీల్లో మోకాలి లోతులో నీరుంది. పలు అపార్ట్‌మెంట్లు, దుకాణ సముదాయాల చుట్టూ వరద చేరి, బయటకు రాలేకపోతున్నారు. చాలా కుటుంబాల వారు గ్రౌండ్‌ఫ్లోర్ ఖాళీ చేసి పై అంతస్తుల్లో గడుపుతున్నారు. వారిని పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ఎన్‌డీఆర్ఎఫ్, పోలీసు సిబ్బంది యత్నిస్తున్నా, ఇళ్లలోంచి బయటకు రావడం లేదు. సుందరయ్య నగర్, రాజీవ్‌నగర్, వుడాకాలనీ, నందమూరినగర్ కొత్త రాజరాజేశ్వరీపేట, భారత్‌మాతాకాలనీ, కండ్రిక, పాయకాపురం, డాబాకొట్లుసెంటర్ తదితర ప్రాంతాల్లోని వీధుల్లో గురువారం కూడా ముంపు తీవ్రత తగ్గలేదు. తమ్మినదుర్గానగర్ నుంచి కొత్త రాజరాజేశ్వరి పేట మార్గంలో ట్రాక్టర్లు, పొక్లెయిన్లు, లారీలపై తప్ప, ద్విచక్ర వాహనాలపై వెళ్లే పరిస్థితి లేదు. నగర శివారు రాయనపాడు వద్ద బుడమేరు ఉద్ధృతి మళ్లీ పెరిగింది. గురువారం రాత్రి 10 గంటల నుంచి గ్రామంలోకి వరద తాకిడి ఎక్కువైంది. దీంతో అక్కడి ఇళ్లు నీట మునిగాయి. రాయనపాడు రైల్వేస్టేషన్‌లో ట్రాక్‌ల పైకి వరదనీరు చేరింది. బుడమేరు వరద ప్రవాహంతో గ్రామస్థుల్లో ఆందోళన నెలకొంది. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయ కార్యక్రమాలు కొనసాగిస్తున్నాయి. విజయవాడ నగరాన్ని అతాకుతలలం చేసిన బుడమేరు ముంపు పనుల జలవ

>>2

# సహాయ పనులకు బృందాలుగా వెళ్లండి



## అధికారులను ఆదేశించిన డి.సిఎం పవన్ కల్యాణ్

## వరద సహాయ కార్యక్రమాలు ముమ్మరం చేయాలని సూచన

**విజయవాడ సెప్టెంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కల్యాణ్ వరద ముంపు ప్రాంతాల్లో సాగుతున్న సహాయక చర్యలు, పారిశుద్ధ్య నిర్వహణ పనులపై పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమీక్షించారు. ముంపు ప్రభావంతో ఉన్న గ్రామాలకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం, బృందాలుగా వెళ్లి పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ చేయడంతోపాటు ఎక్కడా నీరు నిలిచిపోకుండా చూడాలని స్పష్టం చేశారు. వీధుల్లో బ్లీచింగ్ చల్లించడంతోపాటు , డ్రైనేజీలు శుభ్రం చేసి నీరు నిలవకుండా చూసుకోవాలన్నారు. తాగు నీటి సరఫరాల్లో క్లోరినేషన్ ప్రమాణాలు పాటించాలన్నారు. ప్రజారోగ్య విభాగంతోనూ సమన్వయం చేసుకోవాలని స్పష్టం చేశారు.

ఈ రోజు సాయం త్రానికి పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.



## ప్రముఖ కవి, సినీ రచయిత

# వడ్డేపల్లి శ్రీకృష్ణ కన్నుమూత

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** ప్రఖ్యాత కవి, లలిత సినీగేయ రచయిత, సాహితీవేత్త డా. వడ్డేపల్లికృష్ణ ఇకలేరు. ఆయన వయస్సు 76 సంవత్సరాలు. 1949 జూలై 30న సిరిసిల్లాలో జన్మిం చారు. హైదరాబాద్ నగరంలోని నాగోల్‌లో స్థిరపడ్డారు. 1964 నుండి సాహితీ ప్రస్థానం కొనసాగిస్తూనే ఉన్నారు. సినిమా పాట పద్యం గేయం గజల్స్ విమర్శ వంటి అనేక ప్రక్రి యల్లో చివరిదాకా శ్రమిస్తూనే ఉన్నారు. వృత్తి రీత్యా పోస్టల్ శాఖలోప ఉద్యోగం ఆరంభించి 1978లో తెలుగు లలితగీతాలపై పరిశోధన చేశారు. 1980లో పిల్ల జమీందార్ సినిమాలో పాటల రచయితగా అనేక సినిమాలకు పాటలు రాశారు. సినిమాలకు దర్శకత్వంకూడా చేశారు. ఆయన దర్శకత్వం వహించి నిర్మించిన గోభాగ్యం లఘుచిత్రానికి అంతర్జాతయ గుర్తింపు, పలు పురస్కారాలు లభించాయి. బతుకమ్మ, రామప్ప రామణీయంలాంటి లఘు చిత్రాలకు నంది పురస్కారాలు లభించాయి. రెండు రోజుల క్రితమే తెలుగు రాష్ట్రాల సినీ రచయితల సంఘం ఆయన్ని జీవితసాఫల్య పురస్కారంతో ఘనంగా సత్కరించింది. ఇటీ వల అమెరి కాలో అటాతదితర వేడుకల్లో పాల్గొని ఆరోగ్యం దెబ్బతినడంతో హైదరాబాద్‌కు

>>2

# ధవళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

**_ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** ఎగువ నుండి వస్తున్న భారీ వరద నీరుకు ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ వద్ద 12.30 అడుగులకు నీటిమట్టం

>>2

# బాధితులకు కిట్ల పంపిణి

## వర్షం ఉన్నా అందరికి అందిస్తాం: మంత్రులు నాదెండ్ల, అచ్చెన్నాయుడు, దుర్గేష్



వరద బాధితులకు పంపిణికి నిత్యావసర వస్తువుల కిట్‌లను తీసుకుని వెళ్తున్న వాహనాల ప్రారంభకార్యక్రమంలో రాష్ట్రమంత్రులు నాదెండ్ల మనోహర్,అచ్చెన్ననాయుడు,కందుల దుర్గేష్

**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** వరద బాధితులందరికి ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్రమంత్రులు నాదెండ్ల మనోహర్, కింజరపు అచ్చెన్ననాయుడు, కందుల దుర్గేష్ స్పష్టం చేసారు. ఎవ్వరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అండగా నిలుస్తోంది, వరద ప్రభావిత ప్రాంతాల వారికి ఇంటింటికి నిత్యావసరవస్తువులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.విజయవాడ బీఆర్‌టీఎస్ రోడ్డు నుంచి నిత్యావసర సరుకులు పంపిణీని మంత్రులు ప్రారంభించారు.వీటిని పంపిణీకి తీసుకుని వెళ్తున్న వాహనాలను వారు పచ్చజెండా ఊపి ప్రారంభించారు.వరద ముంపు ప్రాంతాల్లో బాధితులందరికి నిత్యావసరవస్తువులను అందిస్తామని మంత్రులు తెలిపారు.ప్రతి ఇంటికి నిత్యావసర సరుకులు పంపిణీ నూరు శాతం జరిగే విధంగా ఆదేశాలు జారీ చేసామన్నారు.ప్రతి ఇంటికి 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు,కేజీ పంచదార,లీటరు పామాయిల్ సరుకులతో కిట్‌లె బాధితులకు అందిస్తామన్నారు.వర్షం ఉన్నా పంపిణీకి ఇబ్బంది లేకుండా ప్రతి బాధితునికి నిత్యవసర వస్తువులు అందుతాయన్నారు.విజయవాడ నగరంలోని వరద ముంపు ప్రాంతాలన్నింటిలోను పర్యటించామన్నారు.బాధితులకు సహాయక చర్యలను అందించినట్లు వివరించారు.అందరి పరిస్దితిపైన,ప్రాంతాల వారిగా అవగాహన ఉందన్నారు.చాలా ప్రాంతాలకు వరద ఉన్న సమయంలో ఆహర పదార్ధాలను డ్రోనుల ద్వారా అందిం చామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆరురోజులవుతున్నా, ఇప్ప టికి వరద సహాయక చర్యలను నిద్రాహరాలు మాని పర్య వేక్షిస్తున్నారు.ఆయన వరద బాధితుల పరిస్దితిని గమనించి తీవ్ర భావోద్వేగానికి గురవుతున్నారన్నారు.అయినప్పటికి గాంభీర్యంగా ఉంటూ వరద సహాయక చర్యలను పర్యవేక్షిసప్తున్నారు,భద్రతా సిబ్బంది వద్దన్న వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్నారన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అస్వస్దత ఉండి కూడా వరద సహాయక చర్యలను సమీక్షిస్తు న్నారన్నారు.ఈకార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని)తదితరులుపాల్గొన్నారు. **ప్రతి ఇంటికి మందుల**

>>2



ముంపులో ఉన్న కొల్లేరు ప్రాంతం

# ముంపులో కొల్లేరు గ్రామాలు

## లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

## పెరుగుతున్న నీటిమట్టంతో ప్రమాద ఘంటికలు

**కైకలూరు/ఏలూరు,సెప్టెంబర్,6 ప్రభాతవార్త:** బుడమేరు,తమ్మిలేరు గోదావరి వశిష్ట ఉప్పుటేరు ఇప్పుడు కొల్లేరు వరుసగా ఒకదాని వెంక ఒకటి జనాన్ని భయపెడుతున్నాయి.గత రెండు రోజులుగా కొల్లేరు 3.5 అడుగుల నీటిమట్టం పెరిగి కొల్లేరు గ్రామాల్లోకి వరద నీరు వేగంగా చేరుతోంది. దీంతో కొల్లేరు గ్రామాల్లో ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి.కొల్లేరు ఏలూరు మధ్య ప్రధాన కొల్లేరు రహదారులు వరద నీటిలో ఉన్నాయి. కొల్లేరు గ్రామాలకు ప్రధాన రహదారికి మధ్యలో సంబంధాలు తెగిపోవడంతో పడవే ప్రధాన రవాణా సాధనంగా మారింది.ఆక్వా రైతులు గజజగజలాడుతున్నారు. ఎప్పటికప్పుడు వరదలు వర్షాలు అల్పపీడనాలు మీదపడటంతో అధికారులు కూడా ఏమి చెయ్యాలో తెలియడం లేదు. ఒకవైపు సాయం మరోవైపు తమ

>>2

# వరదలకు గురై 33 మంది మృత్యువాత

## నాలుగు జిల్లాల్లో అపార పంటనష్టం

**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో భారీ వరదలు అనుహ్యంగా ప్రాణనష్టం, ఆస్తినష్టం కలిగించాయి.శుక్రవారానికి ప్రకృతివిపత్తులశాఖ అందించిన సమాచారాన్ని అనుసరించి 33 మంది వరదలకు మరణించారు. ఇద్దరు గల్లంతయ్యారు. ఎక్కువ ప్రాణనష్టం ఎన్టీఆర్ జిల్లాలో జరిగింది.ఈ ఒక్క జిల్లాలో 25 మందిమరణించారు.ఇద్దరు గల్లంతయ్యారు. గుంటూరు జిల్లాలో అయిదుగురు.పల్నాడు ఒకరు మరణించారు.విజయవాడ నగరంలో 9మందిమరణించారు.62424కోళ్ళు,420 పాడి పశువులు మరణించాయి., ఇక131 పవువైద్య శిబిరాలు నిర్వహించి,15092 పశువులకు వ్యాక్సిన్ వేసారు.170పైగా వరద బాధిత ప్రాంతాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఉపనదులు మున్నేరు రైతులను

>>2

# పాస్‌పోర్టు అంశంపై హైకోర్టులో జగన్ పిటిషన్

**విజయవాడ సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** ఏపీ హైకోర్టులో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పిటిషన్ వేశారు. దీనిపై కోర్టు విచారణ చేపట్టింది.

జగన్ లండన్ టూర్ కు సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చినట్లు కోర్టుకు పిటిషనర్ న్యాయవాది తెలిపారు. విజయవాడ ప్రజా ప్రతినిధుల కోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని పాస్ పోర్ట్ కార్యాలయం చెప్పింది. ఎన్ఓసి తీసుకోవాలని జగన్‌కు పాస్ పోర్ట్ కార్యాలయం లేఖ రాసింది. దీంతో పాస్ పోర్టుకు ఎన్ఓసిసి ఇవ్వాలిని పిటిషనర్ కోరారు. ఈ అంశంలో తదుపరి విచారణను హైకోర్టు సామవారానికి వాయిదా వేసింది.



7-9pg2exHMNWJQE.qxd:7-9pg2exHMNWJQE.qxd 01/01/01 9:55 AM Page 1





కొల్లేరు ప్రాంతంలో పర్యటించిన కలెక్టర్, ఎస్పీ

# ముంపులో కొల్లేరు గ్రామాలు

>> ప్రాంతంలోనే సాయం కోరుతున్న చేతులు ఎలా ఒత్తిడి పెరిగింది. గోదావరి వరద గంట గంటకుపెరగడంతో లంక గ్రామాల్లో పరిస్థితి దారుణంగా ఉంది. అటు కొందరు ఇటు కొందరు పరిగెట్టక తప్పడంలేదు. పశ్చిమ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పశ్చిమ జిల్లాలోని కొల్లేరు ముంపు ప్రాంతాలను గోదావరి లంక గ్రామాలను పరిశీలిస్తున్నారు. ఉప్పుటేరులో వరద నీటి ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న గుర్రపుడెక్క, తూడులను యుద్ద ప్రాతిపదికన శుక్రవారం సాయంత్రంలోగా తొలగించాలని ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. కైకలూరు మండలం సోమేశ్వరంలో శుక్రవారం ఉప్పుటేరులో వరద ఉధృతిని జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్, ఇరిగేషన్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ వెట్రిసెల్వి పరిశీలించారు. ఉప్పుటేరులో వరద ప్రవాహ స్థితి, గుర్రపుడెక్కను సుమారు 500 మీటర్ల మేర డ్రోన్ల ద్వారా కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ కొల్లేరు నుండి వరద నీరు ఉప్పుటేరు ద్వారా వెళ్లేందుకు గుర్రపుడెక్క అడ్డంకిగా ఉండడంతో వరద నీటి కారణంగా కొల్లేరు ప్రాంతంలోని పలు గ్రామాలలో వరద నీటి ముంపు నుండి ఇంకా బయటకు రాలేదన్నారు. గురువారం కొంతమేర గుర్రపుడెక్క తొలిగించినప్పటికీ గుర్రపుడెక్క ఉప్పుటేరు సోమేశ్వరంలోని రైల్వే ట్రాక్ వద్ద నిలబడిపోవడంతో వరదనీటి ప్రవాహం వేగంగా సాగడంలేదన్నారు. దీని కారణంగా కొల్లేరు గ్రామాలలో వరద నీరు తగ్గడంలేదని అ దృష్ట్యా అత్యవసరంగా మరిన్ని ప్రొక్లెయిన్లను ఏర్పాటుచేసి యుద్ధప్రాతిపదికన గుర్రపుడెక్కను తొలగించాలని ఇరిగేషన్, రోడ్లు భవనాల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సమీక్షిస్తున్నారని ఈ రీత్యా సాయంత్రంలోగా గుర్రపుడెక్కను తొలగించాలన్నారు.

**కలెక్టర్,ఎస్పీకి తృటిలో తప్పిన ప్రమాదం:** సోమేశ్వరం రైల్వే ట్రాక్ వద్ద నిలిచిపోయిన గుర్రపుడెక్కను, వరద నీటి ఉధృతిని పరిశీలించేందుకు ట్రాక్టర్‌పై రైల్వే ట్రాక్ వరకు వెళ్లి రైల్వే ట్రాక్‌పై నుండి ఉప్పుటేరును పరిశీలించే సమయంలో అకస్మాత్తుగా రైల్వే ట్రాక్‌పైకి బొకోరో ఎక్స్‌ప్రెస్ రావడంతో రైల్వే సిబ్బంది కలెక్టర్, ఎస్పీ, సిబ్బందిని అప్రమత్తం చేయడంతో ట్రాక్ పక్కన ఉన్న స్థలంలో కలెక్టర్, ఎస్పీ ఉండడంతో ప్రమాదం తప్పింది. కలెక్టర్ వెంట ఆర్డీఓ ఎన్ఎస్.కె.ఖాజావలి, ఇరిగేషన్ ఎస్ఈ సిహెచ్ దేవప్రకాష్, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ హబీబ్ భాషా, డిఎస్పీలు డి.శ్రావణ్ కుమార్, జయసూర్య, తహశీల్దార్ ఉదయ భాస్కర్, కైకలూరు రూరల్ ఇన్‌స్పెక్టర్ బి.కృష్ణకుమార్ తదితరులు ఉన్నారు.

# వరదలకు గురై 33 మంది మృత్యువాత

>> కడగండ్ల పాలు చేసాయి. కృష్ణా, ఎన్టీఆర్‌ఆర్, గుంటూరు. ఏలూరు జిల్లాల ప్రాంతాల్లో అపారపంట నష్టం జరిగింది. వరదలు తగ్గుముఖం పట్టిన తరువాత పరిశీలిస్తే రైతు గుండె తర్కుపోయే పరిస్దితులు కన్పిస్తున్నాయి. ఎన్నడులేని రీతిలో కృష్ణా, మున్నేరు .కట్టలేరు. వైరా, ఏనుగువాడు, నల్లవాగుల ముంపులో పంట పొలాలు పూర్తి ధ్వంసమయ్యాయి. ప్రభుత్వ లెక్కల మాట అటుంచితే రైతులు చెబుతున్న సమాచారం మేరకు మాగాణిపైరు 2.50లక్షల హెకార్టుల్లో దెబ్బతింది. మున్నేరు ముంపుకు గురైన తెలంగాణా జిల్లా సరిహద్దు ప్రాంతాల నుంచి ఎన్టీఆర్ జిల్లా అంతట పంట చేలు దారుణంగా దెబ్బతిన్నాయి.

ఆకుకూరతోటలు, టమోటో, మిర్చి, వంగ, బెండ తోటలు వేల ఎకరాలు వరద నీటి మునిగి కుళ్ళిపోతున్నాయి. ఈ సీజన్ ఆరంభంలోనే పునాస పంట దారుణంగా దెబ్బతిని బావురుమన్న ఎన్టీఆర్ జిల్లా మెట్టరైతుకు ఈ వరదలు శాపంగా మారాయి. అలుగులు బారిన చెరువులు, కట్టలు తెగిన తటాకాలు రైతును గోడుమని విలపించే విధంగా చేసాయి. పసుపు, జొన్న, మొక్కజొన్న పంటలు దారుణంగా దెబ్బతిన్నాయి. ఉద్యాన పంటలకు భారీ నష్టం వాటిల్లింది. బంటుమిల్లి, కైకలూరు. కలిదింది. గన్నవరం తదితర ప్రాంతాల్లో భారీగా పంటనష్టం జరిగింది.

# బుడమేరును పరిష్కరిస్తా

>> సైన్యం కుడా వచ్చారు. మూడో గండిని ఇవాళ రాత్రికి పూడ్చాలని సర్వశక్తులు ఒడ్డుతున్నామన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల వలనే బుడమేరు పొంగిందన్నారు. తమ ప్రభుత్వ హయంలో బుడమేరు అబివృద్ధికికేటాయించిన రూ.500కోట్లు నిధులు దారి మళ్ళించారన్నారు. బుడమేరు సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. విజయవాడ నగరం ఇప్పుడిప్పుడే వరద ప్రభావం నుంచి తేరుకుంటుందన్నారు. అన్ని ముంపు ప్రాంతాలకు రవాణా సదుపాయం మెరుగుపడుతుందన్నారు. విజయవాడ నగర సహాయక చర్యలపై మంత్రులు, అధికారులతో ఏపీ చంద్రబాబు శుక్రవారం ఉదయమే టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. వరద ప్రాంతాల్లో పారిశుద్ద్య పనులను అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు. ఫైరింజన్లతో రోడ్లు, కాలనీలు, ఇళ్ళ శుభ్రతను మరింత వేగవంత చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. వరదలకు ఇళ్ళలో చెడిపోయిన ఎలక్ట్రానిక్ వస్తువులను మరమ్మత్తు చేయించేందుకు నిపుణులను పిలిపించాలన్నారు. బుడమేరకు పడిన గండ్ల పూడ్చివేత పనులను సీఎం చంద్రబాబుకు కాన్ఫరెన్స్‌లో అధికారులు వివరించారు, బుడమేరు గండ్ల పూడ్చివేతలో భారత ఆర్మీకి చెందిన టాస్క్‌ఫోర్సు విభాగం పనిచేస్తోంది,. యుద్ద ప్రతిపాదికన పనులు చేపట్టి, ఇప్పటకే రెండు గండ్లను పూడ్చివేసారు. క్లిష్టంగా ఉన్నమూడె గండికి ఆర్మీసహకారంతో పూడ్చివేత పనులు కొనసాగుతున్నాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు నిత్యాడసర కిట్లను నేటి నుంచి పంపిణీ చేయనున్నారు. పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ వీటిని పంపిణీ చేస్తారు. మొదటి రోజు 50వేల కుటుంబాలకు కిట్లు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసారు. ఒక్కో కిట్‌లో 25 కేజీల బియ్యం, కిలో కందిపప్పు, కిలో పంచదార, రెండు కిలోల చోప్పున ఉల్లిపాయలు, బంగాళ దుంపలు లీటరు నూనె ఉంటాయి, మొత్తం రెండు లక్షల కుటుంబాలకు వీటిని పంపిణీ చేసేందుకు వీటిని ఏర్పాట్లు చేసారు. ఎవరికి ఏ మెడిసిన్ కావాలన్నా అందుబాటులో ఉంచాలి. ఇంటింటికి వెళ్ళి మందుల కిట్లు ఇవ్వాలన్నారు. పంటనష్టంపై అంచనాలు నమోదు చేయాలి అని చంద్రబాబు తెలిపారు. నిత్యావసర వస్తువుల కిట్లు సరఫరాపై సీఎం చంద్రబాబు అధికారులనుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గురువారం వరుసగా అయిదువ రోజు సీఎం చంద్రబాబు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. కలెక్టర్ కార్యాలయం నుంచి ఎనికేపాడు మీదుగా పొలాల్లోకి వెళ్లి బుడమేరు ముంపు ప్రాంతాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు. కీసరపల్లి ప్రాంతాల్లో వంతెన మీద నుంచి ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. దెబ్బతిన్న పంటల వివరాలు స్థానికులను అడిగి తెలుసుకున్న సీఎం. అక్కడి నుండి మరో ప్రాంతానికి పరిశీలనకు వెళ్లిన సీఎం. వరద ప్రభావిత ప్రాంతాల్లో చాలావరకు వాహనాలు దెబ్బతిన్నాయి. కొన్ని వాహనాలకు ఇన్సూరెన్స్ ఉంది. మరికొన్ని వాహనాలకు ఇన్సూరెన్స్ లేదు. వీటిని విశ్లేషించి రెండు కేటగిరీలుగా విభజించాం. ఇందులో మొదటిది పది రోజుల్లో ఇన్సూరెన్స్ ఇప్పించడం. దీన్నో ప్రధాన బాధ్యతగా పెట్టుకున్నాం. రెండోది ఎవరైతే వ్యాపారాలు చేస్తున్నారో బ్యాంకు రుణాలు తెచ్చుకు న్నవారు గానీ, వారు సొంతంగా డబ్బులు పెట్టుకున్న వారుగానీ చాలావరకు నష్టపోయారు. మొత్తంమీద అధికారులందరూ ప్రతికూల ప్రాంతాల్లోకి సైతం వెళ్ళి ఇబ్బందులను అధికమిస్తూ చర్యలు తీసుకుంటున్నారు. నీరు బాగా ఉండే ప్రాంతంలో అక్కడి స్టాఫ్ కూడా నిర్వీర్యం అయిపోయింది. సచివాలయాలు కూడా పనిచేయలేని పరిస్థితులున్నాయి. సచివాలయాలు కూడా పనిచేయలేని పరిస్థితులున్నాయి. ఇలాంటి పరిస్థితులున్నప్పటికీ పెద్ద ఎత్తున అందరూ బాగా పనిచేస్తున్నారు. వారిని అభినందిస్తున్నాను. ప్రజలను కూడా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా వారి నుంచి కూడా సరైన విధంగా ఫీడ్ బ్యాక్ వస్తోంది. అన్ని సచివాలయాల్లో వచ్చే సమాచారాన్ని తీసుకుని ముందుకెళ్తున్నాం. నిత్యావసర సరుకులు ఇస్తే మేము వంట చేసుకుంటామనే ఫీడ్ బ్యాక్ కొందరి దగ్గరి నుంచి వస్తోంది. దీన్ని కూడా పరిశీలిస్తాం. ఎక్కడైతే నీళ్లు లేవో రేపు ఒక ప్యాకేజీ ఇస్తున్నాం. వరద బాధితుల సహాయార్థం భారీగా విరాళాలు, సేవలు అందిస్తున్న వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# ఇంకా తగ్గని ఉధృతి

>> నరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. నిమ్మల ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తితో రేయింబవళ్లూ వరద నియంత్రణ చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బందిని ఉత్తేజితులను చేస్తున్నారు. ముంపు నుంచి విజయవాడ నగరం తేరుకునేవరకూ తాను తిరిగి వెళ్లేది లేదంటూ వర్షంలోనూ కాల్వగట్లపైనే గడుపుతున్నారు. బుడమేరు మళ్లింపు కాలువకు మూడురోజుల క్రితం గండ్లు పడిన సంగతి తెలిసిందే. ఎడమగట్టుమూడుచోట్ల తెగిపోగా కుడి గట్టుకు ఏడుచోట్ల గండ్లు పడ్డాయి. ఈనీరంతా విజయవాడ నగరంతో పాటు దిగువనున్న గ్రామాల్లోకి పంట పొలాల్లోకి పోటెత్తుతోంది. ఈ వరద నియంత్రణ చర్యలను బుధవరాం నుంచే మంత్రి రామానాయుడు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. గురువారం రాత్రికల్లా ఈలప్రోలు, కవులూరు వద్ద గండ్లకు మరమ్మతులు పూర్తయ్యాయి. ఆనక రాయనపాడు నుంచి సింగ్‌నగర్ వైపు వరద పోటెత్తగా ఆ ప్రాంతంలోని మూడు భారీ గండ్లను పూడ్చే పనుల్లో నిమగ్నమయ్యారు.



బుడమేరు గండ్లుపూడ్చివేత పనులను పర్యవేక్షిస్తున్న మంత్రి నిమ్మల

నీళ్లు బురదకారణంగా అక్కడికి వాహనాలు వెళ్లేపరిస్థితి లేకపోవడంతో సిబ్బందితో కలిసి నడిచి వెళ్లారు. బుడమేరు గండిపూడిక పనుల గురించి నిమ్మల మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికి రెండు గండ్లు పూడ్చినట్లు తెలిపారు. మూడవ గండిని ఆర్మీసహయంతో పూడుస్తున్నామన్నారు. తాము చేస్తున్న పనులను సీఎం చంద్రబాబు ,మానవ వనరుల శాఖా మంత్రి నిరంతం పర్యవేక్ష చేస్తున్నట్లు తెలిపారు.

# బాధితులకు కిట్ల పంపిణి

>> **కిట్‌లు:** విజయవాడ నగరంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రతి ఇంటికి ఆరు రకాల మందులతో కూడిన కిట్‌లను అందిస్తున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మువ్వా తిరుమల కృష్ణబాబు తెలిపారు. వీటితో పాటు ఆరోగ్య సమస్యలు రాకుండా ఏలా స్పందించాలనే అంశంపైన, వస్తే తీసుకోవాల్సిన చర్యలపైన కరపత్రాలు పంపిణీ చేస్తున్నామన్నారు. జర్వం, జలుబు, డయేరియా, ఒంటి నోప్పులకు అత్యవసర మందులతో కూడిన కిట్లు రూపొం దించామన్నారు. ఏ అనారోగ్యానికి ఏ మందులు వేసుకోవాలో కరపత్రంలో తెలియజేస్తున్నామన్నారు. ప్రస్తుతం వరద ప్రభావిత ప్రాంతాల్లో 80వైద్యశిబిరాలు కొనసాగుతున్నాయన్నారు.

105 రకాల మందులు, ర్యాపిడ్ టెస్ట్ కిట్‌లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఆసుపత్రులు, వైద్యకళాశాలల సహకారంతో 26అదనపు శిబిరాలు ఏర్పాటు చేసామన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 06/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 623177
2nd Prize Rs.7000/- 11637
3rd Prize Rs.3500/-
09438 21317 31491 33530 42498
51268 62409 84523 97697 97885
4th Prize Rs.200/-
0209 0274 3035 3117 3835
4398 6697 6779 7080 9700
5th Prize Rs.100/-
0001 0040 1632 1900 2634
3050 5008 6402 6849 7641
6th Prize Rs.50/-
0046 1276 4444 5970 7471 8716
0060 1411 4541 6048 7658 8755
0074 1471 4753 6133 7679 8915
0197 1588 4819 6147 7709 8940
0279 1771 4866 6152 7809 8964
0379 2577 4885 6214 7811 8981
0440 2631 4915 6232 8025 9039
0545 3072 4966 6244 8076 9052
0573 3139 5007 6246 8167 9086
0870 3148 5083 6700 8212 9196
0947 3263 5159 6701 8263 9515
1157 3384 5177 6937 8282 9582
1158 3420 5194 6964 8393 9654
1192 3778 5209 6975 8478 9822
1242 3791 5257 7036 8480 9864
1247 3840 5557 7116 8496
1252 4268 5624 7181 8592

SINGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 714007
2nd Prize Rs.7000/- 48372
3rd Prize Rs.3500/-
03404 06735 15847 29506 36135
38581 38758 52841 61353 88041
4th Prize Rs.200/-
1204 2349 2995 4355 4771
6285 6876 7362 9514 9749
5th Prize Rs.100/-
0596 2076 2176 3288 6265
7201 8915 8960 9325 9742
6th Prize Rs.50/-
0048 2041 3754 5167 6518 8312
0137 2073 3820 5168 6712 8321
0446 2201 3993 5193 6750 8395
0567 2206 4056 5325 6961 8603
0620 2368 4288 5515 6966 8873
0812 2537 4298 5593 7015 8987
0859 2612 4420 5688 7054 9038
0882 2621 4437 5691 7134 9156
0967 2672 4451 5810 7139 9172
1011 2719 4472 5811 7342 9270
1112 2891 4500 5981 7379 9388
1153 2970 4506 6012 7452 9708
1313 3031 4547 6047 7484 9743
1398 3061 4605 6086 7491 9829
1580 3163 4759 6164 8003 9901
1615 3525 4762 6289 8189
1645 3668 4981 6517 8275

KUIL SERIES Dr No:10
1st Prize Rs.100000/- 418745
2nd Prize Rs.7000/- 19301
3rd Prize Rs.3500/-
00920 08871 34155 39774 45990
80990 82473 84018 88547 97138
4th Prize Rs.200/-
2475 4498 5605 5640 5789
6785 6907 7296 7759 8892
5th Prize Rs.100/-
0441 1903 2069 2214 2646
4347 4576 5408 6041 7682
6th Prize Rs.50/-
0128 2039 3325 5043 7146 8587
0190 2059 3329 5052 7186 8602
0362 2234 3470 5263 7217 8968
0480 2275 3554 5364 7267 9029
0597 2298 3747 5784 7290 9105
0753 2408 3780 6044 7301 9174
0765 2767 3889 6315 7479 9351
1152 2844 3962 6492 7600 9378
1262 2908 4676 6611 7775 9458
1338 2943 4683 6774 7779 9572
1437 3075 4727 6909 7783 9640
1478 3147 4897 6976 7906 9740
1584 3173 4904 6987 8032 9824
1680 3213 4906 6991 8102 9909
1739 3233 4913 7028 8267 9942
1806 3238 4952 7048 8404
1841 3298 5013 7074 8506

ROSA SERIES Dr No:10
1st Prize Rs.100000/- 358575
2nd Prize Rs.7000/- 28051
3rd Prize Rs.3500/-
03316 18719 50228 53892 54426
71283 82266 84742 85222 93882
4th Prize Rs.200/-
0397 2035 2220 2460 3909
6046 7005 7123 9852 9938
5th Prize Rs.100/-
0533 0776 1391 3265 5680
5716 6646 7951 9632 9763
6th Prize Rs.50/-
0103 1359 3195 5401 6673 8573
0159 1535 3212 5513 6811 8663
0188 1696 3489 5653 7074 8795
0220 1778 3658 5696 7112 8808
0401 1807 3711 5718 7266 8817
0423 1899 3933 5882 7278 8893
0448 1925 4102 5959 7478 9110
0469 2177 4189 6011 7572 9322
0701 2323 4302 6014 7722 9326
0720 2379 4375 6042 7823 9402
0756 2457 4379 6056 7850 9434
0936 2606 4698 6226 7999 9622
0995 2692 4706 6258 8097 9788
1096 3071 4820 6355 8107 9798
1152 3097 5028 6449 8305 9799
1254 3135 5258 6469 8376
1296 3153 5375 6608 8406

DEAR SERIES Dr No:10
1st Prize Rs.100000/- 943384
2nd Prize Rs.7000/- 33463
3rd Prize Rs.3500/-
20289 24710 25496 28794 41215
44951 46141 53572 88553 91572
4th Prize Rs.200/-
0066 1094 1882 2414 3196
3307 3896 5000 6326 8257
5th Prize Rs.100/-
0170 0344 2234 2959 3080
3507 6777 8323 8418 8593
6th Prize Rs.50/-
0139 1678 3447 5217 6927 8747
0198 1816 3632 5223 6958 8751
0220 1881 3748 5291 7016 8801
0577 2065 3860 5494 7299 8869
0725 2110 3916 5830 7321 8910
0779 2192 4179 5860 7757 8917
0861 2573 4210 5944 7765 8947
0863 2597 4246 5948 8007 9134
0915 2598 4538 5981 8059 9138
0935 2707 4627 6056 8125 9217
1248 2759 4652 6158 8215 9233
1401 2920 4807 6171 8264 9327
1430 3035 4838 6283 8330 9674
1460 3048 4904 6355 8513 9831
1659 3191 4935 6523 8617 9967
1668 3232 4940 6795 8652
1674 3377 4975 6902 8742

THANGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 815738
2nd Prize Rs.7000/- 77803
3rd Prize Rs.3500/-
06845 10473 15548 22410 27287
49503 55151 61305 69158 90809
4th Prize Rs.200/-
0018 1156 1601 2070 5354
5621 6487 6981 7597 8519
5th Prize Rs.100/-
0434 1452 1504 3162 5972
7237 7413 8342 9067 9356
6th Prize Rs.50/-
0176 1971 3541 5226 6689 8223
0249 2221 3591 5437 6734 8473
0488 2480 3729 5510 6738 8533
0691 2543 3947 5588 6765 8728
0758 2550 4044 5689 7005 8917
0776 2566 4214 5713 7016 9013
0780 2581 4265 5827 7025 9047
0996 2598 4280 5917 7141 9110
1086 2658 4379 6019 7400 9271
1237 2750 4449 6137 7444 9283
1291 2892 4526 6306 7488 9318
1306 2928 4684 6411 7621 9389
1349 2945 4743 6509 7659 9741
1352 3005 4904 6512 7785 9745
1371 3098 4917 6528 7849 9800
1916 3200 4962 6564 7867
1966 3489 5134 6624 7879

THE GOVERNMENT OF BODOLAND
Results of 06/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 791203
2nd Prize Rs.7000/- 38287
3rd Prize Rs.3500/-
02188 10550 11533 11695 25079
31824 34139 76024 79365 82613
4th Prize Rs.200/-
0301 1552 1910 3214 4091
4896 5019 6023 6504 9838
5th Prize Rs.100/-
1406 1509 1900 1974 2013
2926 2967 4170 6309 9671
6th Prize Rs.50/-
0147 1995 3917 5392 6839 8692
0149 2317 3948 5461 6841 8782
0230 2319 3963 5492 7019 8819
0371 2711 4038 5613 7142 8854
0419 2745 4209 5614 7190 9009
0468 3150 4217 5625 7495 9190
0486 3185 4266 5755 7583 9222
0805 3187 4315 5758 7720 9249
1168 3338 4334 5790 7763 9258
1383 3662 4346 5904 7834 9321
1505 3730 4400 6098 8085 9428
1618 3741 4975 6222 8108 9477
1691 3786 5051 6307 8252 9527
1743 3821 5141 6548 8313 9959
1872 3866 5183 6571 8322 9997
1938 3908 5193 6647 8486
1967 3909 5297 6750 8548

NALLANERAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 326101
2nd Prize Rs.7000/- 91149
3rd Prize Rs.3500/-
06815 11132 32006 40287 69231
70802 71611 75988 80674 88381
4th Prize Rs.200/-
0104 0209 1032 2555 2615
2861 3054 8092 8294 8370
5th Prize Rs.100/-
0445 1470 2577 4300 4826
5559 5881 7359 8303 9648
6th Prize Rs.50/-
0073 2225 3518 5092 6750 8106
0100 2240 3568 5163 6751 8111
0275 2390 3606 5236 6775 8223
0338 2468 3674 5377 6849 8256
0340 2484 3747 5507 6888 8281
0473 2506 3779 5717 6912 8346
0562 2521 3852 5847 7066 8512
0926 2562 4133 5892 7069 8776
1042 2578 4173 6098 7075 8784
1229 2725 4209 6131 7134 9072
1249 2860 4241 6206 7249 9409
1272 2872 4305 6285 7296 9429
1381 2911 4443 6304 7377 9505
1434 2985 4615 6366 7705 9595
1466 2988 4902 6436 7797 9904
1799 3256 4952 6515 7840
1965 3303 5056 6627 7887

KUMARAN SERIES Dr No:10
1st Prize Rs.100000/- 635854
2nd Prize Rs.7000/- 16399
3rd Prize Rs.3500/-
03770 19362 19876 24815 30701
60476 69645 71290 76439 90069
4th Prize Rs.200/-
0838 1078 1746 2209 3169
3730 6239 8175 8552 9128
5th Prize Rs.100/-
0105 3268 3884 4064 5026
5655 6071 6538 7531 8580
6th Prize Rs.50/-
0010 2095 3046 4888 6298 8006
0275 2106 3144 4996 6359 8027
0356 2163 3194 5037 6517 8036
0465 2438 3240 5192 6634 8195
0494 2509 3479 5316 6892 8274
0534 2576 3529 5332 6903 8374
0746 2599 3557 5352 6930 8404
0844 2661 3791 5643 7046 8972
1194 2698 3978 5652 7063 8978
1409 2719 3979 5726 7155 9011
1470 2782 3993 5769 7411 9468
1705 2791 4120 5828 7460 9506
1751 2831 4354 5861 7525 9707
1837 2891 4633 5899 7613 9747
1880 2959 4651 5943 7864 9912
1911 2994 4753 6045 7878
2059 2998 4777 6228 8000

VISHNU SERIES Dr No:10
1st Prize Rs.100000/- 574792
2nd Prize Rs.7000/- 45415
3rd Prize Rs.3500/-
15313 24431 32918 39658 41669
42788 44290 47980 51645 87429
4th Prize Rs.200/-
0819 1139 1321 2045 2921
3022 4206 8031 8250 9882
5th Prize Rs.100/-
0016 2110 2296 2665 3798
4494 6808 8071 8680 9645
6th Prize Rs.50/-
0216 3325 4259 5477 6929 8525
0556 3393 4264 5516 7010 8627
1270 3428 4286 5633 7081 8727
1361 3481 4398 5652 7238 8853
1410 3507 4447 5676 7387 8934
1447 3604 4502 5699 7457 9014
1539 3704 4626 5797 7475 9033
1815 3706 4675 5870 7518 9180
2070 3761 4787 5880 7575 9186
2259 3831 4798 5958 7631 9194
2307 3846 4802 6012 7771 9266
2438 3927 4806 6242 8072 9456
2558 3946 4893 6469 8136 9839
2703 3988 5012 6485 8279 9915
2727 4042 5210 6588 8412 9939
2732 4061 5335 6679 8426
3163 4237 5475 6900 8521

SWARNALAXMI SERIES Dr No:10
1st Prize Rs.100000/- 454687
2nd Prize Rs.7000/- 32838
3rd Prize Rs.3500/-
19881 21796 32511 43529 43711
54323 65328 76465 98294 98711
4th Prize Rs.200/-
0906 1017 1128 5778 6363
6652 7804 8579 8815 9077
5th Prize Rs.100/-
0155 2556 2839 3195 3757
5219 5312 5540 7106 8159
6th Prize Rs.50/-
0110 1606 3105 4581 6947 8251
0201 1679 3153 5182 7042 8313
0257 2323 3155 5305 7063 8358
0259 2353 3179 5310 7341 8383
0261 2358 3244 5403 7360 8549
0440 2373 3289 5944 7415 8682
0463 2378 3361 5958 7424 8823
0794 2379 3396 6291 7454 9412
0799 2491 3630 6402 7480 9432
0925 2538 3673 6421 7497 9520
1004 2574 3712 6427 7616 9701
1188 2665 3825 6509 7624 9767
1397 2688 3947 6512 7646 9781
1475 2722 4216 6566 7901 9842
1485 2740 4245 6650 7974 9932
1523 2742 4444 6863 8008
1540 2978 4518 6921 8214

LION SERIES Dr No:10
1st Prize Rs.100000/- 564584
2nd Prize Rs.7000/- 75950
3rd Prize Rs.3500/-
18615 29452 31244 31766 42443
53396 64286 75435 86371 97260
4th Prize Rs.200/-
0805 3436 3503 3591 6327
6746 6750 7500 8860 9015
5th Prize Rs.100/-
1736 4050 4304 4681 4693
6124 6451 7504 8404 9982
6th Prize Rs.50/-
0174 1520 2986 4851 7266 8786
0204 1544 3138 5124 7308 8910
0261 1594 3193 5250 7460 9153
0263 1596 3425 5474 7463 9207
0310 1674 3534 5818 7566 9255
0334 1704 3582 5821 7796 9278
0434 2008 3704 5839 7993 9321
0437 2019 3710 5878 8162 9342
0453 2084 4049 6067 8177 9430
0600 2226 4166 6215 8213 9444
0658 2340 4210 6264 8216 9581
0837 2513 4439 6294 8309 9627
0979 2586 4448 6571 8311 9812
0987 2603 4473 6677 8342 9830
0988 2604 4637 6705 8358 9865
1038 2610 4671 6893 8460
1199 2673 4827 7030 8553

# కన్నుమూత

>> వచ్చి ఆస్పత్రిలో చేరారు. నెలరోజుల చికిత్స తర్వాత డిశ్చార్జ్ అయ్యారు. నిన్న మళ్లీ ఇబ్బంది అనిపించడంలో నిమ్స్ ఆస్పత్రిలో చేరారు. ఈరోజు ఉదయం తుదిశ్వాస విడిచారు. వద్దేపల్లికృష్ణ డా. సినారె ఇష్టపడ్డ రచయిత. పదివేలకుపైగా లలితగేతాలను పరిశీ లించి పిహెచ్‌డి పూర్తిచేశారు. ఆకాశవాణి, దూరదర్శన్‌లలో ఆయన వందలాది లలితగేతాలు ప్రసారమయ్యాయి. వద్దేపల్లి 40కిపైగా నృత్య రూపకాలు రాశారు మరెన్నో పుస్తకాలు ప్రచు రించారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన కృష్ణ జయజయహే తెలంగాణ నృత్య రూపకాన్ని రచించి రాష్ట్రవ్యాప్త ప్రదర్శనలు మంచి పేరుప్రఖ్యాతులు సాధించారు. ఆయన కుటుంబ సభ్యులు అమెరికా నుండి రావాల్సి ఉండగా డా. వద్దేపల్లికృష్ణ అంత్యక్రియలు ఆదివారం నిర్వ హించనున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఆయన భౌతికకాయం నిమ్స్‌లోని మార్చురీలోనే భద్ర పరిచినట్లు తెలిసింది.

# వరదలకు భారీగా నష్టపోయిన తెలుగురాష్ట్రాలు

**విజయవాడ,సెప్టెంబరు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** భారీ వర్షాలకు తెలుగు రాష్ట్రాలు భారీగా నష్టపోయాయి. భారీ వర్షాలకు, వాగులు, వంకలు, ఉపనదులు కట్టలు తెగి ప్రవహించాయి. ప్రధానంగా కృష్ణనదితో పాటు ఉప నది విశ్వరూపం చూపింది. దీంతో తెలంగాణాలో నల్గొండ, ఖమ్మం. వరంగల్ జిల్లాలకు భారీ నష్టం వాట్లింది. పంట నష్టం, ఆస్తినష్టం, జరిగింది. రోడ్లు వంతెనలు తెగి రాకపోకలు దెబ్బతిన్నాయి. ఈ నష్టం అంచనాలకు అందనిస్దాయిలో ఉంది. ఇక ఏపీలో విజయవాడ నగరంపై కృష్ణనది, బుడమేరు కలిపి విరుచుకుని పడ్డాయి. విజయవాడ అనుహ్యాంగా దెబ్బతిన్నది, ఇప్పటికి ఈ నగరం శివారు ప్రాంతాలు ముంపులో ఉన్నాయి,. ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలో భారీ ప్రాణనష్టం జరిగింది. గుంటూరు, ఏలూరు జిల్లాలపై వరద ప్రభావం తీవ్రంగా కన్పించింది. ఇప్పటికే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో పాటు కేంద్రం బృందం తెలుగు రాష్ట్రాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. .ఈ పర్యటనలో వరదల కారణంగా జరిగిన నష్టాన్ని పరిశీలించింది. వరదల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ఆర్అండ్ బి రోడ్లు 3.756 కిలోమీటర్ల పొడవునా దెబ్బతిన్నాయని తేలింది. పంచాయితీ రాజ్ రోడ్లు 348 కి.మీ దెబ్బతిన్నాయి. విజయవాడతో సహా వివిధ పట్టణాల్లో 533.57కి.మీ రోడ్లు దెబ్బతిన్నాయని గుర్తించారు. 33 మంచినీటి పథకాలు దెబ్బతిన్నాయి. 1,69,370 హెక్టార్లలో వ్యవసాయ, 19,453 హెక్టార్లలో ఉద్యనపంటలు ముంపుకు గురయ్యాయి. 46.22 హెక్టార్ల ఆక్వా చెరువులు దెబ్బతిన్నాయి. 275 పశువులు, 59.975 కోళ్ళు మృత్యువాతపడ్డాయి. 403 మత్సాకార బోట్లు పూర్తిగా, 26 పాక్షికంగా దెబ్బతిన్నాయి. 414 వలలు పాడయ్యాయి. ఐదు రోజుల్లో విజయవాడలో 339 రైళ్ళు రద్దు కాగా, 181 రైళ్ళను దారి మళ్ళించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. విజయవాడ సహా ఎన్టీఆర్, గుంటూరు, కృష్ణా, ఏలూరు, పల్నాడు జిల్లాల్లో 214 పునరావాస శిబిరాలు ఏర్పాటు చేయగా, 45,369 మంది పునరావాసం పొందుతున్నారు. 158 వైద్య శిబిరాల్లో సేవలందిస్తున్నారు. 344 మంది గర్భిణులను వైద్యశాలలకు తరలించారు. 50 ఎన్డీఆర్ఎఫ్, నేవీ బృందాలు, ఆరు హెలికాప్టర్లు, 228 బోట్లతో పాటు 315 మంది గత ఈతగాళ్ళ సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు.

# వరద ముంపు ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే



**విజయవాడ సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** విజయవాడ పరిసరాల్లో వరద ముంపు ప్రాంతాల్లో ఏపీ సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే చేపట్టారు. బుడమేరు డ్రైన్ కొల్లేరు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. బుడమేరు ప్రవాహాలు, ముంపు, గండ్లు పడిన ప్రాంతాల పరిశీలన చేపట్టారు. ప్రకాశం బ్యారేజీ దిగువన కృష్ణా నది ప్రవాహాన్ని సీఎం పరిశీలించారు.

## వారం - వర్జ్యం

తేది : 07-09-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
చవితి సా.5.37,
చిత్త మ.12.33
వర్జ్యం సా.6.50-8.38,
దు.ఉ.6.03-7.41,
శుభసమయం : ఉ.7.40-8.30,
సా.3.30-4.15
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** రాజకీయ, కళారంగాలవారికి విదేశ పర్యటనలు వుంటాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**వృషభం :** గృహ నిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**మిథునం:** సంతానం నూతన సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు. పనులు సకాలంలో పూర్తి.

**కర్కాటకం :** సన్నిహితుల నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. కాంట్రాక్టులు లభిస్తాయి.

**సింహం:** ఎంతటివారినైనా మాటలతో ఆకట్టు కుంటారు. సంబంధ బాంధవ్యాలు మెరుగు పడతాయి.

**కన్య :** సన్నిహితుల సాయంతో ముందడుగువేస్తారు. వృత్తి-వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**తుల :** సంతానం విదేశాలలో విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు. ప్రయాణాలు.

**వృశ్చికం:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి కొంత కలిసివచ్చే కాలం. వాహనాల కొనుగోలు.

**ధనుస్సు:** నూతన మిత్రులు పరిచయమై కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు. వస్తుసేకరణ.

**మకరం:** జీవిత భాగస్వామినుండి ఆస్తి లాభం పొందుతారు. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**కుంభం:** ముఖ్యమైన పనులలో విజయం సాధిస్తారు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు.

**మీనం :** ఎంతటి పనినైనా పట్టుదలతో పూర్తిచేస్తారు. వృత్తి - వ్యాపారాలు అభివృద్ధిచెందుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వారం - వర్జ్యం

తేది : 08-09-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
పంచమి రా.7.58,
స్వాతి మ.3.30,
వర్జ్యం రా.9.42-11.28,
దు.సా.4.42-5.31
శుభసమయం : ఉ.7.00-8.00,
సా.6.30-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. వస్తులాభం.

**వృషభం :** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త కొంత ఆనందం కలిగిస్తుంది. ధనలాభం.

**మిథునం:** ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. చర్చలలో పాల్గొంటారు.

**కర్కాటకం :** భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఇంటా బయటా ప్రోత్సాహం.

**సింహం:** ఎంతోకాలంగా వేధిస్తున్న సమస్యలు కొంతవరకు తీరుతాయి. పనులు పూర్తి.

**కన్య :** సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. విలువైన వస్తు - ఆభరణాలు కొనుగోలుచేస్తారు.

**తుల :** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**వృశ్చికం:** కొత్త కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తిచేస్తారు. విందు, వినోదాలు.

**ధనుస్సు:** రుణాలు తీరి ఊరటచెందుతారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**మకరం:** అందరిలోనూ గుర్తింపు రాగలదు. దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుతుంది.

**కుంభం:** పట్టుదలతో ముందుకు సాగుతారు. వృత్తి-వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**మీనం :** ఎంతటివారినైనా ఆకట్టుకొని ముందుకుసాగుతారు. విలువైన వస్త్రాభరణాలు కొనుగోలుచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ధవళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

>> చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరికను ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ కె. కాశీ విశ్వేశ్వరరావు జారీ చేశారు. బ్యారేజీ నుండి 175 గేట్లను ఎత్తి 10.52 లక్షల క్యూసెక్కులు నీటిని దిగువకు వదులుతున్నారు. 3 ప్రధాన పంట కాలువల ద్వారా 1800 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. కాగా భద్రాచలం వద్ద ఉదయం 8గంటలకు 43.20 అడుగులకు గోదావరి నీటిమట్టం తగ్గింది.



డ్రోన్ ద్వారా యాంటీ లార్వా ఆపరేషన్లు

## డ్రోన్‌ల ద్వారా యాంటీ లార్వా ఆపరేషన్లు : కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 6,ప్రభాతవార్త** నిల్వ ఉన్న నీటిలో దోమలు వృద్ధి చెందకుండా ఉండేందుకు గాను యాంటీ ల్వారా ఆపరేషన్లను డ్రోన్ల సహాయంతో చేయమని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. సిఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఆధునాతన పరికరాలను వినియోగించి దోమల సమస్యలను అరికట్టేందుకు కార్పొరేషన్ డ్రోన్ల సహాయంతో యాంటీ లార్వా ఆపరేషన్లను వరద ప్రభావిత ప్రాంతాల్లో చేస్తున్నట్లు ఈ సందర్భగా ఆయన తెలిపారు.

# ఉచిత ఇసుక పారదర్శకంగా అమలు చేయాలి

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



బాలరాజు పల్లెలో ఇసుక రీచ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానాన్ని జిల్లాలో పారదర్శకంగా అమలు చేయాలని రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ఇసుకను ఎప్పుడూ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. శుక్రవారం రాజంపేట మండలంలోని ఆర్.బుడుగుంటపల్లె ఇసుక క్వారీని బాలరాజు పల్లె వద్ద మంత్రి ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్‌తో కలిసి వాహణాలకు జెండా ఊపి ఇసుక సరఫరాను ప్రారంభించారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇసుకను ఉచితంగా ప్రజలకు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. లాభాపేక్ష లేకుండా ప్రభుత్వం ఇసుక సరఫరాను ప్రజలకు అందజేసేందుకు ఈ నిర్ణయం తీసుకుందన్నారు. కేవలం ఇసుక ప్రజలకు అందించేందుకు నిర్వహణ ఛార్జీలు మాత్రమే డిపోల ద్వారా వసూలు చేస్తున్నట్లు తెలిపారు. ఇసుక నిర్వాహకులు ప్రజలకు సరఫరా విశయంలో సమస్యలు రాకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉచిత ఇసుక విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకల కారణంగా ప్రస్తుతం ఇసుక లభించక ప్రజలు కొంతకాలం ఇబ్బంది పడిన విశయం వాస్తవమే అన్నారు. జగన్ సర్కార్ అరాచకం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆర్థికంగా ప్రభుత్వానికి ఎంతో ఇబ్బంది ఉన్నా ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం ఎంతో గొప్ప సాహసోపేతమైన నిర్ణయం అని కోనిడారు. అన్నమయ్య జిల్లాలో మొదటి ఇసుక రీచ్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్, సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియా దేవి, మైనింగ్ ఏడీ రవికిరణ్‌లు పాల్గొన్నారు.

రాజంపేట నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఇసుక రీచ్‌ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమర వెంకటనరసయ్య ఆధ్వర్యంలో ఒంటిమిట్ట టీడీపీ నేతలు సన్మానించారు. ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంధర్భంగా ఒంటిమిట్ట మండలంలో పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెల్లారు. సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించారని కొమర వెంకటనరసయ్య పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో రామదాసు, మోదుగుల నరసింహులు, మామిళ్ల ఈశ్వరయ్య, ఆదినారాయణ, దేవిల్ల బాలమునయ్య, కృష్ణయ్య, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి ముంపు ప్రాంతాల్లో పర్యటించిన రంపచోడవరం ఎమ్మెల్యే

## పోలవరం పరిహారం ఇప్పించాలని బాధితుల వినతి, అండగా ఉంటానని భరోసా



వరద బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

**చింతూరు సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది.దాంతో విలీన మండలాలైన చింతూరు,కూనవరం,వి.ఆర్.పురం,ఎటపాక మండలాల్లో అనేక గ్రామాలు జలదిగ్బంధలో చిక్కుకున్నాయి.పరిస్థితి తెలుసుకున్న రంపచోడవరం యంయల్ఏ శిరీషదేవి శుక్రవారం ముంపు మండలాల్లో పర్యటించి వరద భాధితులను పరమర్శించారు.భారీ వరదలతో గోదావరి నది ఉగ్రరూపం దాల్చటంతో కూనవరం-వి.ఆర్.పురం మద్య ఉన్న గోదావరి-శబరి సంగమం వద్ద శబరినది ఎగపోటు వేసింది.శబరి నదికి ఉపనదులైన అనే వాగులు, నదుల్లోకి వరదనీరు ఎగబాకుతుంది.దాని కారణంగా ముంపు మండలాల్లోని దాదాపు 30 గ్రామాలు జల దిగ్బందంలో చిక్కు కున్నాయి, రహదారులు నిటమున గటంతో భాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగి పోయాయి. ఆటోలు, బస్సు లు, కారు,బండ్లు తిరిగే రోడ్లపై పడవలు తిరుగుతున్నాయి. కమ్ముకుంటున్న కారుమబ్బులు, పెరుగుతున్న గోదావరి వరద పరిస్థితి ప్రజలకు కంటిమీద కునుకులేకుండా చేస్తుంది.నాట్లేసిన వరి పొలాలు నీటమునిగిపోయాయి.నారు కూళ్ళి పోయే పరిస్థితి దాపురించింది.దాంతో ఏ గ్రాములో చూసిన రైతుల ముఖాల్లో విషాదఛాయలతో నిశబ్ద వాతావరణం నెలకొంది.ముంపునకు గురైన విలీన మండలాల్లోని వరరామచంద్రపురం, కూనవరం మండలాల్లోని పలు ముంపు గ్రామాల్లో రంపచోడవరం యంయల్ఏ శిరీషదేవి వరద భాధిత కుటుంబాలను పరమర్శించటానికి కూనవరం,వి.ఆర్.పురం మండలాల్లోని వరద ముంపు గ్రామాలకు లాంచీలో చేరుకున్నారు.ముంపునకు గురైన గ్రామాల్లో ప్రజలను ఆమె ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలలను ఆమె అగిడి తెల్సు కున్నారు.ప్రజలు ఎవరు అధైర్య పడవద్దని,ఎటువంటి పరిస్థితి ఎదురైనా ప్రజలను ఆదుకోవటానికి ప్రభుత్వం, అధికార యంత్రాంగాన్ని సిద్ధంగా ఉందని ,అండగా ఉంటానని భుజం తట్టి ఆమె హామి ఇచ్చారు.యంయల్ఏ ఏ ఇంటికి వెళ్ళి పలకరించినా అమ్మ మాకు పోలవరం ప్యాకేజి ఇప్పించండి అనే మాటలే వినపడ్డాయి.తమకు ప్యాకేజి ఇప్పించి ఇక్కడ నుండి పంపించాలని,ప్రతి ఏడాది వరదలతో అవస్దలు పడుతున్నామని,పోలవరం బ్యాక్ వాటర్‌తో మొత్తం మునిగిపోయి వ్యవసాయం మొత్తం కుదేలు అయ్యిందని,జూన్ నుంచి సెప్టెంబర్ చివర వరకు బిక్కు బిక్కు మంటూ గడపాల్సి వస్తుందని,తమ దీన పరిస్థితిని గమనించి ప్రభుత్వం దృష్టికి పరిస్థితిని తీసుకోని వెళ్ళి ముంపు గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇప్పించాలని ప్రజలు యంయల్ఏ శిరీషదేవిని అభ్యర్ధించారు.

# ప్రతి గంటకు బ్లీచింగ్ పౌడర్‌ను వేయాలి: విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 6,ప్రభాతవార్త** పారిశుద్ధ్య నిర్వహణ సక్రంగా జరుపుతూ ప్రతి గంటకు బ్లీచింగ్ ఫౌడర్‌ను వేస్తూ ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా చూసుకునేటట్లు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం ఉదయం ఆయన సర్కిల్-1 పరిధిలో ఉన్న సితార సెంటర్లో 41 నుండి 45వ డివిజన్ వరకు పర్యటించి పరిశీలించారు. లేబర్‌కాలనీ చెక్ సెంటర్,వెంకటేశ్వర ఫౌండ్రి రోడ్‌లో వరదల వల్ల నిల్చిపోయిన నీళ్ళను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడున్న ప్రజలతో మాట్లాడి సమస్య గురించి తెలుసుకున్నారు. సర్కిల్-1 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏఎస్ఎన్ ప్రసాద్‌తో మాట్లాడి నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలను సురక్షితంగా చూసుకునే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి గంటకు బ్లీచింగ్ వేస్తూ పారిశుద్ధ్య నిర్వహణ సక్రంగా జరిగేటట్లు చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు ఆర్డీఎంఓ ఓబులేసు,ఎఇ ఎస్ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఖైరతాబాద్ వినాయకుని మరిపించే రీతిలో శ్రీకాళహస్తిలో ఏర్పాట్లు: ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో రాబోవు వినాయకచవితి సందర్బంగా ఖైరతాబాద్ వినాయకుని మరిపించే రీతిలో ఏర్పాటు చేస్తామని శాసనసభ్యుడు




బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన లక్ష్మీకామాక్షి కళ్యాణ మండపంలో వినాయక చారిటబుల్ ట్రస్టు ద్వారా అందించే ఉచిత వినాయక విగ్రహాల కార్యక్రమాలకు ముఖ్యఅతిదిగా హాజరయ్యారు. ట్రస్టు నిర్వాహకులు సురేంద్రకుమార్‌రెడ్డి సుమారు పాతికేళ్ళ నుంచి శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వేలాది మందికి ఉచితంగా వినాయక ప్రతిమలను అందిస్తున్నారు. రెండు ఆడుగుల నుంచి 12 అడుగుల ఎత్తుగల విగ్రహాలను ఆయన అందిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఈ ఏడాది కూడా ఉచిత పంపిణి కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ప్రతిమలను శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి చేతుల మీదుగా అందించుటకు నిర్ణయించారు.ఈ నేపథ్యంలో ముఖ్యఅతిధిగా వచ్చిన ఎంఎల్ఏ మాట్లాడుతూ శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పండగలకు ఎ నలేని ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. వినాయక చవితికి పట్టణంలోని నాలుగుమాడావీధుల్లో వెలసిన నవసంధి వినాయక ఆలయాలకు దేవస్థానం నుంచి సారె అందించే కార్యక్రమాలు నిర్వహించటం పండగలపై గుర్తింపుకు నిదర్శనం అన్నారు .శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఈ ఏడాది వినాయక చవితిసంబరాలను 9 నుంచి 11 రోజులు నిర్వహించటం గమనించదగ్గ విషయం అన్నారు.శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోనూ, ఆధ్యాత్మిక పరంగా తీర్చిదిద్దుటకు ప్రణాళికా బద్దంగా ముందడుగు వేస్తున్నామన్నారు. శ్రీకాళహస్తి నియో పుటకు తాము తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహకరించాలన్నారు.తాను బాధ్యతలు చేపట్టిన తరువాత పలు సంస్కరణలతో పాటు నిధులు సాధనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు సాధిస్తున్నామన్నారు. ముఖ్యంగా పట్టణంలో పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇస్తూ రూ.59లక్షలు సాధించి ఏళ్ళ తరబడి సిల్టుతో నిండిన ఓటేరుకాలువ పరిశుభ్రతను చేపట్టామన్నారు. నియోజకవర్గంలో తన తండ్రి గోపాలకృష్ణారెడ్డి ప్రశాంత వాతావరణం కోరుకునే వారని ఆయన ఆశయ సిద్ధికి కృషి చేస్తానన్నారు. వినాయక ట్రస్టు నిర్వాహకులు సురేంద్రకుమార్‌రెడ్డి అన్నారు.



# భోగాపురం విమానాశ్రయం 40 శాతం పనులు పూర్తి

## ప్రపంచంలోనే అత్యున్నత ఎయిర్‌పోర్టుగా తీర్చిదిద్దుతాం

**భోగాపురం (విజయనగరం), సెప్టెంబర్ 6, ప్రభాత వార్త :** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులు శర వేగంగా జరుగుతున్నాయని కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఇప్పటికే 40 శాతం పనులు పూర్తయ్యాయని, విమానాశ్రయ నిర్మాణాన్ని ఆరు నెలల ముందే పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఎయిర్ పోర్టు నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. పనుల స్థితిగతుల గురించి అధికారులను, జిఎంఆర్ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. రణ్‌వే, టెర్మినల్ భవనం, ఎయిర్ పోర్టు ట్రాఫిక్ కంట్రోల్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ 2026 జూన్ నాటికి భోగాపురం విమానాశ్రయాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఎయిర్ పోర్టు నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు జిల్లా యంత్రాంగం, స్థానికులు నుంచి కూడా సంపూర్ణ సహకారం అందుతోందన్నారు. గత నెలలో పరిశీలించే సమయానికి సుమారు 36% పనులు జరిగాయని, ప్రస్తుతం దాదాపు 40 శాతం వరకు పూర్తి కావస్తున్నాయని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో, అత్యాధునిక నమూనాతో ఈ ఎయిర్ పోర్టు నిర్మాణం జరుగుతోందన్నారు. దేశంలో పౌర విమానయాన రంగం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, పదేళ్ల క్రితం 74 ఎయిర్ పోర్టులు ఉండగా, ప్రస్తుతం 157కి పెరిగాయన్నారు. భవిష్యత్‌లో వీటి సంఖ్య 400కు చేరుతుందన్యానరు. ప్రకృతి విపత్తులను కూడా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బాధ్యతా రాహిత్యంగా, రాజకీయం చేస్తున్నారన్నారు. నష్టాన్ని అంచనా వేసిన వెంటనే వరద బాధితులను ఆదుకునేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఈ పర్యటనలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, నెల్లిమర్ల శానససభ్యురాలు లోకం నాగ మాధవి, జిల్లా కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్, ఎస్పీ వకుల్ సిందాల్, జిఎంఆర్ సీఈఓ మనోమే రాయ్, సిడివో ఎం.కోటేశ్వరరావు, ఆర్డిఓ ఎం.వి. సూర్యకళ, తహశీల్దార్ సురేష్ష, ఇతర అధికారులు, జిఎంఆర్, ఎల్ అండ్ టి సంస్థల ప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆదిమూలంపై తిరుపతిలో కేసు నమోదు

## బాధిత మహిళ ఫిర్యాదుపై హోటల్‌లో సిసిటివి పుటేజ్‌ల పరిశీలన - గుండెపోటుతో చెన్నైలో చికిత్స

**తిరుపతి,సెప్టెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై ఈస్టు పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. సెక్సు వల్ వేధింపులకు గురిచేసి, శారీరకంగా అనుభవించి తనపై అఘాయిత్యం చేశాడని బాధిత మహిళ ఫిర్యాదుపై తిరుపతి ఈస్టు సిఐ మహేశ్వర్‌రెడ్డి క్రైమ్ నంబర్ 430/2024 కేసు నమోదు చేశారు. తిరుపతిలోని ఆ హోటల్‌లో వీరిద్దరూ పలు మార్లు రావడం, గదిని అద్దెకు తీసుకోవడం ఆ తరువాత వెలుపలకు పోవడం వంటివాటిపై ఆధారాల కోసం హోటల్‌లోని సిసిటివి పుటేజీలను ఈస్టు పోలీసులు సేకరించారు. ఈ ఆధారాలతో కేసు నమోదు చేసి తదుపరి విచారణకు చర్యలు తీసుకోనున్నారు. కాగా ఎమ్మెల్యే ఆదిమూలంను ఇప్పటికే బాధిత మహిళ తెలుగుదేశంకు చెందని నేత ఫిర్యాదుతో ఆయనను టిడిపి అధిష్టానం సస్పెండ్ చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆయనపై అత్యాచారం కేసు నమోదు కావడంతో శుక్రవారం ఉదయం ఒక్కసారిగా తీవ్రమైన గుండెపోటుకు గురయ్యాడు. వెంటనే అతనిని కుటుంబసభ్యులు చెన్నైలోని అపోలా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. బాధిత మహిళ ఆరోపణలు చేసిన మేరకు తిరుపతిలో ఆ హోటల్‌ను తనిఖీచేసిన ఈస్టు డిఎస్పీ వెంకటనారాయణ, ఈస్టు సిఐ మహేశ్వరరెడ్డి తదుపరి చర్యలుకు ఉపక్రమించనున్నారు. ఇప్పటికే ఈ కేసులో ఆయనను పార్టీ సభ్యత్వంనుండి, ఎమ్మెల్యేగా కూడా రాజీనామా కోరే అవకాశాలు ఉన్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. ఇదిలా ఉండగా బాధ్యతగల ప్రజాప్రతినిధిగా ఆదిమూలం నిర్వాకంపై తెలుగుదేశంపార్టీ శ్రేణులు మండిపడుతున్నాయి.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి: మంత్రి పార్థసారధి



విజయవాడలో వరద సహాయక చర్యల్లో మంత్రి కొలుసుపార్థసారథి

**విజయవాడ సెప్టెంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలోని 32,52 డివిజన్లలో శుక్రవారం రాష్ట్ర గృహ నిర్మాణం,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసుపార్థసారధి పర్యటించి బాధితులకు ఆహారం పాలు పంపిణీ చేశారు. అలాగే ఫైర్ ఇంజిన్ నీటితో పరిసరాలను శుభ్రం చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో శానిటేషన్ నిరంతరం జరగాలని కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. వరద దెబ్బతిన్న ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలని మందులు, ఇతర మెడికల్ కిట్లతో వైద్య బృందాలు సిద్దంగా ఉండాలని మంత్రి పార్థసారథి వైద్య అధికారులను ఆదేశించారు.

# తిరుమల సమాచారం

## అక్టోబర్ 4నుండి శ్రీవారి బ్రహ్మోత్సవాలు - బుక్‌లెట్ ఆవిష్కరణ



**తిరుమల,సెప్టెంబర్ 6 ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు... కలియుగప్రత్యక్ష దైవమ్ తిరుమల శ్రీవేంక టేశ్వరస్వామి తొమ్మిదిరోజులు ఉత్స వాలు అక్టోబర్ 4వతేదీ నుండి 12వతేదీ వరకు అంగరంగవైభవంగా జరగనున్నాయి. బ్రహ్మో త్స వాలను వైభవంగా జరిపించేలా టిటిడి ఇఒ జె.శ్యామలరావు,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రణాళికలు రూపొందించారు. బ్రహ్మోత్స వాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు,చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేశారు. తొలిరోజు అక్టోబర్ 4వతేదీన ధ్వజారోహణం రోజునే రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు తిరుమలకు చేరుకుని శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. బ్రహ్మోత్స వాల బుక్‌లెట్‌ను శుక్రవారం సాయంత్రం తిరుమలలో విడుదల చేశారు.

అక్టోబర్ 3వతేదీ సాయంత్రం అంకురార్పణం, 4న సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్స వాలకు శ్రీకారం చుడతారు. ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8గంటలకు ప్రారంభ మవుతుంది. రాత్రి వాహనసేవ 7గంటలకు జరగనున్నాయి. 8వతేదీ గరుడసేవ, 12న చక్రస్నానం ఉంటుంది.

## భక్తిభావం ఉట్టిపడేలా తిరునామధారణ



**తిరుమల,సెప్టెంబర్ 6 ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమల పవిత్రతను భక్తుల్లో మరింత ఇనుమడింపజేసేందుకు భక్తులు తిరునామం తిలకధారణ చేసుకోవాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. భక్తుల్లో తిరునాధారణపై గతనెలలో 'వార్త'దినపత్రిక ప్రత్యేక కథనం ప్రచురించింది. దీనిపై నిదానంగా స్టడీచేసిన అధికారులు భక్తులకు ఉచిత తిలకధారణ జరిగేలా చూస్తామని తెలిపారు. శుక్రవారం సాయంత్రం తిరుమలలో ఏటిసి కూడలి వద్ద క్యూలైన్‌లలోకి చేరుకునే భక్తులకు శ్రీవారిసేవకులు తిరునామధారణ చేయించారు. తిలకధారణ కార్యక్రమం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ శ్రీదర్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ,సిఇ సత్యనారాయణ పాల్గొన్నారు. తొలుత ఇఒ శ్యామలరావు, అనంతరం అదనపు ఇఒ వెంకయ్యచౌదరి తిలకధారణ చేసుకున్నారు.

## ఎస్ఇడి టిక్కెట్ భక్తులకు తిరుమలలో వసతి కల్పించండి

### -'డయల్ యువర్ ఇఒ'కు భక్తులు



**తిరుమల,సెప్టెంబర్ 6 ప్రభాతవార్తప్రతినిధి:** ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు బుక్‌చేసుకున్న భక్తులకు తిరుమలలో వసతి పొందే సౌకర్యం కల్పించాలని తెలంగాణానుండి మోహన్‌బాబు కోరారు. దీనిపై ఇఒ శ్యామలరావు స్పందిస్తూ అధికారులతో చర్చించి పరిశీలిస్తామన్నారు. విశాఖపట్నంనుండి రమేష్‌బాబు మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో గదులు పొందిన వారికి శ్రీవారిమెట్టువద్ద స్కానింగ్ ఏర్పాటుచేయాలని కోరారు. ఇందుకు సమాధానంగా సానుకూలంగా పరిశీలిస్తామని తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్యభవనంలో" డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరిగింది. పలువురు భక్తులు తమతమ సూచనలు, సలహాలు, ప్రశ్నలు తెలిపి సమాధానాలు తెలుసుకున్నారు. హైదరాబాద్‌నుండి మాలతి మాట్లాడుతూ ఆన్‌లైన్ రేడియో ద్వారా ఉదయం,సాయంత్రం భక్తిపాటలు ప్రసారం చేయండని తెలిపారు. దీనిపై ఇఒ శ్యామలరావు స్పందిస్తూ పరిశీలించి తగిన విధంగా ఏర్పాట్లుచేస్తామన్నారు. విశాఖనుండి రమణమ్మ మాట్లాడుతూ శ్రీవారి కల్యాణానికి గృహస్థభక్తులతో బాటు పెళ్లయిన పిల్లలను అనుమతినిస్తారా అని అడిగారు. దీనిపై ఇఒ సమాధానంగా పెళ్లికాని పిల్లలకు 300 రూపాయలు టిక్కెట్ ద్వారా అనుమతినిస్తారని, పెళ్ళయిన పిల్లలను అనుమతించరని తెలిపారు. కర్నాటకనుండి నవీన్‌కుమార్ మాట్లాడుతూ టిటిడి ప్రతినెలా విడుదల చేస్తున్న ఆన్‌లైన్‌లో ఆర్జితసేవలను ఒకేసారి గాకుండా నాలుగువారాల్లో విడతల వారీగా విడుదల చేస్తే బావుంటుందని కోరారు. ఇది సాధ్యంకాదని ఇఒ సమాధానమిచ్చారు. విశాఖ నుండి రవి మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో వసతి బుక్‌చేసుకున్న తరువాత సిఆర్ఓ వెళ్ళకుండా అలిపిరి వద్ద గదులు పొందేలా చూడాలని కోరారు. ఇఒ స్పందిస్తూ ఇదీ సాధ్యంకాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ ఎస్. శ్రీధర్, సిఎస్ఒ ఎస్టీవిరామ్‌కుమార్, అల్లం సురేంద్ర, డిప్యూటీ ఇఒలు భాస్కర్, శెల్వం, సిఇ సత్యనారాయణ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వెంకన్న బ్రహ్మోత్సవాలు



**తిరుమల,సెప్టెంబర్ 6 ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు తిరుమలేశుని బ్రహ్మోత్స వాలు ఈ ఏడాది అక్టోబర్ 4వతేదీ నుండి 12వరకు అంగరంగవైభవంగా నిర్వహించనున్నామని టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. బ్రహ్మోత్స వాలు జరిగే ఆ తొమ్మిదిరోజులు నాలుగు మాఢవీధుల్లోని గ్యాలరీల్లో ఉండే ప్రతి భక్తునికి సంతృప్తికరంగా వాహనసేవల దర్శనం కల్పించడానికి ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. కాలినడకన తిరుమలకు వచ్చే భక్తులకు అలిపిరి పాదాలమండపం వద్ద దివ్యదర్శనం టోకెన్లు జారీ చేసే కౌంటర్లు, గాలిగోపురం వద్ద స్కానింగ్ కౌంటర్ల ను త్వరలో పునః ప్రారంభించే ందుకు చర్యలు తీసు కుంటున్నా మన్నా రు. శుక్ర వారం మధ్యాహ్నం తిరుమల అన్న మయ్య భవనంలో జరిగిన "డయల్ యువర్ ఇఒ' 'కార్యక్రమానికి ముందు భక్తుల నుద్దేశించి ఇఒ మాట్లాడారు. తిరుమలలో భక్తులకు ఆధార్‌ప్రామాణికంగా టిటిడి సేవలందించేందుకు,కేంద్ర ప్రభుత్వం నుండి ప్రాధమికంగా అనుమతి లభించిందని శ్యామలరావు తెలిపారు. ఇందుకు సంబంధించి నోటిఫికేషన్ త్వరలో రాష్ట్రప్రభుత్వం నుండి వెలువడనుందని, తద్వారా దర్శన, వసతి ఇతర సేవలను దుర్వినియోగం చేస్తున్న దళారులను అరికట్టవచ్చని చెప్పారు.

nidm నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజిమెంట్
(భారత ప్రభుత్వం గృహ వ్యవహారాల మంత్రిత్వ శాఖ)

**ఖాళీల భర్తీ ప్రకటన**

విపత్తు నిర్వహణల యొక్క జాతీయ సంస్థ, దక్షిణాది క్యాంపస్, ఈ క్రింది కాంట్రాక్చుయల్ స్థానాలకు అర్హులైన అభ్యర్థులను కోరుతోంది.

| క్ర.సం. | స్థానం యొక్క పేరు | వేతన సంబంధిత బాండ్ (రూ.) |
|---|---|---|
| 1 | కన్సల్టెంట్ (IT) | 75,000/- - 1,00,000/- నెలకు |
| 2. | జూనియర్ కన్సల్టెంట్ (హాస్టల్) | 50,000/- - 65,000/- నెలకు |
| 3. | జూనియర్ కన్సల్టెంట్ (ట్రైనింగ్) | 50,000/- - 65,000/- నెలకు |

అభ్యర్థులు నియామక వివరాలు మరియు సమాచారం వెబ్‌సైట్ https://nidm.gov.in వద్ద పొందవచ్చును. ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేది: 18.09.2024, 23.59.59 గం.లు.

CBC 19107/11/0011/2425 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, NIDM

వార్త


శారీరకంగా కానీ, మానసికంగా కానీ, నైతికంగా కానీ, ఆధ్యాత్మికంగా కానీ ఏ విధంగా కూడా బలహీనత పనికిరాదు.

-సోక్రటీస్

# భారత్‌కు హెచ్చరిక!


బంగ్లాదేశ్‌లో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం అక్కడి కొన్ని ప్రధాన పార్టీలు పాకిస్థాన్, చైనాలతో సంబంధాలను బలోపేతం చేసుకునే లక్ష్యంతో ఉన్నట్లు ప్రస్తుత పరిస్థితులు తేటతెల్లం చేస్తున్నాయి. నెలరోజుల కిందటివరకూ భారత్‌తో సన్నిహితంగా ఉన్న బంగ్లాదేశ్ ఇప్పుడు చైనా, పాకిస్థాన్‌లతో సంబంధాలను మెరుగుపరుచుకోవాలని కోరుకుంటున్నది. అందుకుగాను ఇటీవలి కాలంలో ఆదేశంలో చోటుచేసుకున్న కొన్ని పరిణామాలే ఊతం ఇస్తున్నాయి. బంగ్లాదేశ్‌లోని పాకిస్థాన్ హైకమిషనర్ సయ్యద్ అహ్మద్ ఈనెల తొలినాడే తాత్కాలికమంత్రి నహిద్ ఇస్లాంతో భేటీ అయ్యారు. ఈ భేటీ కేవలం 1971నాటి సమస్యను పరిష్కరించుకునే విషయమై నహిద్ ఇస్లాంతో సయ్యద్ అహ్మద్ చర్చలుజరిపారని కథనాలు కూడా వెలువడ్డాయి. 1971నాటి యుద్ధం కొన్నేళ్లుగా ఈరెండు దేశాలమధ్య ప్రధాన సమస్యగా ఉన్న సంగతి తెలిసిందే. అంతకుముందే పాక్‌ప్రధాని షాబాజ్ షరీఫ్ తాత్కాలిక అధినేత మహ్మద్‌యూనస్‌తో మాట్లాడారు. బంగ్లా విముక్తిపోరాటం తర్వాతనే బంగ్లాకు స్వాతంత్య్ర లభించింది. స్వతంత్ర దేశంగా ఏర్పాటులో భారత్ ఆనాడు కీలక భూమిక పోషించింది. బంగ్లాదేశ్ ఏర్పాటును ఆనాడు తీవ్రంగా వ్యతిరేకించిన చైనా ఇప్పుడు బంగ్లాదేశ్‌వైపు అడుగులు వేస్తోంది. అన్నింటికంటే ముఖ్యంగా నిషేధిత సంస్థగా ఉన్న జమాత్ ఎ ఇస్లామిపై తాత్కాలిక ప్రభుత్వం నిషేధం ఎత్తివేసింది. హసీనాకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్‌లో జరిగిన పోరాటంలో ఆనాడు ఈ సంస్థ విద్యార్థులు కీలకంగా పనిచేసారు. దేశంలో తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నదన్న వాదన బలంగా వచ్చింది. భారత్‌లో బాబ్రీ మసీదు కూల్చివేత తర్వాత జమాత్ ఎ ఇస్లామి పొరుగుదేశంలో హిందూ వ్యతిరేక అల్లర్లను రెచ్చగొట్టింది. అంతేకాకుండా భారత్‌కు వ్యతిరేకంగా పనిచేసే సంస్థ అనిముద్రపడింది. దీనికితోడు బంగ్లాదేశ్‌లో సంభవించిన వరదలకు భారత్ కారణమని తమ దేశానికి ఇష్టంలేని పనులు గతంలో భారత్ చాలా చేసిందంటూ సంస్థ అధినేత షఫీక్ ఉర్ రెహమాన్ అన్నారు. బంగ్లాదేశ్ పాలకులు ఇకపై భారత్‌ను వదిలించుకుని అమెరికా, చైనా, పాకిస్తాన్‌లతో బలమైన సంబంధాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు కూడా. హసీనా ప్రభుత్వం వైదొలిగిన తర్వాత బంగ్లాదేశ్‌లో చైనా, పాక్‌లకు అనుకూల విధానాలు అమలవుతున్నాయనే వాదన బలంగా ఉంది. హసీనా హయాంలో చైనా కంటే భారత్‌తోనే సంబంధాలకు ఎక్కువప్రాధాన్యం ఇచ్చారు. గత జులైలో హసీనా తన చైనా పర్యటనను మధ్యలోనే ముగించుకుని వచ్చేసారు. తీస్తా ప్రాజెక్టుపై భారత్ చైనాలు ఆసక్తితో ఉన్నాయని, అయితే ఆప్రాజెక్టు భారత్ పూర్తిచేయాలని కోరుకుంటున్నట్లు కూడా ఆమె ప్రకటించారు. సహజంగానే చైనాకు హసీనా ప్రకటన నచ్చలేదు. వీటికితోడు చైనా రాయబారి జమాత్ నేతలతో భేటీ కూడా భారత్ వ్యతిరేక కోణంనుంచే చూడాల్సి వస్తోంది. ఆనాడు బంగ్లాదేశ్ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించిన చైనా పాకిస్థాన్‌లతోపాటు జమాత్ కూడా వ్యతిరేకించింది. జమాత్ కూడా చైనాలో జరుగుతున్న ఉయ్‌గర్ ముస్లింల ఊచకోతను పక్కనపెట్టి చైనాకు మద్దతివ్వడమే మిటని కొందరు బంగ్లా కాముకులు కొత్తవాదన తెచ్చారు. ఇప్పుడు తాత్కాలిక సారథి మహ్మద్ యూనస్ ఆధ్వర్యంలోని ప్రభుత్వపరిస్థితి కూడా డోలాయమానంగా ఉంది. అక్కడి క్షేత్రస్థాయి పరిస్థితులు భారత్‌కు, మహిళలకు, హిందూ వాదులకు ప్రజాస్వామ్యానికి తీవ్ర వ్యతిరేకమని ప్రఖ్యాత రచయిత్రి తస్లీమా నస్రీన్ వ్యాఖ్యలు ఇప్పుడు నిజమనిపిస్తున్నాయి. నిజానికి హసీనా కాలంలో బంగ్లాదేశ్ పాకిస్థాన్‌ల మధ్య సంబంధాలు లేవు. తమ దేశ సార్వత్రిక ఎన్నికల్లో పాక్ హైకమిషన్ జోక్యం చేసుకుంటున్నదన్న ఆరోపణలు కూడా వచ్చాయి. తాత్కాలిక ప్రభుత్వం నుంచే పాక్, చైనాలవైపు అడుగులు పడితే భారత్‌కు కొంత ఇబ్బందికర సమస్యలేనని చెప్పాలి. ద్వైపాక్షిక అంశాల భేటీతోపాటు సరిహద్దుల నుంచే మళ్లీ చొర బాట్లకు ఈ రెండు దేశాలు బంగ్లాలో స్థావరాలు ఏర్పాటు చేసుకుని తరచూ అల్లర్లను ప్రోత్సహిస్తాయన్నది నిర్వివాదాంశం. మాజీ ప్రధాని హసీనా హయాంలో హింసాత్మక మతసంస్థలపై వేటువేసారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. తాత్కాలిక ప్రభుత్వ చర్యలు సవ్యదిశలో లేవు. రానురాను బంగ్లాదేశ్ మరో పాకిస్థాన్‌గా మారిపోతున్నదని రాజకీయ పరిశీలకులు హెచ్చరిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఇప్పుడు స్వేచ్ఛగా బంగ్లాలో ఎన్నికలు ఇప్పట్లో జరుగుతాయని ఊహించలేం. ఒకవేళ జరిగినా కచ్చితంగా చైనా, పాకిస్థాన్‌లో తెరవెనుక జోక్యం మరింత తగా పెరిగిపోతుంది. అలాంటి సందర్భంలో భారత్‌కు పొరుగుదేశం నుంచే ముప్పు ఎదురవుతుందని సులువుగా ఊహించుకోవచ్చు. ఈ తరుణంలో ఇప్పుడు అమెరికా వంటి దిగ్గజ దేశాలు జోక్యం చేసుకుని బంగ్లా పరిస్థితిని చక్కదిద్దుతాయా లేక బంగ్లాదేశ్‌పై ఈ దేశాలు ఆంక్షలు విధిగా ప్రకటిస్తాయా అన్నది కాలమే సమాధానం చెప్పాలి. పొరుగుననే ఉన్న బంగ్లాదేశ్‌తో స్వాతంత్య్రం వచ్చిన పుటి నుంచి పటిష్టమైన స్నేహబంధంతో భారత్ కొనసాగుతోంది. ప్రధానులు ఎంత మంది మారినా మైత్రీబంధానికి ఢోకాలేదు. ఇదేవిధానం ఇప్పుడున్న పరిస్థితుల్లో బంగ్లాలో కొనసాగుతుందా అన్నది ప్రశ్నార్థకమే. అందువల్లనే మారుతున్న బంగ్లా పరిస్థితులను నిశితంగా పరిశీలించాల్సిన తక్షణావసరం భారత్‌కు ముంచుకొచ్చింది. చొరబాట్లను కట్టుదిట్టంగా అరికడుతున్న భారత్ ఇరుగు పొరుగుతో సత్సంబంధాలను పునః సమీక్షించుకోవాల్సిన తక్షణావసరాన్ని బంగ్లాదేశ్ పరిస్థితులు తేటతెల్లం చేస్తున్నాయనడంలో సందేహంలేదు.

మన ప్రవర్తనలో ముందుగా మార్పువస్తే సహజంగానే ప్రపంచంలో మార్పు వస్తుంది.



షేక్ స్పియర్

మితిమీరిన ఆశలకు పోయేవారే ఎక్కువగా మోసాలకు గురి అవుతూ ఉంటారు.



అరిస్టాటిల్

## ప్రజావాక్కు



### విద్యారంగం ప్రక్షాళన

రాష్ట్రంలో ఎందరో పేదలు విద్యకు దూరం అవుతున్నారు. విద్య భారం అయింది. కార్పొరేట్ స్కూల్స్ వచ్చి గవర్నమెంట్ స్కూల్స్‌ను నెమ్మదిగా దెబ్బతీశాయి. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం విద్యారంగాన్ని ప్రక్షాళన చేయడానికి సిద్ధపడుతుంది. ఇది ముమ్మాటికీ గొప్ప నిర్ణయం. మన విద్యావ్యవస్థలో అనేక లోపాలున్నాయి. వాటిని నిర్మూలించాలి. కానీ ముందు పేదలకు ఉచితంగా విద్య, నోటు పుస్తకాలు, యూనిఫామ్స్, పదోతరగతి వరకూ సర్కారు ఇవ్వాలి. ప్రైవేట్ బడుల ఫీజులను నియంత్రించాలి. ప్రభుత్వ పాఠశాలలో తగిన సదుపాయాలు, సౌకర్యాలు ఏర్పాటు చేయాలి.

-శ్రేష్టి శేషగిరి, సికింద్రాబాద్

### చేనేత పార్కులను ఏర్పాటు చేయాలి

చేనేత పార్కులను తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలలో ప్రారంభించాలని ప్రధాని తలపెట్టిన ఈ పథకం విస్తృతంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. కాకతీయుల కాలం నాటికే ప్రసిద్ధి చెందిన వరంగల్ ధర్రీలు, పల్లవుల కాలం నాటికే ప్రసిద్ధి చెందిన కాంచిపట్టు లాంటివి చారిత్రక నేపథ్యాలుగా తోస్తుండగా భౌగోళికంగా ఉన్న కృష్ణ, కావేరి, సరయు, ఛాంబల్ నది తీరాలు పొడుగుపింజ పత్తి అంటే ఏడూ గింజల పత్తి పండించడానికి సహాయ కారిగా ఆ భూములు నిలుస్తున్నాయి. అంతమాత్రమే కాదు తెలంగాణలోని పోచంపల్లి నుండి గద్వాల్ నారాయణ పేట వరకు అది ఒక చేనేత కారిడార్‌గా అభివృద్ధి చేయడానికి విస్తృతమైన అవకాశాలు కలిగిన గనిగా ఆ ప్రాంతం నిలుస్తుంది.

-భారత అవినాష్, జనగామ

### సమయం వృథా చేయకండి

సమయం ఎంతో అమూల్యమైనది. టైంవిలువ తెలిసిన వాళ్లు శ్రమ, పట్టుదలతో సద్వినియోగం చేసుకొని, ఉన్నత స్థానానికి చేరుకొని ఇతరులకు ఆదర్శనీయులవుతారు. అందుకే నిపుణులు కాలాన్ని వృథా చేయకండి, గడిచిన కాలం తిరిగిరాదు, ఏదో ఒకటి చేస్తూ ఉండండి అని అంటుంటారు. గతాన్ని తలుచుకోని వారుండరు. ఆ తీపిజ్ఞాపకాలతో ఆనందానికి లోనవుతుంటారు. వ్యసనాలను పాతిపెట్టాలి. కృషిని ఎక్కుపెట్టాలి.

-కె.నారాయణ, హైదరాబాద్

### నీటిలో కరిగే విగ్రహాలను పూజించాలి

నిరంకుశ, వినాయకుడి ప్రతిమను తయారు చేయడం నుంచి పూజించడం, నిమజ్జనం చేయడం దాకా అంతా ప్రకృతి కేంద్రంగా జరుగుతుంది. అంటే సంప్రదాయ పూజ పద్ధతిలో 'రీసైకిల్' అనే ఒక పర్యావరణ నియమం మనకు స్పష్టంగా కనబడుతుంది. కానీ ప్రస్తుతం సమాజంలో వినాయక చవితి పండుగ జరుపుకొనే విధానం పర్యావరణ విధ్వంసం కలిగించే విధంగా ఉంటున్నది. మట్టితో తయారు చేసిన ప్రతిమలకు బదులుగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ అనే విష రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను పూజించడం ఆనవాయితీగా మారిపోయింది. ఈ పద్ధతిని విడనాడి మట్టిలో నీటిలో కరిగే వాటిని పూజిస్తాం.

-సింగు లక్ష్మీనారాయణ, చింతకుంట, కరీంనగర్

### ప్లాస్టిక్ ఉత్పత్తులను నిషేధించాలి

పర్యావరణానికి ముప్పుగా పరిణమించిన ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌ల వినియోగం రోజురోజుకు పెరిగిపోతోంది. వీటి నియంత్రణపై రాష్ట్రప్రభుత్వం చేతులెత్తేసిందని చెప్పవచ్చును. ఎక్కడా నిబంధనలప్రకారం వీటివినియోగం జరగడం లేదు. ప్రభుత్వం చేసిన చట్టం కాగితాలకే పరిమితమైపోయిందని కూడా చెప్పవచ్చును. అప్పుడప్పుడు వీటిని చట్టాన్ని గుర్తు చేస్తూ మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు నామ్కేవాస్తేగా తోపుడు బండ్లపై పూలు, పండ్లు, మిఠాయి, చిల్లర అంగళ్లు లాంటి చిన్న చిన్న వ్యాపారులపై కేసులు నమోదు చేస్తూఉన్నారు. వీటిలో కూడా అధికారుల చేతివాటంస్పష్టంగాకనిపిస్తుంది. ఉత్పత్తి చేస్తున్న కంపెనీలను వదిలేసి చిన్న వ్యాపారులపై కేసులు నమోదు చేస్తూ ఉండడం వల్ల అధికారులకు వ్యాపారులకు మధ్య వాగ్వివాదాలు జరుగుతున్నాయి. ఉత్పత్తి పరిశ్రమలపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారో అర్థంకావడం లేదు.

-ఎస్.జైనుల్లా, రాయచోటి

### తల్లిదండ్రులే మానసిక నిపుణులవ్వాలి

నేటి సమాజంలో తల్లిదండ్రులు కేవలం పిల్లల సంరక్షకులుగా మాత్రమే కాకుండా, వారిమానసిక నిపుణులుగా కూడా మారవలసిన అవసరం ఉంది. పిల్లల శారీరక, మానసిక, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపడం తల్లిదండ్రుల ప్రధాన బాధ్యత. సమాజంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో పిల్లల ప్రవర్తన, భావోద్వేగాలు, ఆలోచనా విధానం సరిగ్గా అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. పిల్లల ప్రవర్తన, డబ్బుల వినియోగం, ఆరోగ్యం, స్నేహితులు, ఇంటర్నెట్ వాడకంవంటిఅంశాలను గమనించాలి.

-బి. సురేష్, శ్రీకాకుళం జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఇంకెన్నాళ్లీ చిలుక జోస్యం?

**ఎవరెన్ని చెప్పినా, ప్రజలకు, ముఖ్యంగా రైతులకు వాతావరణ శాస్త్రజ్ఞుల మాటలపై నమ్మకాలు సన్నగిల్లుతున్నాయి. ఏదో కాకిలెక్కలు చెబుతున్నారనే విశ్వాసం పెరిగిపోతున్నది. చివరకు సినిమాల్లో వాతావరణ పరిశీలన కేంద్రాలపై జోకులు వేసుకునే పరిస్థితులకు దిగజారిందంటే ఊహించుకోవచ్చు. వ్యవసాయానికి మూలాధారమైన ఈ వాతావరణ పరిశోధన, పరిశీలనపై ఇప్పటికైనా కేంద్ర పెద్దలు దృష్టిపెట్టాలి. రుతుపవనాల గమనాన్ని, వర్షపాతాలను, వాతావరణ పరిస్థితులను సాధ్యమైనంతవరకు వాస్తవానికి దగ్గరగా ఉండేవిధంగా అంచనా వేయగలిగే సాంకేతిక పరిజ్ఞానాన్ని, పరికరాలను శాస్త్రజ్ఞులకు అందుబాటులోకి తేవాలి.**

దామెర్ల సాయిబాబ

రూపం, వేషం, భావం కంటే చెప్పేమాటలు ఎంతవరకు విశ్వసనీయంగా ఉంటాయనేదాన్నిబట్టి వ్యక్తులపై కానీ, సంస్థలపై కానీ నమ్మకం ఏర్పడి అభిమానం పెరిగి అనుకరణీయం అవుతాయి. బాధ్యతలు పెరిగే కొద్దీ మాటలకు విలువల పెరుగుతుంది. సంస్థలైతే మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. కోట్లాది మంది ప్రజలకు ప్రధానంగా రైతుల జీవనోపాధికి సంబంధించిన సమాచారం అందించాల్సిన వాతావరణ పరిశీలన కేంద్రం బాధ్యతాయుతంగా వ్యవహరించలేకపోతున్నదేమోననిపిస్తున్నది. దేశంలో కోట్లాది మంది రైతులను తప్పుతోవ పట్టించడానికి కావాలని తప్పుడు సమాచారం ఇస్తున్నారని చెప్పడం లేదు. కారణాలు ఏవైనా, కారకులు ఎవరైనా రైతులకు మాత్రం సరైన సమాచారం ఇవ్వడంతో విఫలమవుతున్న మాట వాస్తవం. ప్రజల్లో వాతావరణ శాఖ అంచనాల పట్ల రానురాను నమ్మకాలు సన్నగిల్లుతున్నాయి. ఎంతోమంది అనుభవజ్ఞులైన నిపుణులు, మరెంతో సాంకేతిక పరిజ్ఞానం ఉందని చెప్పుకుంటూ ఎందుకు సమగ్రమైన, సరైన సమాచారం ఇవ్వలేకపోతున్నారనేది సామాన్యులను వేధిస్తున్నప్రశ్న. ప్రధానంగా రుతుపవనాలను, వర్షపాతాలను, వాయుగుండాలను అంచనా వేయడంలో విఫలమవుతున్నారనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఏదో కొన్ని సందర్భాల్లో తప్ప వారు చెప్పేమాటలకు, వేసే అంచనాలకు జరుగుతున్న దానికి పొంతన లేకుండాపోతున్నది. గతవారం రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో కురిసిన, కురుస్తున్న కుంభవృష్టి గురించి అంచనాలు వేయడంలో విఫలమయ్యారనేచెప్పొచ్చు. వాతావరణ శాఖేకాదు ఇంజినీరింగ్ విభాగం కూడా సమర్థవంతంగా వ్యవహరించలేకపోయిందనే విమర్శలు విన్పిస్తున్నాయి. గోదావరి, కృష్ణా నదుల ఎగువనున్న మహారాష్ట్ర, కర్ణాటక పరివాహక ప్రాంతాల్లో గత రెండునెలలుగా కురిసిన వర్షాల కారణంగా ఆ రాష్ట్రాల్లోని భారీ, మధ్యతరహా ప్రాజెక్టులే కాదు తెలుగు రాష్ట్రాల్లోని శ్రీశైలం, నాగార్జున సాగర్, శ్రీరాంసాగర్, తదితర ప్రాజెక్టులన్నీ ఆగస్టు చివరి వారం నాటికే నిండుకుండలా కళకళలాడుతున్నాయి. వర్షాకాలం మరో మూడు నెలలు ఉంది. అల్పపీడనాలు, వాయు గుండాలు, తుఫాన్లు ఎక్కువగా వచ్చే అవకాశాలున్నాయి. వీటి ద్వారా వచ్చే వర్షాలు, వరదల ద్వారా వచ్చే నీరు సముద్రం పాలుకావాల్సిందే. ఇప్పటికే వేలాది టిఎంసిల నీరు సముద్రంనిపాలైంది. ఇలాంటి పరిస్థితుల్లో అధికార యంత్రాంగం ఎంతో అప్రమత్తంగా ఉండాలి. ఎగువప్రాంతం నుండి ప్రాజెక్టులో వచ్చే నీటి ప్రవాహాన్ని అంచనా వేసు కొంటూ నీటిని కిందికి వదులుతూ ఇరవై నాలుగు గంటలు మానిటరింగ్ చేయాల్సి ఉంటుంది. భారీ ప్రాజెక్టులే కాదు పెద్దపెద్ద చెరువులు, చివరకు చిన్ననీటి వనరుల విషయంలో కూడా ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. ఒక్కసారిగా ఎగువ నుండి వరద ప్రవాహం పెరిగితే ప్రాజెక్టును కాపాడుకుంటూ నీటిని కిందకి వదలాలి. అలా వదిలేముందు ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి. ఇవన్నీ అధికారులకు తెలియని విషయాలేమి కాదు. అయినా తరుచుగా విఫలమౌతున్నారు. ఇష్టానుసారంగా నాలాలు, నదుల ఒడ్డున ఆక్రమణలు కూడా ఇందుకు మరొక ప్రధాన కారణంగా చెప్పొచ్చు. ఇప్పుడు జరిగిన వరదల బీభత్సానికి ఇలాంటి కారణాలే కన్పిస్తున్నాయి. నదుల్లోని, వాగుల్లోని ప్రవాహాన్ని అడ్డుకుంటూ అక్రమంగా ఇళ్లు, కాలనీలు నిర్మిస్తే ఆ నదులు, వాగులు ఇళ్లల్లోకి వస్తాయనే పెద్దల నాటి మాట ఇప్పుడు రుజువు అవుతున్నది. మరో ఐదారురోజులు వర్షాలు పడే అవకాశాలున్నాయి అంటూ వాతావరణ శాఖ తన సహజ ధోరణిలో ప్రకటనలిచ్చి చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారిపోయింది.

### ఒక్క మాట

20.5సెంటీ మీటర్లు మించి ఉంటే అత్యంత భారీ వర్ష సూచన చేసే రెడ్‌ఎలెర్ట్ హెచ్చరికలు జారీచేయాలి. 11.5 సెంటిమీటర్లు పైన ఉంటే ఆరెంజ్ ఎలెర్టు, 6.4సెంటీ మీటర్లు పైనా ఉంటే ఎల్లో ఎలెర్ట్ జారీచేయాలి. గత శనివారం రాత్రి కొన్ని ప్రాంతాల్లో రికార్డుస్థాయిలో 50 సెంటీ మీటర్లు దాటి కుంభవృష్టి, మరోపదిచోట్ల 30 సెంటీమీటర్లు దాటి వర్షంకురిసినా అంచనా వేయలేకపోయారు. ఫలితంగా ముందుగా సమాచారం రాకపోవడంతో ప్రజలనుఅప్రమత్తం చేయకపోవడం భారీనష్టాన్ని చవిచూడాల్సివచ్చింది. ఇప్పుడే కాదు గతంలో కూడా ఎన్నోసార్లు ఇలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి. భారత వాతావరణ పరిశోధనకు సుదీర్ఘమైన చరిత్ర ఉంది. కోల్‌కతా నగరాన్ని వరదలు ముంచెత్తి తీవ్ర నష్టాన్ని కలిగించడంతో ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం ఆందోళన చెందింది. అల్పపీడనాలు, వాయుగుండాలు, తుఫాన్‌లు, వరదలు, ఎండలు రుతుపవనాలు వర్షపాతాలు వంటి సమాచారాన్ని ముందుగా సేకరించి అటు ప్రభుత్వాన్ని, ఇటు ప్రజలను హెచ్చరించడానికి 1875లో కోల్‌కతా కేంద్రంగా వాతావరణ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. ఆ తర్వాత అది అంచలంచెలుగా అభివృద్ధిచెంది దేశవ్యాప్తంగా శాఖోపశాఖలుగా విస్తరించింది. అందుకోసం యేటా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. అయితే ఇందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు సమకూర్చడంలో పాలకులు శ్రద్ధచూపడం లేదని కొందరు శాస్త్రజ్ఞుల ఆవేదన. మనం ఉపయోగిస్తున్న రిగ్రషన్ మోడల్ కొన్ని పరిమితుల్లో పనిచేస్తుందని వారు అంటున్నారు. దీర్ఘకాలిక అంచనాలకు కొంతమేరకు ఉపయోగపడినా స్వల్పకాలిక అంచనాలకు మాత్రం దీని ద్వారా ఏ పరిస్థితుల్లోనూ రూపొందించలేమనే వారి వాదన. అమెరికా లాంటి దేశాలు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొంతవరకైనా వాస్తవాలకు దగ్గరగా ఉండే అంచనాలను అందిస్తున్నాయి. ఇలాంటి ఎన్నో అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు కచ్చితమైన సమాచారాన్ని అందిస్తూ ప్రజల్లో విశ్వాసం పెంచుకుంటూ ఆయా దేశాలు పురోగమిస్తుంటే మనదేశంలో కాలం చెల్లిన పరిజ్ఞానంతో కాలం గడుపుతున్నారు. రుతుపవనాల గమనం వర్షపాతం విషయంలో భారత వాతావరణ విభాగం కచ్చితమైన సమాచారం ఇవ్వలేకపోతుందనే విషయం గతంలో పార్లమెంటులో కూడా బాధ్యత కలిగిన పాలకపెద్దలే అంగీకరించారు. 1988 నుండి 2012 వరకు పాతికేళ్లలో వెలువడిన దీర్ఘకాలిక రుతుపవనాల వర్షపాతం అంచనాలను పరిగణనలోకి తీసుకున్నప్పుడు పన్నెండేళ్లలో మాత్రమే కచ్చితమైన సమాధానాలు వెలువడ్డాయని స్వల్పకాలిక ప్రశ్నకు సమాధానంలో పార్లమెంటులో మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం మూడురకాల వాతావరణ పద్ధతులను అనుసరిస్తున్నారు. సంగ్రహ, సంఖ్యాత్మక, గణాంక విధానాల్లో అంచనాలు వేస్తున్నారు. సంగ్రహ విధానం 1950 నాటిది. కొన్నివేల వాతావరణ కేంద్రాల నుంచి విశ్లేషణలు సేకరించి క్రోడీకరించి వాతావరణాన్ని అంచనా వేసే పద్ధతి. చాలావరకు స్వల్పకాలిక అంచనాలకే తోడ్పడుతుంది. గణితశాస్త్ర ఆధారంగా ప్రస్తుత వాతావరణ పరిస్థితులను బట్టి భవిష్యత్ వాతావరణాన్ని అంచనావేసేది సంఖ్యాత్మక పద్ధతి. ఈ పద్ధతిని 1940 నుంచి అనుసరిస్తున్నప్పటికీ ఆ తర్వాతకాలంలో ఎన్నో మార్పులు వచ్చాయి. ప్రస్తుత వాతావరణానికి సంబంధించి నిర్దిష్ట వివరాలను భారీఎత్తున సేకరించి వాతావరణాన్ని కచ్చితంగాఅంచనా వేయవలసి ఉంటుంది. ఇక గణాంక పద్ధతులను సంఖ్యాత్మక పద్ధతిలో అనుసంధానించి ఉపయోగించడం ద్వారా దీర్ఘకాలిక వాతావరణ పరిస్థితులను కచ్చితంగా అంచనా వేయవచ్చు అంటున్నారు. అమెరికా తదితర దేశాల అనుభవాలు ఈ వాదాన్ని బలపరుస్తున్నాయి. అమెరికా జాతీయ వాతావరణ కేంద్రం చిన్నస్థాయి కంప్యూటర్లను ఉపయోగిస్తుండగా ఐరోపా కేంద్రం ఐబిఎం వ్యవస్థ ద్వారా అద్భుత ఫలితాలను సాధిస్తుంది. ఈ కాలంలోనే ఐదారు అల్పపీడనాలు, వాయుగుండాలు ఏర్పడి వాయువ్య దిశగా పయనించి వర్షాన్ని ఇస్తాయి. అందులో కొన్నితుఫాన్‌లుగా కూడా మారుతాయి. ఎవరెన్ని చెప్పినా, ప్రజలను, ముఖ్యంగా రైతులను వాతావరణ శాస్త్రజ్ఞుల మాటలపైనమ్మకాలు సన్న గిల్లుతున్నాయి. ఏదో కాకిలెక్కలు చెబుతున్నారనే విశ్వాసం పెరిగిపోతున్నది. చివరకు సినిమాల్లో వాతావరణ పరిశీలన కేంద్రాలపై జోకులువేసుకునే పరిస్థితులకు దిగజారిందంటే ఊహించుకోవచ్చు. వ్యవసాయానికి మూలాధారమైన ఈ వాతావరణ పరిశోధన, పరిశీలనపై ఇప్పటికైనా కేంద్రపెద్దలు దృష్టిపెట్టాలి. రుతుపవనాల గమనాన్ని, వర్షపాతాలను, వాతావరణ పరిస్థితులను సాధ్యమైనంతవరకు వాస్తవానికి దగ్గరగా ఉండేవిధంగా అంచనా వేయగలిగే సాంకేతిక పరిజ్ఞానాన్ని, పరికరాలను శాస్త్రజ్ఞులకు అందుబాటులోకి తేవాలి. ●

# అసమానతలను పెంచి పోషిస్తున్న నిరక్షరాస్యత!

బి.మధుసూదన్ రెడ్డి

విద్యావంతులు నాయకత్వం వహించే సమాజం సుస్థిర సమగ్రాభివృద్ధి దిశలో పయనిస్తుంది. విద్యతోనే అన్ని సమస్యలకు సమాధానాలు దొరుకుతాయి. పేదరిక నిర్మూలనలో విద్యపాత్ర వెలకట్టలేనిది. ప్రపంచ దేశాల తొలి ప్రయత్నం అక్షరాస్యత రేటును పెంచడం అవుతుంది. అక్షరాస్యులకు ఉన్నత విద్య గొడుగును కల్పిస్తే కుటుంబాల జీవనశైలిలో సమూల మార్పులు చోటు చేసుకుంటాయి. విద్యకు తొలిమెట్టు అక్షరాస్యత మాత్రమే. నిరక్షరాస్యత సమాజం నిశిధిలో మగ్గినట్లే. అక్షరాస్యతను విస్తరిస్తే విద్యాకుసుమాల సుగంధం సమాజంలో వ్యాపిస్తుంది. దేశ సమగ్రాభివృద్ధి అక్షరాస్యత రేటుతో ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి ఉంటుంది. 2018 గణాంకాల ప్రకారం ప్రపంచ వయోజనుల అక్షరాస్యత రేటు 86 శాతం (పురుషుల్లో 90శాతం, స్త్రీల్లో 83 శాతం) ఉండగా భారతదేశ అక్షరాస్యత రేటు77.7శాతంగా (పురుషుల్లో 86 శాతం, స్త్రీల్లో 67శాతం) నమోదు అయింది. ప్రపంచదేశాల్లో 15-24 యేళ్ల యువతలో అక్షరాస్యత రేటు 92 శాతంగా ఉంది. ఉన్నత విద్యలో చేరుతున్న భారత యువతకు సంబంధించిన గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో (జిఈఆర్) 27.1 శాతంగా ఉండగా, ప్రపంచ దేశాల్లో అత్యధికంగా టెర్షరీస్థాయి విద్య ఆస్ట్రేలియాలో 67 శాతంగా నమోదు అయింది. ప్రపంచంలోని 145 పేద అల్పాదాయ, మధ్యఆదాయవర్గ దేశాల విద్యారంగాలకు అభివృద్ధి చెందిన దేశాలు చేయూతను ఇవ్వాలి. విశ్వ విద్యకు, ఆరోగ్య కల్పనకు పెద్ద పీట వేయాలి. సామాజిక ఆర్థిక ప్రగతి, పేదరిక నిర్మూలన, అసమానతల తొలగింపు, అధిక జనాభా, శాంతిసామరస్యాల జీవనం లాంటివి విద్యతోనే పరిష్కరించబడతాయి. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2030 జాబితాలో 4వ లక్ష్యంగా నాణ్యమైన విద్యకు పెద్ద పీట వేశారు. ఐరాస ఎజెండా 2030కి సంబంధించిన 2021 నివేదిక ప్రకారం కొవిడ్-19 కల్లోలం విద్యారంగాన్ని అత్యంత ప్రభావితం



చేసిందని తేలింది. విద్యకు విఘాతం కలిగితే అన్ని రంగాలపై దాని దుష్ప్రభావం పడుతుంది. పేదలు, అల్పఆదాయ వర్గాల పిల్లల విద్యార్జన కుంటుపడింది. ప్రపంచవ్యాప్తంగా గత పది యేళ్లలో (2010-19) సెకండరీ విద్య పూర్తి చేసిన యువత 46శాతం నుంచి 53శాతానికి పెరిగారు. 2010లో ప్రాథమిక విద్య70 శాతం ఉండగా, 2018లో 84 శాతానికి పెరిగింది. 2030నాటికి 89శాతానికి చేరవచ్చని ఐరాస అంచనా వేస్తున్నది. కరోనావిపత్తుతో 2030నాటికి 200మిలియన్ల ప్రపంచ బాలలు పాఠశాల విద్యకు కూడా దూరంగా ఉంటారని అంచనా. నేటికీ 65శాతం పాఠశాలల్లో మాత్రమే కనీస వసతులు కల్పించబడి ఉన్నాయి. నిరంతర విద్య కల్పనతోపాటు నైపుణ్య శిక్షణలను పెంపొందించే కృషి జరగాలి. విద్యారంగంలో లింగ వివక్ష మరింత దుష్ప్రభావాన్ని చూపుతున్నది. బాలికలకు విద్యను అందిస్తే అనంతర కాలంలో కుటుంబమే విద్యావంతుల కోవెల అవుతుంది. మహిళా సాధికారతకు మహిళా విద్య ప్రధాన ఆయుధం కావాలి. పాఠశాలలు లేకపోవడం, వసతుల లేమి, బాలికలకు టాయిలెట్స్ కొరత, విద్యుత్ కనెక్షన్ లేకపోవడం, ఆధునిక ఐసిటి వనరుల లేమి, నిరక్షరాస్యులైన తల్లిదండ్రులు, పేదరికం, అధిక జనాభా లాంటి ప్రతికూలతలు విద్యావ్యాప్తిని నిరోధిస్తున్నాయి. ఆర్థికాభివృద్ధికి దోహదపడే అంశాలుగా పేదరిక నిర్మూలన, ఉచిత విద్య కల్పన, వైద్య ఆరోగ్య వసతులు, సామాజిక రక్షణ, ఉద్యోగ ఉపాధుల కల్పన, వాతావరణ ప్రతికూల మార్పులను తగ్గించడం లాంటి చర్యలు తీసుకోవడం మరువరాదు. అందరికి నిర్బంధ పాఠశాల విద్య ఉచితం చేయాలి. వృత్తి నైపుణ్యాలు అందించే విద్య ప్రణాళికలు వేసి కార్యరూపం ఇవ్వాలి. ఉన్నత విద్యలో జిఈఆర్‌ను క్రమంగా పెంచేలా చర్యలు తీసుకోవాలి. విశ్వం కుగ్రామమైన ఈ డిజిటల్ యుగంలో దేశాల మధ్య అసమానతలు ప్రపంచ మానవాళికిప్రతిబంధకాలు కానున్నాయి. విద్యతోనేవిశ్వకళ్యాణం కలుగుతుందని, మానవాళి సంక్షేమానికి విద్యఉత్తమ ఉపకరణమని తెలుసుకొని అందరుపిల్లల్ని, యువతను విద్యావంతులుగా మార్చేమహాయజ్ఞంలో అందరం భాగస్వామ్యంకావాలి. ●

# బాధితులను ఆదుకోవాల్సిన తరుణమిదే!

పుల్లూరు వేణుగోపాల్

ఏకధాటిగా కురిసిన వర్షాలు జన జీవనాన్ని అతలాకుతలం చేశాయి. ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. విలయ తాండవం చేసిన వరదలతో రోజువారి కూలీలు, చిన్నాచితక ఉద్యోగాలు, వ్యాపారాలతో బతుకుబండి నెట్టుకొచ్చే మధ్యతరగతి ప్రజలు, చిన్న సన్నకారు రైతులతోపాటు మరెందరినో వరదలు అత్యంత దారుణంగా దెబ్బతీశాయి. చెరువులకు గండ్లు పడడంతో ముంపు ప్రాంతాలన్నీ చెరువులను తలపిస్తున్నాయి. కొట్టుకుపోయిన రోడ్లు జలవిలయానికి అద్దంపడుతున్నాయి. రాకపోకలు లేక జనజీవనం స్తంభించిపోయింది. ఆహారం, తాగునీరు, నిత్యావసరాల కోసం బాధితులు అల్లాడుతున్నారు. ఎటుచూసినా కట్టుబట్టలతో మిగిలిన ప్రజలు, కూలిపోయిన ఇండ్లు, చెరువులను తలపిస్తున్న పంటపొలాలు, కూలిన విద్యుత్ స్తంభాలు, కొట్టుకుపోయిన రహదారులు వరదల్లో కొట్టుకుపోయిన వాహనాలు, విపరీతమైన పశు నష్టం, బట్టలు, బియ్యం, వంటసామాగ్రి, టీవీలు, వాషింగ్ మిషన్లు, ఫ్యాన్లు ఇతర వస్తువులన్నీ వరద నీటిలో కొట్టుకుపోయాయి. ఎటు చూసినా బురదతో నిండిన ప్రాంతాలే. రెండు తెలుగు రాష్ట్రాల్లో వరదలు సృష్టించిన బీభత్సంలో దాదాపు 20మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. భారీ వరదల కారణంగా భవిష్యత్తు ఉన్న ఒక యువ సైంటిస్ట్, ఆమె తండ్రి అసువులు బాశారు. వరద బీభత్సం ప్రజల కంట కన్నీరు మిగిల్చింది. అయిన వారిని కోల్పోయిన వారు కొందరైతే కట్టుబట్టలతో మిగిలిన వారు మరికొందరు. విద్యార్థుల ఉద్యోగుల ధ్రువపత్రాలు, పట్టాలు, బ్యాంకు దస్త్రాలు, వైద్య రిపోర్టులు అన్నీ కూడా వరదలో కొట్టుకుపోయి బాధితులను కలవరపెడుతున్నాయి. ఆస్తి పత్రాలు, భూముల పట్టాదారు పాసుపుస్తకాలు, విద్యార్థుల సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులు, ఇతర ప్రభుత్వ గుర్తింపు కార్డులు అన్ని కొత్తవి ఇచ్చేలా ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలి. ఇప్పటికే ప్రజలు రకరకాల జ్వరాలతో ఆస్పత్రుల తిరుగుతున్నారు. ఈ వరద దెబ్బకు మరిన్ని అంటు రోగాలు ప్రబలే అవకాశం ఉంది. పారిశుధ్యం పడకేయకుండా చూసుకోవాలి. వైద్యసిబ్బంది అందుబాటులో ఉండి అంటు రోగాలు ప్రబలకుండా చూసుకోవాలి. వ్యవసాయరంగానికి భారీ నష్టం జరిగినట్లు అంచనాలున్నాయి. ప్రజల ఆస్తులతోపాటు ప్రభుత్వ ఆస్తులు ముఖ్యంగా రహదారులు, చెరువులు నీటిసరఫరా, వంతెనలు రైల్వేలు, విద్యుత్ రంగాలకు కూడా అపారమైన నష్టం జరిగింది. వరద బాధితులను



ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి. ఇది మానవత్వం చూపాల్సిన సమయం. ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, కార్పొరేట్‌సంస్థలు, కార్పొరేట్ హాస్పిటల్స్, స్వచ్ఛంద సంస్థలు, సినీ ప్రముఖులు, సెలబ్రిటీలు, వ్యాపార సంస్థలు ప్రతిఒక్కరూ ముందుకు వచ్చి బాధితులను ఆదుకోవాల్సిన సమయమిది. ఇప్పటికే ఉద్యోగ సంఘాలు, ఇతర సంఘాల వారు పెద్దఎత్తున విరాళాలు సమర్పిస్తున్నారు. మిగతా వారికి ఆదర్శంగా నిలుస్తున్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు ఎడతెరిపిగా కురుస్తున్న వర్షాలను లెక్క చేయకుండా ప్రజల మధ్యనే ఉంటూ సహాయ చర్యలను పర్యవేక్షిస్తున్నారు. అధైర్యం వద్దు అండగా ఉంటామని భరోసా కల్పిస్తున్నారు. ప్రజాప్రతినిధులు ప్రజల మధ్యనే ఉంటూ వారికి మనోధైర్యం కల్పిస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం వరదబాధితులకు పునరావాసం కల్పించడమే కాకుండా వారికి అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తూ సర్వశక్తులు ఒడ్డుతూ అహర్నిశలు శ్రమిస్తున్నారు. ప్రధానంగా పారిశుధ్యం, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ, వైద్యశిబిరాల ఏర్పాటు మొదలైనవి యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నారు. వరదల్లో చిక్కుకున్న ప్రజల తక్షణ అవసరాలు తీర్చేందుకు రెండు రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా కృషిచేస్తున్నవి. మృతుల కుటుంబాలకు, పంట పశునష్టాలకు, బాధిత కుటుంబాలకు తక్షణ అసవరాలకు ముఖ్యమంత్రి సహాయనిధిని ప్రకటించారు. రెండు రాష్ట్రాల్లో భారీవర్షాల వలన సంభవించిన నష్టం అపారం. చెరువులు, నదులు నాళాలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టడం వలన వరద వెళ్లే మార్గం లేక ఇళ్లను ముంచేసింది. దీనికి అందరూ బాధ్యులే. రాజకీయ పార్టీలు ఒకరిని ఒకరు నిందించుకోవడం మానుకొని బాధితులను ఆదుకోవాలి. ప్రభుత్వానికి అండగా నిలవాలి. అన్ని పార్టీలు రాజకీయాలను పక్కనపెట్టి సహాయచర్యల్లో నిమగ్నం కావాలి. ఇప్పటికైనా జలప్రవాహానికి అడ్డుగా ఉన్నఅక్రమ నిర్మాణాలను పూర్తిగా తొలగించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. హైదరాబాద్‌లో అక్రమనిర్మాణాలను హైడ్రా కూల్చివేస్తుంటే ప్రజలు హర్షంవ్యక్తం చేస్తున్నారు. అన్నిచోట్ల ప్రజలు తమ జిల్లాల్లో హైడ్రాను అమలు చేయాలని కోరుతున్నారు. వరదల నివారణకు ప్రభుత్వాలు శాశ్వతచర్యలు తీసుకోవాలి. రాష్ట్రప్రభుత్వం కోరినట్టు కేంద్రం వెంటనే ఈ వరదలను జాతీయ విపత్తుగా గుర్తించి తగు సహాయ సహకారాలు అందించి బాధితులను ఆదుకోవాలి. నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న వరదబాధితులకు ఆపన్నహస్తం అందించడం కనీసధర్మం. ప్రతి ఒక్కరూ విధిగా ఉదారంగా వారికి సహాయపడాలి. సహాయ చర్యల్లో ప్రభుత్వానికి తమవంతు తోడ్పాటును అందించి, వీలైనంత తొందరలో ప్రజాజీవనం గాడినపడేలా ప్రతి ఒక్కరూ సహకరించాలి. ●

గుంటూరు వార్త

## వరద బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే కన్నా



**సత్తెనపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** వరద బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం ఆయన విజయవాడ 15వ డివిజన్ పరిధిలోని గాంధీ కాలనీలో పర్యటించారు. బాధితుల వద్దకు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ స్వయంగా వెళ్ళి నిత్యావసరాలను అందించారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పౌరసరఫరాలశాఖ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి ఉచితంగా నిత్యావసర సరుకులను అందించడం జరుగుతుందన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని, ప్రజలు ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. ఫైర్ ఇంజన్ల ద్వారా బాధితుల ఇళ్ళను శుభ్రం చేయిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వరద బాధితులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నారని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి




**నకరికల్లు, ఆగస్టు 6 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతిచెందిన సంఘటన శుక్రవారం మండలంలోని దేచవరం అడ్డరోడ్డు సమీపంలో చోటు చేసుకుంది. నరసరావుపేట నుండి నకరికల్లుకు పోయే మార్గంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్నాయి. ఈ ఘటనలో నకరికల్లు గ్రామానికి చెందిన కండ్లకుంట వెంకటేష్ (23) అక్కడికక్కడే మృతి చెందారు. మరో ద్విచక్ర వాహనంపై వస్తున్న షేక్.బాజీ, సంగం కోటేశ్వరరావులు తీవ్ర గాయాల పాలయ్యారు. వారిని చికిత్స ని మిత్తం ప్రైవేట్ వైద్యశాలకు తరలించి వైద్యసేవలను అందిస్తున్నారు.

## వరద బాధితులకు బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆహారం నీరు పంపిణీ



**మంగళగిరి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** బిసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్‌రావు ఆదేశాల మేరకు గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన ఇబ్బందులు పడుతున్న వేమూరు నియోజకవర్గ లంక గ్రామాల ప్రజలను కలసి వారికి అవసరమైన ఆహారం, మంచినీరు అందించడం జరిగింది. వరదల వల్ల ఇబ్బంది పడ్డ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తూ వారికి కావలసిన నిత్యావసరాలు అందిస్తూ వీలైనంత త్వరగా వరద నీటి నుంచి ప్రజలను బయట వేయాలని కృషిచేస్తుందని అలాగే ఎంతో మంది మనస్సున్న ప్రజలు కూడా సహకారాలు అందిస్తున్నారని, దాంట్లో భాగంగా బిసీ సంక్షేమ సంఘం కూడా పలుసేవా కార్యక్రమాలు చేస్తుందని జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పలరాజ్ కిరణ్ మంగళగిరి నియోజక వర్గ సెక్రటరీ కొల్లి నాగేంద్ర బాలాజి తదితరులు పాల్గొన్నారు.

## సుమేధలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**గుంటూరు విద్య, సెప్టెంబర్ 6, ప్రభాత వార్త :** స్థానిక ఎన్జీజీవో కాలనీలోని సుమేధ హైస్కూల్లో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ ఆధునిక సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర ఎంతో ముఖ్యమైంది. సమాజ నిర్మాణంలోనూ దేశ ప్రగతి లోనూ విద్యకు ఉన్నతస్థానం ఉందని అలాంటి విద్యను ఉన్నత విలువలతో విద్యార్థులకు అందించే ఉపాధ్యాయుడు సమాజానికి అద్దం లాంటివాడు. తల్లిదండ్రులు పిల్లవానికి జన్మనిస్తే, గురువు మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థి తన ఆలోచనలు మార్చుకునే విధంగా ప్రోత్సహించాలని వివరించారు. కార్యక్రమంలో మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి, హెడ్‌మాస్టారు రాంబాబు, ఉపాధ్యాయ బృందం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణకు నివాళులర్పి ంచారు.

## బాధిత రైతాంగాన్ని ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం చురుగ్గా కదలాలి

**గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** ఏకధారగా కురిసిన వానలు, మహోగ్రరూపం దాల్చి ఊళ్ళపై పడిన వాగులూ, వంకలూ ఉభయతెలుగు రాష్ట్రాల్లోని సాగుదారుల ఆశల పంటలను సర్వనాశనం చేశాయని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది. ప్రభుత్వాధికారుల ప్రాథమిక అంచనా ప్రకారం 5.67లక్షల ఎకరాల్లో చేలు చెరువులయ్యాయని సర్కారీ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టాలను పక్కాగా నమోదు చేస్తే తప్ప రైతాంగాన్ని కన్నీట ముంచిన విపత్తు తీవ్రత ఎంతటిదో పూర్తిగా వెలుగులోనికి రాదని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది. ఆపత్కాలంలో రాష్ట్రప్రభుత్వాలకు తోడుగా ఉంటూ కేంద్రం ఇతోధికంగా ఆర్థికసాయం చేస్తేనే నీటి పాలాలను చూస్తూ గుండెలవిసేలా రోదిస్తున్న రైతుకుటుంబాలు కోలుకోగలవని పంటల భీమా అమలు లోపాలను సరిచేసి సాగుదారులకు ప్రభుత్వాలు వెన్నంటి నిలవాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## ఉర్దూ స్కూల్ అసిస్టెంట్ షేక్ షాహీద్ ఆలీకి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**గుంటూరు విద్య, సెప్టెంబర్ 6, ప్రభాత వార్త :** తాడేపల్లి మండలం నులకపేట మండల ప్రాదమికోన్నత పాఠశాల్లో ఉర్దూ ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న షేక్ షాహిద్ ఆలీ గుంటూరు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని శంకర్ హాల్లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమంలో షాహిద్ ఆలీని జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ క్రిస్టినా, ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు తదితరులు ఘనంగా సత్కరించారు. దుశ్శాలువాను కప్పి జ్ఞాపిక, ప్రశంసాపత్రం బహుకరించారు. షాహీద్ ఆలీ 2020డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయ వృత్తిలోనికి ప్రవేశించారు. గతంలో ఆయన అమరావతి మండల బెస్ట్ టీచర్ అవార్డును అందుకున్నారు. ఉర్దూ అకాడమీ స్టేట్ అవార్డును కూడా అందుకున్నారు. చైతన్య లైన్స్ క్లబ్ గుంటూరు షాహీద్ ఆలీ విద్యాసేవలను గుర్తించి ఘనంగా సత్కరించారు. సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహణలో స్కూల్‌ను రాష్ట్రస్థాయిలోనే ప్రథమ స్థానంలో నిలిపి జిల్లా విద్యాశాఖ అధికారుల ప్రశంసలను పొందారు. ఈ సందర్భంగా షాహీద్ ఆలీని పలువురు ఉపాధ్యాయులు ఉర్దూ డిఐ ఖాశీం, తదితరులు అభినందించారు.

## ఉపాధ్యాయ వృత్తికే తలమానికం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్



**గుంటూరు విద్య, సెప్టెంబర్ 6, ప్రభాత వార్త :** స్థానిక సంగడిగుంటలోని గుంటూరు చలమయ్య కర్పూరపు వెంకటనారాయణ డిగ్రీ కళాశాల్లో టీచర్స్‌డే వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి కళాశాల అధ్యక్షులు పచ్చిపులుసు రాఘవరావు, కళాశాల కమిటీ సభ్యులు కర్పూరపు సూర్యనారాయణ ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. కళాశాల సెక్రటరీ కర్పూరపు రామకృష్ణ ప్రభు అధ్యక్షత వహించారు. కార్యక్రమ ప్రారంభంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫోటోకి పుష్పాంజలి ఘటించారు. సెక్రటరీ రామకృష్ణ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ 4దశాబ్దాల పాటు ఉపాధాయ వృత్తిలో ఉండి విద్యార్థుల మధ్యనే గడిపారని, బోధనా వృత్తికి తలమానికంగా నిలిచారన్నారు. ముఖ్యఅతిథి పచ్చి పులుసు రాఘవరావు మాట్లాడుతూ భారతదేశానికి రెండో రాష్ట్రపతిగా సర్వేపల్లి రాధాకృష్ణ పనిచేశారన్నారు. మరోక ముఖ్యఅతిథి కమిటీ సభ్యులు కర్పూరపు సూర్యనారాయణ మాట్లాడుతూ మొదటి ఉపరాష్ట్రపతిగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పనిచేశారన్నారు. అనంతరం అధ్యాపకులు ఒక్కొక్కరిన్ని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు నిర్వహించిన ఆటపాటల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహాంకాళీ శ్రీనివాసరావు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట




**గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని టిడిపి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి అన్నారు. శుక్రవారం హన్విక ఆర్గానిక్ ఇన్నోవేషన్ సంస్థ నూతన ఉత్పత్తులను ఆమె ఆవిష్కరించారు. ఈసందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ మొక్కబలానికి అవసరమైన అన్ని మైక్రోన్యుట్రియన్స్ ఎంతో ఉపయుక్తమన్నారు. రైతులు డ్రిప్ విధానంలో వాడుకునేందుకు వాడుకునేందుకు తమ ఉత్పత్తులు ఎంతగానో దోహద పడతాయన్నారు. ఈ నూతన ఉత్పత్తులని ప్రారంభించడానికి వచ్చిన ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ ఇండియాలో మొదటి సారి రైతులకు ఎంతగానో ఉపయోగపడే ప్రొడక్ట్‌ను అందరూ రైతులు వాడి పంటలో అధిక దిగుబడులు పొందాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు బి.నాగేశ్వరరావు, శొంఠి సూర్యనారాయణ, కోరంపల్లి ఆనంతశివ, కులకర్ణి, మురళీ తదితరులు పాల్గొన్నారు.

## టైక్వాండో జాతీయస్థాయికి ఎంపికైన స్టెమ్ విద్యార్థులు



**గుంటూరు విద్య, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** షేక్ సనా, బి.అభిరామ్, సిహెచ్ బాజీ, డి.మానవ్ ఈ నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీల్లో ప్రతిభ కనబరిచి, జాతీయస్థాయి టైక్వాండో పోటీల కు ఎన్నికయ్యా రు. ఈ సందర్భం గా స్టెమ్ కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ రెవ.ఫాదర్ భరత్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ అనుపమ, హెడ్‌మిస్ట్రస్ రమాదేవి విద్యార్థులు ప్రతిభను కనబరిచినందుకు అభినందనలు తెలియజేశారు.

## జిజె కిషోర్‌కి ఘన సన్మానం



**గుంటూరు స్పోర్ట్స్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** వ్యాయామ ఉపాధ్యాయుని ప్రతిభకు గుర్తింపు వచ్చిననాడే నిజమైన ఆనందాన్ని పొందుతారని పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్ కరస్పాండెంట్ పాటిబండ్ల విష్ణువర్ధన్ తెలిపారు. గ్లోబల్ స్పోర్ట్స్ ఫౌండేషన్, గ్లోబల్ స్పోర్ట్స్ మ్యాగజైన్ ఆధ్వర్యంలో స్థానిక నవభారత్ నగర్‌లోని నాథ్‌వెల్నెస్ వరల్డ్‌లో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా సీనియర్ కోచ్, అంతర్జాతీయ వెటరన్ క్రీడాకారుడు జిజే కిషోర్‌ను ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయులు దేశానికి గర్వకారణమన్నారు. కార్యక్రమంలో నాథ్ వెల్నెస్ వరల్డ్ అధినేత గోపినాథ్, హ్యాట్రిక్ స్పోర్ట్స్ అధినేత దాసరి శ్రీకాంత్, జివిఎస్ ప్రసాద్, మన్సూర్ వలి, అథ్లెటిక్ కోచ్ భాష్యం కృష్ణారావు, కె.అరుణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల మార్గదర్శనంతో ఉన్నత విజయాలు సాధ్యం




**గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించడంలో ఉపాధ్యాయుల మార్గదర్శనం ఎంతో కీలకమని డాక్టర్ సయ్యద్ రసూల్ అన్నారు. టీచర్స్ డే వేడుకలు సిస్టర్ కేర్, మదర్ కేర్ స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల్లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ రసూల్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలంటే సమగ్ర ప్రణాళిక అలుపెరగని సాధన అవశ్యకమన్నారు. గురు పూజోత్సవం మన సనాతన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో బాగా రాణించి సమాజానికి ఇతోధిక సాయం అందించాలని పిలుపునిచ్చారు. తొలుత కళాశాల్లోని ఉపాధ్యాయులను విద్యార్థులు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు పొందారు. తొలుత కేరళ, పశ్చిమబెంగాల విద్యార్థులు ప్రదర్శించిన వివిధ నృత్యాలు ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్




## ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని సునీత రజనికి ఉత్తమ టీచర్ అవార్డు



**గుంటూరు విద్య, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** స్థానిక బ్రాడీపేటలోని ఎస్ఎస్ఎన్ఓ ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో స్కూల్ అసిస్టెంట్ గణిత టీచర్‌గా పనిచేస్తున్న పొగతోట సునీత రజని గుంటూరు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డుకి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని శంకర్ సమావేశమందిరంలో సునీత రజిని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గల్లా మాధవి, ఎమ్మెల్సీ లక్ష్మణరావు తదితరుల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా సునీత రజినీని హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఉషాకుమారి ప్రత్యేకంగా అభినందించారు. మా పాఠశాల నుండి ఒక ఉపాధ్యాయిని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికకావడం మాకు ఎంతో గర్వకారణమన్నారు. పొగతోట సునీత రజని ఉపాధ్యాయినిగా 1997లో నాగార్జున సాగర్‌లోని నాగార్జున హైస్కూల్లో తన ఉపాధ్యాయ వృత్తిని ప్రారంభించారు. దాదాపు 27సంవత్సరాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ ఈ తరహా అవార్డుకు ఎంపికై అవార్డు అందుకోవడం ఎంతైనా అభినందనీయమని సహచర ఉపాధ్యాయులు అభినందించారు. రానున్న రోజుల్లో మరిన్ని అవార్డులను సునీత రజిని అందుకోవాలని పలువురు ఆకాంక్షించారు.

















## ప్రజా సేవలో నిమగ్నమైన పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత



**బాపట్ల,సెప్టెంబర్06,ప్రభాతవార్త:** నిత్యం ప్రజాసేవలో నిమగ్నమై ఉండే పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధా న్యత ఇస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూ డి అన్నారు.శుక్రవారం జిల్లా ఎస్పీ కా ర్యాలయంలో పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్ర మాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సమస్యలను పరిశీలించి సత్వర పరి ష్కారానికి చర్యలు తీసుకుంటామన్నా రు.ప్రజల ప్రాణ రక్షణకు అన్ని వెళ్ళలా పాటుపడుతూ ప్రజల పట్ల నిబద్ధతతో వ్యవహరించే పోలీస్ సిబ్బం దికి శాఖపరమైన అవార్డులను అందజేస్తామని తెలియజేశారు.ప్రజల పట్ల మమేకమై పోలీస్ సిబ్బంది వృత్తిని నిర్వహించాలని సూచించారు.ప్రజా సమస్యలపై స్పందించని పోలీస్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.శాంతి భద్రత పరిరక్షణే ప్రధాన కర్తవ్యం అని అన్నారు.కార్యక్రమంలో జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు,ఇన్స్పెక్టర్‌లు పాల్గొన్నారు.

## పండ్ల తోటల పెంపకంపై అవగాహన సదస్సు




వినుకొండ,సెప్టెంబర్6,ప్రభాతవార్త: మండలంలోని నీలగంగవరం గ్రామంలో పండ్ల తోటల పెంపకంపై రైతులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఏపీవో నాగేశ్వరరావు పండ్ల తోటల పెంపకంపై రైతులకు అనేక విషయాలు తెలియజేసి అవగాహన కల్పించారు. నీల గంగవరంలో 50 ఎకరాలు, నడిగడ్డలో 25 ఎకరాలు, ఉమ్మడివరంలో 5 ఎకరాలకు దరఖాస్తులు చేసుకున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయకుని మట్టి ప్రతిమలు పంపిణీ



**నరసరావుపేట టౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త :** స్థానిక పట్టాభిరామస్వామి దేవస్థానంలో శుక్రవారం 1512 మట్టి వినాయకుని ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కల్వవల్లి సేవా ట్రస్ట్ ఛైర్మన్ వెల్లంపల్లి కేశవరావు, సింధూ విద్యా సంస్థల ఛైర్మన్ రాము, చేగు వెంకటేశ్వరరావు, బత్తుల మురళి, వెంకటరత్నం, డివిఎస్ఎన్ పున్నారావు, సుధారాణి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మట్టి వినాయకుని ప్రతిమలతో పాటు మంగళదీప్ వారి సాంబ్రాని కడ్డీలు, వినాయకుని వ్రతకల్ప పుస్తకం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా మాట్లాడుతూ ఇనుము, ప్లాస్టిక్, సింతటిక్ రంగులతో తయారు చేసిన విగ్రహాలు కాలువలలో నిమజ్జనం చేయడం వలన ఆరోగ్యాలకు నష్టం కలుగుతుందని తెలిపారు. అందరూ పర్యావరణానికి హాని చేయనటువంటి మట్టి వినాయకుని ప్రతిమలనే పూజించాలని కోరారు.

## జగన్ హయాంలోనే బుడమేరువాగు విధ్వంసం



**వినుకొండ,సెప్టెంబర్6,ప్రభాతవార్త:** బుడమేరు వాగు విధ్వంసం జగన్ హయాంలోనే జరిగిందని వరదలు వచ్చి ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే ఆదుకోవాల్సింది పోయి జగన్ నీచరాజకీయాలు చేయడం దురదృష్టకరమని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రటకనలో మండిపడ్డారు. కోర్టు కేసులు కారణంగా విదేశాలకు వెళ్ళే వీలులేక విజయవాడకు వచ్చి ప్రభుత్వంపై బురద రాజకీయాలు చేయడం సిగ్గు చేటన్నారు. జగన్ ఐదేళ్ళ దోపిడి పాలన వల్లే బుడమేరువాగుకు గండ్లు పడి విజయవాడకు ఈ దుస్థితి వచ్చిందని నిప్పులు చెరిగారు. ఇసుక కోసం వాగులు, వంకలు, నదులను వైకాపా నాయకులు విచ్చలవిడిగా దోపిడి చేయడం వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రజలు కష్టాల్లో ఉంటే వారికి సాయం చేయకుండా ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు, ఆరోపణలు చేయడం జగన్ రాక్షసత్వానికి నిదర్శమని దుయ్యబట్టారు.

## వ్యాయామ విద్యా విభాగానికి ప్రతిష్టాత్మక గుర్తింపు



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త :** వర్సిటీలోని వ్యాయామ విద్య విభాగానికి ప్రతిష్టాత్మక అంతర్జాతీయ గుర్తింపు లభించింది.చైనా కేంద్రంగా పనిచేసే వరల్డ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అలైన్స్ లో వర్సిటీ వ్యాయామ విద్యకు సభ్యత్వం ఇవ్వడం జరిగిందని వ్యాయామ విద్య డైరెక్టర్ ఆచార్య పిపిఎస్ పాల్‌కుమార్ తెలిపారు.చైనాలోని పాంఘై నగరానికి చెందిన ఈ సమాఖ్య ప్రపంచంలోనే 74దేశాలకు చెందిన విశ్వవిద్యాలయాలతో సభ్యత్వం కలిగి ఉంది.వ్యాయామ విద్య విభాగానికి కూడా సభ్యత్వం లభించడం శుభపరిణామం అన్నారు.తద్వారా వర్సిటీ క్రీడలు వాటి విశిష్టత ప్రపంచ నలుమూలల వ్యాపించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ వైస్ చాన్సలర్ ఆచార్య కె.గంగాధరరావు,ఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య కె.రత్న షీలామణి,ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం లు పాల్‌కుమార్‌ను అభినందించారు.క్రీడల ద్వారా రాష్ట్ర ప్రగతిని వర్సిటీ ద్వారా తెలియజేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఈ సందర్భంగా సూచించారు.కార్యక్రమంలో విదేశీ విద్యార్థుల విభాగం ఇన్‌చార్జ్ డైరెక్టర్ ఆచార్య పి.పద్మావతి,యోగా కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ డి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

## నిత్యపూలమాలతో నివాళికి మూడేళ్ళు :ఎడ్డు శామ్యూల్‌రాజ్



**పొన్నూరు, సెప్టెంబరు 6,ప్రభాతవార్త:** ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను ప్రతి రోజూ స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జైభీం సమాఖ్య ప్రతినిధి ఎడ్డు శామ్యూల్‌రాజ్ అన్నారు. స్థానిక అంబేద్కర్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి నిత్యపూలమాలలు వేసే కార్యక్రమం నేటితో మూడేళ్ళు అయిందన్నారు. మూడేళ్ళ నుండి నిర్విరామంగా ఈ కార్యక్రమం జరగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మూడేళ్లలో జైభీం సమాఖ్య రాజ్యాంగ దినోత్సవం, రిపబ్లిక్ డేలను విద్యార్థులతో నిర్వహించి, తద్వారా విద్యార్థులతో రాజ్యాంగం గొప్పతనాన్ని, రాజ్యాంగ కర్త కృషి తదితరాలను తెలియజేస్తున్నట్లు చెప్పారు. బ్రిటిష్ కాలం నాటి ఐలాండ్ సెంటర్‌గా ఉన్న ఈ ప్రదేశాన్ని అధికారికంగా అంబేద్కర్ సెంటర్‌గా నామకరణం చేసి పొన్నూరు సెంటర్ గౌరవాన్ని పెంచినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కంచర్ల కిరణ్, గుమ్మడి రోశయ్య, బొల్లెద్దు సుబ్బారావు, పిఎల్ శ్రీనివాస్, జోగి నాగేశ్వరరావు, వల్లాపల్లి ఆనంద్, జంగా రాజేష్, ఎడ్ల వందనం, వేముల నిరీక్షణరావు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతే మహా గణపతి



**గుంటూరు క్రైమ్, సెప్టెంబర్ 6,ప్రభాతవార్త :** ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మట్టి గణపతిని పూజించి,పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసీ ధర్మచరణ్ అన్నారు.స్థానిక అమరావతి మెయిన్‌రోడ్డులో ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమానికి ధర్మచరణ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలకు ప్రతిమలను అందజేశారు.ప్రజలకు ఆయన వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపా రు.అనంతరం మాట్లాడుతూ మట్టి గణపతులను పూజిద్దాం,పర్యావరణాన్ని కాపాడుదామన్నారు.ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్,మెర్క్యురీ సీసం,క్రోమియం లాంటి విష రసాయాల ద్వారా తయారుచేసిన విగ్రహాలు నీటిని కలుషితం చేయడంతో పాటు ఏన్నోరోగాలకు కారణం అవుతాయని తెలియజేశారు.రసాయనిక రంగులు అద్దిన విగ్రహాలు నిమజ్జనం చేయడం వల్ల చెరువులు విషతుల్యం అవుతున్న అంశాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు.మట్టి విగ్రహాలు నిమజ్జనం అనంతరం కొన్ని గంటల్లో కరిగిపోయి చెరువు అడుగు భాగానికి చేరుకుంటాయని,సహజమైన రంగులు అద్దడం వల్ల ఎలాంటి హాని జరగదన్నారు.బంకమట్టి విగ్రహాలు నీటిలో కలిసిపోయి జీవరాశులకు ఆహారంగా ఉపయోగపడుతుందని,ప్రతీ ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని కోరారు.మట్టి విగ్రహాల వాడకంకోసం ప్రజాప్రతి నిధులు,యువకులు,విద్యార్థులు ముందుకు వచ్చి ప్రజల్లో చైతన్యం కల్పించాలని కోరారు.కార్యక్రమంలో ఓలేటి అరవింద్,మైలవరపు చంద్ర,గుళ్ళపల్లి కుమార్,కోటగిరి అనిల్,గాజుల సాయిరామ్,ఆది,శంకర్,అయ్యప్ప,సుబ్బు,కిరణ్,స్థానికులు పాల్గొన్నారు.

## దోమల నియంత్రణ దిశగా మున్సిపల్ అధికారుల చర్యలు



తెనాలి, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త) : తుఫాన్ కారణంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పట్టణంలోని పలు కాలనీల్లో ఖాళీ ప్రదేశాల్లో నీరు చేయడంతో పట్టణ వాసులు దోమల ఉధృత్తిని ఎదుర్కొనడం తప్పడం లేదు. దోమల నియంత్రణ చర్యల్లో భాగంగా మున్సిపల్ పారిశుద్ధ్య విభాగం, హెల్త్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం 10వ వార్డులోని బొంతా రామయ్య కాలనీలో నిలిచిన నీటి నిల్వల్లో ఆయిల్ బాల్స్ వదిలారు. కాలనీల్లో ఫాగింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, కమీషనర్ బి.శేషన్న, హెల్త్ అధికారిణి హెలెన్ నిర్మల, సిబ్బంది పాల్గొని ఆయిల్ బాల్స్ వదిలారు.

## ఈశ్వర్ కళాశాల ఆధ్వర్యంలో విజయవాడకు ఆహారం, వాటర్ సరఫరా

**నరసరావుపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త :** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు అవసరమైన ఆహారం, మంచినీటిని శుక్రవారం తరలించారు. కళాశాల ఛైర్మన్ షేక్.మీరావలితో పాటు కార్యదర్శి షేక్.కరీమ్, డైరెక్టర్ మస్తాన్‌షరీఫ్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విజయవాడ రామకృష్ణాపురం పరిసర ప్రాంతాల్లో 500 లకు పైగా కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశామన్నారు. బియ్యం, కందిపప్పు, చక్కెర, పామాయిల్, ఉప్పు, పసుపు, కారం, పాలు, బ్రెడ్డు, బిస్కెట్లు, ఉల్లిపాయలు వంటివి అందించామన్నారు. అదే విధంగా సాధారణ వ్యాధులకు మందులను సైతం పంపడం జరిగిందని ఛైర్మన్ షేక్.మీరావలి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొదటి ఫ్లడ్ క్లయిమ్ ఇచ్చిన న్యూ ఇండియా అస్యూరెన్స్



గుంటూరు విద్య,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త : న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ విజయవాడ నాన్మోట్ క్లెయిమ్స్ హబ్ వారు ఫ్లడ్ క్లెయిమ్‌ను 24గంటల వ్యవధిలో సెటిల్ చేసి పాలసీదారులకు బాసటగా నిలిచారని కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజర్ తెలిపారు.మరో 5క్లెయిమ్స్‌ను 36గంటల్లో పరిష్కరించి పాలసీదారులకు అండగా నిలిచామని ఆయన పేర్కొన్నారు.పాలీసదారుల సేవకు నిరంతరం కట్టుబడి ఉంటామని వెల్లడించారు.విజయవాడ వరదలకు సంబంధించిన క్లెయిమ్స్‌కు విజయవాడ లబ్బీపేట వెటర్నరీ హాస్పటల్ రోడ్డులో ఉన్న దత్తసాయి వేమూరి టవర్స్ 3వ అంతస్తులోని న్యూ ఇండియా అస్యూరెన్స్ హబ్‌లో సంప్రదించవలసిందిగా ఆయన కోరారు.మరిన్ని వివరాలకు 0866-2474893కు ఫోన్ చేయాలన్నారు.

## విద్యార్థులకు చదువులతోపాటు విలువలు ముఖ్యం



**గుంటూరు విద్య,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త :** ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతోపాటు విలువలను కూడా నేర్పించాల్సిన బాధ్యత ఉందని ఆంధ్ర ముస్లీం కళాశాల సెక్రటరీ ,కరస్పాండెంట్ మాజీ ఎమ్మెల్యే నంబూరు సుభాని అన్నారు.ఆంధ్ర ముస్లీం కళాశాల్లో అత్యంత వైభవంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుభాని మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపరచుకోవాలన్నారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మహమ్మదీయ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు అబ్దుల్ రెహ్మాన్ మాట్లాడుతూ విద్యార్థులను నవ సమాజ నిర్మాతలుగా తీర్చిదిద్దడంలో ఆంధ్ర ముస్లీం కళాశాల ఎల్లప్పుడు ముందు వరుసలో ఉంటుందన్నారు.డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షాహిన బేగం మాట్లాడుతూ సమాజంలో అత్యున్నత వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని అన్నారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శనీయులని చెప్పారు.కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షమీం బేగంతో పాటుగా ఇతర అధ్యాపకులను కళాశాల కార్యవర్గం ఘనంగా సత్కరించింది.కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు హాజీ లాల్ వజీర్ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్



గుంటూరు విద్య,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త : ప్రముఖవిద్యావేత్త,తత్వవేత్త,భారత రత్న సర్వేపల్లి రాధాకృష్ణన్ 136వ జయంతి సందర్భంగా ఎస్‌విఎస్‌ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.తొలుత సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు,విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయిని షేక్‌షాహీం మాట్లాడుతూ రాధాకృష్ణన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు.స్కూల్ అసిస్టెంట్ ఎస్ లలిత మాట్లాడుతూ విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు,తల్లిదండ్రులకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.స్కూల్ అసిస్టెంట్ పఠాన్ మాలిక మాట్లాడుతూ గురుబ్రహ్మ,గురు విష్ణు గురుదేవో మహేశ్వర: అని కొనియాడారు.స్కూల్ అసిస్టెంట్ షేక్ మస్తాన్ వలి,ఉపాధ్యాయులు ఎస్.లలిత,పఠాన్ మాలిక,చెరుకూరు వెంకటేశ్వరరావు,షేక్ మస్తాన్ వలి ,గేరా మోహనరావు,ఏసిహెచ్ వెంకట్రావు,బత్తుల సుందరావులను దుశ్శాలువాలు,జ్ఞాపికలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## ముంపు ప్రాంతాల్లో పెమ్మసాని విస్తృత పర్యటన



**గుంటూరు క్రైమ్,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త :** నీట మునిగిన పంటలను ప్రభుత్వ పరంగా అండగా నిలుస్తాం.భీమా,సబ్సిడీ,ప్రభుత్వ పథకాల ద్వారా ఆదుకుంటాం,అన్నవరం-అన్నవరపు లంక మధ్యన వంతెన నిర్మాణానికి గల సాధ్యాసాధ్యాలపై మా వంతు ప్రయత్నం చేస్తాం అని గ్రామీణాభివృద్ధి,కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు భరోసా ఇస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్,మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తో కలసి కొల్లిపర మండలంలోని అన్నవరపు లంక,కొత్తూరు లంక,తెనాలి మండలంలోని బుర్రిపాలెం,చక్రాయపాలెం,కొలకలూరు ఖాజీపేట,హాఫ్‌పేట గ్రామాల్లో శుక్రవారం విస్తృతంగా పర్యటించారు.అన్నవరపు లంక,అన్నవరం వరకు 2.5కిమీ మేర రిటైనింగ్ వాల్ నిర్మిస్తే లంక గ్రామాలు భద్రంగా ఉంటాయని రైతులు పెమ్మసాని దృష్టికి తీసుకొచ్చారు.నీటిలో ఉన్న మొక్కలు దెబ్బతింటాయని,ఇదే వరద కొనసాగితే తమ గ్రామం మునిగిపోయే ప్రమాదం ఉందని కొత్తూరు లంక వాసులు ఆవేదన వ్యక్తంచేశారు.దెబ్బతిన్న ఇళ్ళ పరిశీలనబుర్రిపాలెం గ్రామంలో వరద బాధితులకు పెమ్మసాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొద్దిరోజులుగా సుమారు రూ.10లక్షలు విలువచేసే నిత్యావసరాలు పంపిణీచేశారు.కాగా ప్రస్తుత పర్యటనలో బుర్రిపాలెం శివారు ప్రాంతాల్లో వరద కారణంగా ఇళ్ళు నీట మునిగాయని,ఆదుకోవాలని పెమ్మసాని ని స్థానిక మహిళలు కోరారు.స్పందించిన పెమ్మసాని స్థానిక నాయకులతో కలసి పెమ్మసాని దెబ్బతిన్న ఇళ్ళను పరిశీలించారు.ఆ ఇళ్ళ నిర్మాణాలకు అధికారులతో కలసి ప్రణాళిక రూపొందిస్తామని బాధితులకు హామీ ఇచ్చారు.కౌలు రైతులనూ ఆదుకుంటాం తెనాలి మండలంలోని ఖాజీపేట,కొలకలూరు,హాంపేట గ్రామాల్లో పెమ్మసాని పర్యటించారు.స్థానిక రైతులు పెమ్మసాని వద్ద తమ ఆవేదనను వ్యక్తం చేశారు.ఎక్కువమంది రైతులు కౌలుకు భూములు తీసుకొని సాగు చేసుకుంటున్నామని,తీవ్రంగా నష్టపోయాయని వివరించారు.కౌలు రైతులనూ ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని పెమ్మసాని హామీ ఇచ్చారు.దెబ్బతిన్న ఇళ్ళకు నష్టపరిహారం అందిస్తామన్నారు.శాశ్వత పరిష్కారానికి చర్యలు లంక గ్రామాల్లో పర్యటించిన అనంతరం ఆలపాటి రాజా,కలెక్టర్ నాగలక్ష్మీ తో కలసి పెమ్మసాని విలేకర్లతో మాట్లాడారు.ఈ ప్రాంత సమస్యలను కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీస్కెళ్ళామని తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకునేందుకు కేంద్రం సుముఖంగా ఉందని వెల్లడిం చారు. నష్టపోయిన రైతులకు భీమా అందేలా చూస్తామన్నారు.వరద ప్రభావంతో జరిగిన నష్టాన్ని నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటున్నామని,అధకార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని పెమ్మసాని వివరించారు.

## గాయపడ్డ ఉద్యోగిని పరామర్శించిన వర్సిటీ అధికారులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త :** వర్సిటీలో ఈనెల 4న ఇంజనీరింగ్ బాయ్స్ హాస్టల్లో గ్యాస్ లీకై దినసరి ఉద్యోగి నల్లబోతుల సాంబశివరావు గాయపడ్డారు.శుక్రవారం యూనివర్సిటీ ఇన్ చార్జి రిజిస్ట్రార ఆచార్య జి.సింహాచలం నంబూరులోని క్షతగాత్రుని ఇంటికి వెళ్ళి పరామర్శించారు.మెరుగైన వైద్యం కోసం యూనివర్సిటీ డాక్టర్ పర్యవేక్షణలో ఎన్నారై జనరల్ హాస్పటల్ లో చేర్పించి చికిత్స ఇప్పించాల్సిందిగా ఆదేశించారు.వైద్య ఖర్చులు యూనివర్సిటీ భరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.క్షతగాత్రుని కుటుంబానికి భరోసా ఇచ్చారు.ఈ సందర్భంలో దూరవిద్య కేంద్రం ఇన్‌చార్జ్ సంచాలకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు,సిడిసి ఇన్‌చార్జ్ డీన్ రవికుమార్,సోషల్ సైన్స్ డీన్ ఆచార్య త్రిమూర్తి రావు,ప్రొఫెసర్ దివ్యతేజ మూర్తి తదితర అధికారులు,దినసరి ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ గొట్టిముక్కల రాము,నాయకులు నేలపాటి రమేష్‌బాబు,బి.రత్తయ్య,ఎం. శాంతిశ్రీ,ప్రసాదు,శ్రీహరి ,ఢిల్లేశ్వరరావు,డాక్టర్ వెంకటరమణ,టిఎన్‌టియుసి నాయకులు కోడూరు కనకరాజు,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాదిత కుటుంబ సభ్యులు వైస్ చాన్సలర్ గంగాధరరావు,రెక్టార్ ఆచార్య కె.రత్నషీలా మణి,వికాస సెక్రటరీ కావూరి శ్రీనివాసరావు,రాధాకృష్ణలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆచార్య మధుబాబుకు యుడోక్సియా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త : యుడోక్సియా అమెరికా,భారత్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ సంస్థ ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల్లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఎకనామిక్స్ విభాగాధిపతి ఆచార్య కడిమి మధుబాబుకు స్థానం లభించింది.ఈ మేరకు యుడోక్సియా సంస్థ నుండి ప్రశంసా పత్రం ఆయనకు అందింది.యుడోక్సియా సంబంధిత రంగాలకు వారి అసాధారణమైన సహకారానికి అత్యుత్తమ వ్యక్తులను గుర్తిస్తుంది.తన లైఫ్‌టైమ్ ఫెలో మెంబర్‌షిప్ మరియు ఇంటర్నేషనల్ రాయల్ గోల్డెన్ అవార్డు ద్వారా,యుడోక్సియా వారి నైపుణ్యం ఉన్న రంగాల్లో గణనీయమైన ప్రభావం చూపినవారిని సత్కరిస్తుంది.ఈ సందర్భంగా ఆచార్య మధుబాబును వర్సిటీ అధ్యాపకులు,పరిశోధకులు,విద్యార్థులు అభినందించారు.

## వినాయక మట్టి ప్రతిమలు పంపిణీ




**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త :** వర్సిటీ వద్ద పర్యావరణ శాస్త్ర విభాగం ,సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ అండ్ ఎకలాజికల్ డెవలప్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచితంగా వినాయక మట్టి ప్రతిమలను పంపిణీచేశారు.ఈ ప్రతిమలను ముందుగా ఇన్‌చార్జీ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలంకు అందజేశారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక మట్టి ప్రతిమలను అందజేస్తున్నట్లు విభాగం నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ సందర్భంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.వీరయ్య,అధ్యాపకులు బ్రహ్మజీరావు,ఏవిఎస్ స్వామి,డాక్టర్ కె.శశిధర్ డాక్టర్ ఎం.వెంకట రమణలు అధ్యాపకులకు,ఉద్యోగులకు,విద్యార్థులకు ఈ ప్రతిమలను అందజేశారు.

## మట్టి గణపతినే పూజిద్దాం...పర్యావరణాన్ని కాపాడుదాం



గుంటూరు కల్చరల్,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త : ఈసారి వినాయక చవితి పండుగను పెద్దఖర్చు లేకుండా నిరాడంబరంగా జరుపుకుందామని తగ్గించుకున్న ఖర్చుని వరదబాధితుల సహాయార్థం పంపిద్దామని,మట్టి గణపతినే పూజిద్దామని పర్యావరణాన్ని కాపాడుదామని అవగాహనసంస్థ సభ్యులు ప్రతినబూనారు.సంస్థ కార్యాలయంలో వినాయిక చవితి పండుగను ఆహ్వానిస్తూ సంస్థ సభ్యులు పద్యాలు,పాటలు ,హాస్య,వ్యంగ్య కవితలతో అలరించారు.కార్యక్రమంలో యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్,విద్యావేత్త చంద్రయ్య, గాయనీ గాయకులు మొగిలి,రాజశేఖర్,సంస్థ సభ్యులు సాంబయ్య,గుప్త,అంకమ్మరావులు పాల్గొన్నారు.

## అవగాహన..లో ఉత్తమ ఉపాధ్యాయులు ముప్పాళ్ళ ప్రసాదరావు,పాములరెడ్డి లకు సత్కారం



గుంటూరు కల్చరల్,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త : అవగాహన సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.వేడుకల్లో సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు ఎన్.తిరుపతయ్య,విద్యావేత్త చంద్రయ్య,విశ్లేషకులు ఆర్.వి.సింగరయ్య,ఇంజనీర్ సదాశివమ్,రాజన్న మాస్టారులు ఉపాధ్యాయ దినోత్సవ ప్రాధాన్యతను గురించి మాట్లాడారు.ఈ సందర్భంగా విశ్రాంత ప్రిన్సిపాల్,సాహితీ వేత్త ముప్పాళ్ళ వి.ఎస్.ప్రసాదరావు,విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పాములరెడ్డిలను వారు చేసిన, చేస్తున్న సేవలను ప్రస్తుతిస్తూ సనామ్మానించారు.కార్యక్రమంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులైన ప్రసాదరావు,పాములరెడ్డి లు విద్యార్థుల తల్లిదండ్రుల ఆభిమానాన్ని చూరగొన్నారని వేలాది మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తయారు చేశారని,ప్రధానంగా విద్యార్థుల్లో ప్రశ్నించేతత్వాన్ని పెంపొందించారని ప్రశంసించారు.సత్కార గ్రహీతలు ప్రసాదరావు,పాములరెడ్డిలు మాట్లాడుతూ అవగాహన సంస్థ తమకుచేసిన సత్కారం తమబాధ్యతను మరింతపెంచిందని జీవిత చరమాంకం వరకు సమాజసేవ చేస్తూనే ఉంటా మన్నారు.

## నేత్రదానంపై అవగాహన శిబిరం

**నరసరావుపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త :** నేత్రదానంపై అవగాహన శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. డాక్టర్ సురేష్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ హేమశ్రీ, మురళీ, లక్ష్మికుమారి, రామకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు జరుగుతున్నాయన్నారు. నేత్రదానం చేయడం ద్వారా ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని తెలిపారు. మరణానంతరం కళ్ళు నశించిపోకూడదని మరో ఇరువురికి చూపును ఇవ్వవచ్చన్నారు. నేత్రదానం మరణానంతరం సైతం మనిషిని జీవించే విధంగా చేస్తుందన్నారు. మరణించిన ఆరు నుండి ఎనిమిది గంటల వ్యవధిలో నేత్రాలు స్వీకరిస్తారని తెలియజేశారు. నేత్రదానం పవిత్రమైన బాధ్యతగా పాటించాలన్నారు. దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వైద్య కళాశాలలు, ఐ బ్యాంక్‌లలో పూర్తి వివరాలకు సంప్రదించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## బాధితులకు బాసటగా స్కోప్ ఫౌండేషన్



గుంటూరు విద్య,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త : వర్ష బాధితులకు బాసటగా నిలిచిన స్కోప్ ఫౌండేషన్ సేవలు నిరంతరం ప్రశంసనీయమని పెదకాకాని టిడిపి మండల అధ్యక్షుడు వలివేటి మురళీకృష్ణ పేర్కొన్నారు.తుఫాను వల్ల నీటిమునిగిన పేద ప్రజలను పెదకాకాని లూథరన్ స్కూల్లో ఆశ్రయం కల్పించి ప్రభుత్వం,ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర పర్యవేక్షణలో వారికి అధికారుల ద్వారా సేవలు అందిస్తున్న ప్రభుత్వానికి ఎమ్మెల్యేకి అభినందనలు తెలిపారు.ఫౌండేషన్ డైరెక్టర్ డి.కొండలరావు ద్వారా 200మందికి అల్పాహారం అందించడమే కాకుండా నిరంతరం గోందులు ప్రజలు మరియు పేద ప్రజల మధ్యనిరంతరం సేవచేస్తున్న స్కోప్ సంస్థను అభినందించడం జరిగింది.డాక్టర్ కొండలరావు మాట్లాడుతూ పేదల మధ్య సేవ చేయడం నా బాధ్యత అన్నారు.అలా హారం దాతలు డాక్టర్ రెడ్డయ్య,దేవరపల్లి మానస,ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డాక్టర్ వెంకటరమణ,పొన్నూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి ఆత్మకూరు వెంకటేశ్వర్లు,క్రిస్టియన్ ఫోరం ఛైర్మన్ సాల్మన్‌రాజు,మురళీకృష్ణ,వెంకటేశ్వర్లు,అభిషేక్,పూర్ణచంద్రరావు, చంటి,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌కు పెమ్మసాని ఫౌండేషన్ రూ.కోటి విరాళం



గుంటూరు క్రైమ్,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త : వరద ప్రభావిత ప్రాంతాల్లో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న బాధితుల సహాయార్థం పెమ్మసాని ఫౌండేషన్ ముందుకు వచ్చింది.పెమ్మసాని ఫౌండేషన్ తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కి ం ్ రా . క ో టి చెక్కును గ్రామీణాభివృద్ధి,కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్,పెమ్మసాని రవిశంకర్ అందజేశారు.విజయవాడ కలెక్టరేట్‌లో రివ్యూ కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం ముఖ్యమంత్రి రిలీఫ్ పండ్ కింద కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమక్షంలో సీఎం చంద్రబాబునాయుడికి చెకును పెమ్మసాని అందజేశారు.

## రైతుల పరిస్థితి దయనీయంగ మారింది



తెనాలి, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త) : వరద కారణంగా కురిసిన భారీ వర్షాల వల్ల రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని, నీట మునిగిన పొలాలు చూస్తుంటే ఆవేదన కలుగుతుందని రైతులకు అన్ని విధాలుగా న్యాయం జరిగేలా తమ వంతుగా సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళతామని ఉభయ జిల్లాల జడ్పి ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అన్నారు. తెనాలి మండలంలోని కొలకలూరు, హాఫ్‌పేట, ఖాజీపేట గ్రామాల్లోని నీట మునిగిన పంట పొలాలను జడ్పి ఛైర్‌పర్సన్ క్రిస్టినా శుక్రవారం పరిశీలించారు. ఈ క్రమంలో రైతులు తమకు జరిగిన నష్టం గురించి జడ్పి ఛైర్‌పర్సన్‌కు వివరించారు. అదే విధంగా హాఫ్‌పేట గ్రామంలోని కాలనీల్లో విద్యుత్ సరఫరా లేకపోవడం, నిత్యావసరాలు లేకపోవడం వంటి పలు సమస్యలను ఆమె తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని, వారికి వీలైనంత వరకు ప్రభుత్వం ద్వారా న్యాయం జరిగే విషయంలో తమ వంతుగా కూడా కృషి చేస్తామన్నారు.

## భక్తిభావంతో వేడుకలు జరుపుకోవాలి



**దుర్గి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** భక్తిభావంతో వినాయక ఉత్సవాలు జరుపుకోవాలని కారంపూడి సి.ఐ పివి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఆయన దుర్గి పోలీస్‌స్టేషన్‌లో వినాయక ఉత్సవాల నిర్వహణపై విలేకర్లతో మాట్లాడుతూ ఉత్సవాలను రాజకీయం చేయవద్దని, ప్రశాంత వాతావరణంలోనే పండుగ జరుపుకోవాలన్నారు. వినాయక విగ్రహాల ఏర్పాటుకు విదు య్‌త్, రెవెన్యూ, అగ్నిమాపక పర్మిషన్లతో పాటు మైక్ పర్మిషన్ కూడా తప్పకుండా తీసుకోవాలన్నారు. సింగిల్‌విండో పద్దతిలో వినాయక విగ్రహాల పర్మిషన్ పొందాలన్నారు. దుర్గి మండలంలో ప్రస్తుతం 52 విగ్రహాల ఏర్పాటుకు ధరఖాస్తులు వచా ్చయన్నారు. పోలీసుల సూచనల మేరకు నిమజ్జనం జరుపుకోవాలని, అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వరద బాధితులకు అండగా తెలుగుదేశం ప్రభుత్వం : మద్దిరాల గంగాధర్



**పెదకూరపాడు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** వరద బాధితులకు అండగా తెలుగుదేశం ప్రభుత్వం నిలుస్తుందని టిడిపి పార్టీ బిసి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలు, వరదలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పనికిమాలిన వైకాపా నాయకులు కొంత మంది ఇంకా ప్రజలను మోసం చేయాలని ప్రయత్నించడం బాధాకరమన్నారు. వరదల కారణంగా చంద్రబాబునాయుడు ఇల్లు మునిగిపోయిందని, రాజధాని మునిగిపోయిందని సిగ్గు లేకుండా ప్రచారం చేస్తున్నారన్నారు. కేవలం రాజధాని అమరావతి మీద విషం వెళ్ళగక్కుతున్నారన్నారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ప్రభుత్వ అధికారులు ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రయత్నిస్తూ ఉంటే సాక్ష్యం లేని సాక్షి ఛానల్ లేనిపోని అపోహలు ప్రజల్లో కలిగిస్తుందని మద్దిరాల గంగాధర్ విమర్శించారు.

## జిల్లా అంధత్వ నివారణ సంస్ధ అధ్వర్యములో బాల బాలికలలకు కంటి పరీక్షలు



**యడ్లపాడు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధ్వర్యములో బాల బాలికలకు కంటి పరీక్షలు శుక్రవారం నిర్వహించటం జరిగిం దని పాఠశాల హెచ్‌ఎమ్ ఎ వెంకటా ద్రినాయుడు తెలిపారు. 39వ నేత్రదాన పక్షోత్సవాల నిర వ్యహణలో భాగంగా స్ధానిక ప్రాథమిక అరోగ్య కేంద్రం అఫ్తాల్మిక్ అధికారి పివిడి శివరామసుబ్బారావు పాఠశాలలోని 180 మంది బాల, బాలికలలకు కంటి పరీక్షలు నిర్వహించారు. నలుగురు విద్యార్దులకు ఉచిత కళ్లద్దాలు కొరకు సిఫార్సు చేయటం జరిగిందన్నారు. నేత్రదానం గురించి మరియు కంటి సంరక్షణకు తీసుకోవలసిన పౌష్టికాహారం పై తెలియజేసారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎమ్‌పియూపి(ఎఫ్) కె నాగమణి, షేక్ ఖాజావలి, ఎమ్ వెంకటేశ్వరరావు, కె రమాదేవి, అశా వర్కర్ సిహెచ్ లక్ష్మీ పాల్గొన్నారు.

## 8మంది పేకాట రాయుళ్ళు అరెస్టు



**యడ్లపాడు, సెప్టెంబర్ 6, ప్రభాతార్త :** మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ సమీపంలోని తిరుమల నూలుమిల్లు ఎదురుగా ఉన్న పొలాలల్లోఉన్న రేకుల షెడ్డులో కోతముక్క అడుతున్న వారిని అదుపులోకి తీసుకోవటం జరిగిందని ఎస్సై వి బాలకృష్ణ తెలిపారు. ముందస్తు సమాచారంతో సిబ్బందితో కలసి దాడులు నిర్వహించటం జరిగిందని, ఇందులో 8మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 14770రూపాయలు స్వాధీనం పర్చుకోవటం జరిగిందన్నారు. వీరందరిని విచారించి వారిపై కేసులు నమోదు చేయటం జరిగిందన్నారు. పేకాట అడటం వలన జీవితాలు పాడైపోతాయని, కావున వీటికి దూరంగా ఉండాలని, ఎక్కడైనా స్ధావరాలు ఏర్పాటుచేసుకొని అడుతున్న సమాచారం ఉంటే వారిని ఉపేక్షించేది లేదని తెలిపారు.

## కూరగాయల తోటలను పరిశీలించిన డిడిఎ



**యడ్లపాడు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొత్తపాలెం గ్రామానికి చెందిన రైతు కె వెంకటేశ్వరరావు ప్రకృతి వ్యవసాయంలో వినూత్నమైన మోడల్‌ను సాగుచేస్తున్న పంటలను జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె అమలకుమారి శుక్రవారం సందర్శించారు. ఎలాంటి రసాయన ఎరువులు ఉపయోగించకుండా అనేక రకాల కూరగాయలు, ఆకుకూరలు, తీగజా తి మరియు దుంపజాతి ఆరోగ్యవంతమైన కూరగాయలను పండిస్తున్నారు. ఆయన 365రోజులు భూమిని కప్పి ఉంచే పద్దతిని అనుసరిస్తూ నిరంతరం ఆదాయం పొందుతున్నారు. ఘన మరియు ద్రవ జీవామృతాలను ఉపయోగించి ప్రకృతి వ్యవసాయ పద్దతులను పాటిస్తూ నెలకు సగటున 25నుండి30వేల వరకు ఆదాయం పొందుతున్నట్లు తెలిపారు. గ్రామంలోని అన్ని ప్రకృతి వ్యవసాయ పంట పొలాలను డ్రాఫ్ బుకింగ్ చేయించాలని సూచించారు.

## చవితి వేడుకలకు సర్వం సిద్ధం..నేడు కొలువు దీరనున్న గణనాధులు



**యడ్లపాడు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** చవితి వేడుకలకు గణనాధుల విగ్రహాలు సిద్ధమవుతున్నాయి. గణేష్ విగ్రహాల ధరలు చుక్కలను తాకుతున్నాయని అంటున్నారు. గణేష్ ఉత్సవాల కోసం మండలంలో వినాయక విగ్రహాలు తయారీ ఉండి ఒక్క బోయపాలెం ప్రాంతములోనే. ఇంకా భారీ విగ్రహాలు కావాలన్నా పట్టణాలకు వెళ్లవలసి వస్తుంది. గత సంవత్సరం కంటే రేట్లు విపరీతంగా పెరగడంతో డబుల్ రేట్లు పలుకుతు న్నాయని అంటున్నారు. విగ్రహాల తయారీకి వాడే ముడిసరుకు ధరలు భారీగా పెరగడంతోనే ధరలు పెంచాల్సి వచ్చిందంటున్నారు విగ్రహాల తయా రీదారులు. అంతే రీతిలో నిర్వాహకులు విగ్రహాల కోసం చక్కర్లు కొడు తున్నా రు. ఎక్కడైనా తక్కువగా వస్తాయా అన్న రీతిలో తిరుగుతున్నారు. గణపతి నవరాత్రుల నండది గ్రామాలలో ప్రారంభం అయింది. ఇప్పటికే ఏర్పాటు చేయదలచిన ప్రాంతాలను గుర్తించి ఎవరికివారు అధునా తన పద్ధతిలో వర్షం వచ్చినా గణనాధుని తడవకుండా పాలిథిన్ షీటుతో కట్టుదిట్టమైనవిధంగా ఏర్పాటు చేస్తున్నారు. శనివారం గణపతి మహోత్సవాలకు సిద్దంగా ఇప్పటికే పలు గ్రామాలలో పందిర్లు పూర్తిచేసి వారికి కావలసిన సైజు అడుగులలో విగ్రహాలు కొనుగోలు కార్యక్రమం నిర్వహించుతున్నారు. వీరి నండడిని బట్టి ఆమ్మకందారులు విగ్రహాల ధరలు కూడా భారీగానే పలుకుతున్నారని కొనుగోలు దారులు. ఎంతున్నా తప్పనిసరిగా ఏర్పాటుకు సిద్ధపడుతూ కాబట్టి వారికితగిన విధంగా విగ్రహాలను ఎంచు కొని ఉద యం నుండి గ్రామాలకు తరలించుతున్నారు. రాత్రికి పూర్తిస్థాయిలో విగ్రహాల ఏర్పాటుచేసి శనివా రం పూజ కు వీరు సిద్ధంగా ఉండేవిధంగా పనులు నిర్వహిస్తున్నారు. అయితే విగ్రహాల ఏర్పాటుకు స్థానిక పోలీసు ఉన్నతాధికారుల అనుమతులు కావాలంటూ తెలపటంతో అనుమతులకోసం అర్జీలు అందజేస్తున్నారు.

## సమస్యాత్మక గ్రామంలో వినాయక ఉత్సవాల ఏర్పాటుకు పోలీసులు సన్నాహం



**దుర్గి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** దుర్గి మండలంలో అత్యంత ఫ్యాక్షన్ గ్రామమైన జంగమహేశ్వరపాడులో వినాయక ఉత్సవాల ఏర్పాటుకు పోలీసులు సన్నాహాలు చేస్తున్నారు. దుర్గి ఎస్సై సుధీర్‌కుమార్ తన సొంత ఖర్చులతో వినాయక విగ్రహాన్ని అందించి గ్రామంలో ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పండుగను ప్రశాంతంగా ఎటువంటి ఆవేశాలకు పోకుండా పండుగను జరుపుకోవాలని, వివాదాలకు పోయి కుటుంబాలను రోడ్డుపాలు చేసుకోవద్దన్నారు. అత్యుత్సాహంతో గొడవలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫ్యాక్షన్ గ్రామమైన జంగమహేశ్వరపాడులో ప్రశాంతంగా వినాయక ఉత్సవాలు జరుపుకునేందుకే తమవంతుగా విగ్రహాన్ని అందిస్తున్నామని, పోలీసుల సూచనల మేరకు వినాయక వేడుకలను జరుపుకోవాలని గ్రామస్తులను సూచించారు.

## శీర్షిక:నియోజకవర్గ ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు

**బాపట్ల, సెప్టెంబర్06, ప్రభాతవార్త:** నియోజకవర్గ ప్రముఖ నాయకులు ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని తెలిపారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, బాపట్ల ఎంపి తెన్నేటి కృష్ణ ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్దన రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గంటా అంజిబాబు, టిడిపి సీనియర్ నాయకులు ఇనగంటి గాంధీ, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు

## విద్యార్ధులతో మమతానుబంధం ఉండాలి

**చేబ్రోలు(పొన్నూరు), సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** విద్యార్ధులతో ఉపాధ్యాయులకు మమతానుబంధం ఉండాలని విజ్ఞాన్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్ విశ్వవిద్యాలయం, విజ్ఞాన్స్ జూనియర్ కళాశాలలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడారు. సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా వారి సామర్ధ్యాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపరచుకోవాలని సూచించారు అందుకోసమై యూనివర్సిటీలోని అధ్యాపకులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ కోసం ఆరు నెలల పాటు ఇండస్ట్రీలకు పంపే ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్ధులకు చదువుతోపాటు విలువలు కూడా నూర్పించాలన్నారు. ఏ రంగంలోనూ లేని, ఉపాధ్యాయులకు మాత్రమే ఉన్న అతి గొప్ప అవకాశం సాధ్యమైనంత మంది శిష్యులను పొందడమేనని చెప్పారు. మరో ముఖ్య అతిథి వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ సమాజంలోనే అత్యున్నత వృత్తి ఉపాధ్యాయ వృత్తేనని చెప్పారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడి నుంచి రాష్ట్రపతి వరకు ఆయన ఎదిగిన తీరు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నవారందరికీ ఆదర్శనీయమన్నారు. దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన క్రీడల్లో విజేతలుగా నిలిచిన ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్స్ రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, విజ్ఞాన్స్ విద్యాసంస్థల సమన్వయకర్త గుదిమెళ్ళ శ్రీకూర్మనాథ్, ప్రిన్సిపాల్ జె.మోహనరావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, యూనివర్సిటీ సిబ్బంది, విద్యార్ధులు పాల్గొన్నారు.

## విజయవాడ వరద బాధితులకు సిఎం చంద్రబాబు ఆపద్బాంధవునిగా నిలిచారు : నాగోతు శౌరయ్య

**నకరికల్లు, ఆగస్టు 6 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజయవాడ వరద బాధితులకు ఆపద్బాంధవునిగా నిలిచారని, వరదలు వచ్చిన మొదటి రోజు నుండి శుక్రవారం వరకు ఆయన ముఖ్యమంత్రిగా కాకుండా ప్రజా సేవకునిగా నిలిచారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇటువంటి సేవలను ప్రజలకు అందించలేదని ఇది ఒక చరిత్ర అన్నారు. రాష్ట్ర అధినేత అయినప్పటికీ ఒక సామాన్యునిలా ప్రజలతో మమేకమై వారికి ధైర్యాన్ని ఇస్తూ సహాయ కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారన్నారు. భారీ వర్షాలకు, వరదలకు విజయవాడలో అపారనష్టం జరిగిందన్నారు. ఐదు రోజులుగా నీళ్ళలోనే తిరుగుతూ ప్రజల కష్టాలను, కన్నీళ్ళను తుడుస్తూ వారికి ఆహారం, మంచినీరు అందించే కార్యక్రమాలను చేపట్టారన్నారు. కేంద్రం బృందం ఇప్పటికే సిఎం చంద్రబాబునాయుడు కోరిన మీదట వరద ప్రాంతాలలో పర్యటించడం జరిగిందన్నారు. కేంద్ర మంత్రులు సైతం చంద్రబాబు పడుతున్న కష్టాన్ని స్ఫూర్తిదాయ కమంటూ పత్రికాముఖంగా ప్రకటించి చేయూతను ఇచ్చేందుకు ముందుకు రావడం జరిగిందన్నారు. కనివిని ఎరుగని విధంగా జల ప్రళయంతో ప్రజలు పడుతున్న కష్టాలు, ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చేందుకు ప్రభుత్వం పెద్దఎత్తున చర్యలు తీసుకుంటుందన్నారు. ఇప్పటికే ఆయా డివిజన్‌లలో ప్రత్యేకంగా వందల సంఖ్యలో వాహనాలను వినియోగించి ఆహారం, బట్టలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అగ్నిమాపకశాఖ శకటాలు, ట్రాక్టర్లు, మినీ వ్యాన్‌లు, లారీలు, బస్సులలో బాధితులకు ఆహారం సరఫరా చేస్తున్న తీరు అద్భుతమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య తెలియజేశారు.

## ఇల్లు కోల్పోయిన కుటుంబానికి శివశక్తి ఫౌండేషన్ సాయం



**వినుకొండ, సెప్టెంబర్6, ప్రభాతవార్త:** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఇల్లు కోల్పోయిన మండలంలోని చాత్రగడ్డపాడు గ్రామం వడ్డెర కాలనీకి చెందిన బాధిత తమ్మిశెట్టి నాగరాజు కుటుంబానికి శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం, బట్టలు, వంట సామాగ్రితోపాటు ఆర్థిక సాయాన్ని తెదేపా నాయకులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు శుక్రవారం అందజేశారు. ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆదేశాల మేరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని ఆదుకోవడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఏఎం కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**నరసరావుపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త :** ఎంఏఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను శుక్రవారం నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రిన్సిపాల్ ప్రసాదరావు, డాక్టర్ ఎస్.రామారావు, జె.రవిశంకర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్ధి ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. విద్యార్ధులు ఎన్ని శిఖరాలైనా క్రమశిక్షణతో చేరుకోవచ్చన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా టెక్నాలజీపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం చదువు పూర్తి చేసుకున్న విద్యార్ధులకు డిగ్రీ పట్టాలను ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు అందజేశారు. తొలుత సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

## అవగాహన...లో మధర్ థెరిస్సా వర్ధంతి




**గుంటూరు కల చ్‌రల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** ప్రపంచశాంతికి, సేవకు ప్రతీకగా నిలిచిన మధర్ థెరిస్సా విశ్వమానవ సేవలో తరించిన గొప్ప దేవతగా పీడిత తాడిత ప్రజల అభిమానం పొందారని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ సభ్యులు నివాళులర్పించారు .కార్యక్రమంలో సీనియర్ ఇంజనీర్ ఎన్.సదాశివం మాట్లాడుతూ 1979లో నోబుల్ శాంతి బహుమతి అందుకున్న కోల్‌కత్తా కు చెందిన మధర్ థెరిస్సా వర్ధంతిని పురస్కరించుకొని ఆ రోజుని అంతర్జాతీయ దాతృత్వ దినోత్సవంగా ప్రకటించారన్నారు. క్రైస్తవ సన్యాసినిగా 1931మే 24న బారతదేశంలో అడుగిడిన మధర్ థెరిస్సా ను కలకత్తా లోని దరిద్ర నారాయణుల బాధలు కదిలించాయన్నారు. 1948లో కోల్‌కత్తా మురికివాడల్లోని కటిక దరి ద్రులకోసం సేవలు ప్రారంభించి ది మిషనరీస్ ఆఫ్ చారిటీని నెలకొల్పి ఆ తర్వాత దేశ విదేశాల్లో ఆ సంస్థ విస్తరించి విశ్వమానవ సేవలో తరించారన్నారు. అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ ఎవరి ఆదరణను నోచుకోని రోగులు, అనాధల్ని అక్కున చేర్చుకొని సేవలందించిన మధర్ థెరిస్సా ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న మాటలు ఆమెలోని దైవత్వాన్ని సాక్షాత్కరింప చేశాయన్నారు. ఆమె వర్ధంతిని ఇంటర్నేషనల్ డే ఆఫ్ చారిటీస్ గా ప్రకటించడం గొప్ప విషయమని ప్రతి ఒక్కరూ తోటి జనులు ఇక్కట్లలో ఉన్నప్పుడు సాయం అందించాలన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు జనార్ధనరావు, అనిల్, మల్లేశ్వరరావులు మధర్ థెరిస్సాకి నివాళులర్పించారు.

## దేశాన్ని బుల్‌డోజ్ చేసే చర్యలను ప్రతిఘటించాలి

**గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** ఎందరో స్వాతంత్ర సమరయోధుల రుధిరం చెమట, కన్నీళ్ళతో నిర్మించుకున్న భిన్నత్వంలో ఏకత్వంతో కూడిన బహుళత్వ భావనలతో కూడిన భారతదేశాన్ని బుల్‌డోజ్ చేసే చర్యలను ప్రతిఘటించాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది. దేశంలో ఎక్కడా, ఎవరిపైనా బుల్‌డోజర్ జస్టిస్ అమలు చేయరాదని, ఇలాంటి ఇళ్ళ కూల్చివేతలపై మార్గదర్శక సూత్రాలను రూపొందిస్తామన్న అత్యున్నత న్యాయస్థానం నిర్ణయాన్ని చట్టాల్ని స్వయంగా అతిక్రమిస్తున్న నిరంకుశ సర్కార్లు గౌరవించాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది. ఢిల్లీ నుంచి గల్లివరకు 2022, 2023సంవత్సరాల్లోనే 1.5లక్షలకు పైగా ఇళ్ళు ప్రభుత్వాల ఆదేశంతో నేలమట్టమయ్యాయని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.

## భారీ సంఖ్యలో మట్టి వినాయకుని ప్రతిమలు పంపిణీ



**నరసరావుపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త :** పట్టణంలోని 9వ వార్డు పరిధిలోని కోటప్పకొండ రోడ్డులో శుక్రవారం మట్టి వినాయకుని ప్రతిమలను గణపతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో వందల సంఖ్యలో భారీగా పంపిణీ చేశారు. కార్యక్రమానికి రిపోర్టర్ కిశోర్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ చదలవాడ ఆదిత్య హాజరై వినాయకుని ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆదిత్య మాట్లాడుతూ ఎకో ఫ్రెండ్లీతో మట్టి వినాయకుని ప్రతిమలతో పండుగ జరుపుకోవడం ఎంతో ఆరోగ్యమన్నారు. ప్లాస్టరాఫ్ ప్యారీస్ వంటి వాటితో చేసే విగ్రహాల వలన పర్యావరణానికి, మనుషుల ఆరోగ్యానికి ఎంతో నష్టం కలుగుతుందన్నారు. వినాయకుని చవితిని అందరూ ఆరోగ్యంగా, ఆనందంగా జరుపుకోవాలని డాక్టర్ చదలవాడ ఆదిత్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు వాసిరెడ్డి రవి, అల్లంశెట్టి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు తెదేపా నాయకులు సహాయం



**వినుకొండ, సెప్టెంబర్6, ప్రభాతవార్త:** సీఎం చంద్రబాబునాయుడు పిలుపు మేరకు ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు సూచనల మేరకు విజయవాడ వరద బాధితుల సహాయార్థం వినుకొండ తెదేపా నాయకులు ఆధ్వర్యంలో దుప్పట్లు, ఆహారం, వాటర్ బాటిళ్ళు పంపిణీ చేసేందుకు తరలించారు. తెదేపా నాయకులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. వరద బాధితులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మకె ్కన పిలుపునిచ్చారు.

## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం



**బాపట్ల, సెప్టెంబర్06, ప్రభాతవార్త:** నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటు ప్రజా సమస్యల పరిష్కారానికి అన్ని వెళ్ళల కృషి చేస్తానని ఎంపి తెన్నేటీ కృష్ణ ప్రసాద్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఎంపి కార్యాలయంలో ప్రజా సమస్యల పట్ల వినతి పత్రాలు స్వీకరించి ప్రజాదర్బార్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలో ప్రజలు సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సత్వరం పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజా సేవే ప్రధమ కర్తవ్యం అని ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుం టామన్నారు. పార్లమెంట్‌లో అన్ని నియోజకవర్గాల్లో ప్రణాళిక బద్దంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రభుత్వం నుండి నిధులను తీసుకురావడానికి సిద్దంగా ఉన్నామన్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని తెలిపారు.

## అమ్మ చేయూత చారిటబుల్ సంస్థ ఆధ్వర్యంలో భోజన ప్యాకెట్ల పంపిణీ



**సత్తెనపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** పట్టణంలోని రైల్వేస్టేషన్, తాలూకా సెంటర్, బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో అన్నార్తులకు శుక్రవారం అమ్మ చేయూత చారిటబుల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కోడిపల్లి రాజారావు 5వ వర్ధంతి సందర్భంగా దాత కోడిపల్లి పద్మ సహకారంతో భోజన ప్యాకెట్ల పంపిణీ జరిగింది. బిసి సంఘ నాయకులు చింకా అంకమ్మరావు మాట్లాడుతూ సమాజ సేవ ద్వారానే ఆత్మసంతృప్తి చెందవచ్చన్నారు. అన్నదానాన్ని వివిధ రకాల దానాలలో మహాదానం అంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కుమ్మరి దస్తగిరి, సభ్యులు చావల వెంకటేశ్వర్లు, తొర్లికొండ శివ, ఎన్‌ఎస్పీ కెనాల్ ఇన్‌స్పెక్టర్ షేక్.అబ్దుల్ హై, పిక్కిలి శివ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులను ఆదుకోవడం మానవ ధర్మం



**పొన్నూరు, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, వరదలకు సర్వం కోల్పోయిన బాధితులను ఆదుకోవడం మానవ ధర్మమని జీఎస్ఎం హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండర్ గట్టుపల్లి సుబ్రహ్మణ్యం అన్నారు. బుడమేరు వరదతో నిరాశ్రయులైన విజయవాడ సింగ్‌నగర్‌కు చెందిన ముంపు బాధితులు వెయ్యి మందికి సరిపడా ఫ్రూట్స్, బ్రెడ్లు, వాటర్ నిత్యావసరాలను పంపిణీ చేసేందుకు చేబ్రోలు నుంచి విజయవాడకు తరలించారు. మావన సేవే మాధవ సేవ అనే నినాదంతో హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ పనిచేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ వారి వారి పరిధిలో స్పందించి సహాయ సహకారాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి రవిశంకర్, కూచిపూడి రాజశేఖర్, కారుమూరి రాజేంద్ర, పొన్నెకంటి రమేష్, ఆలపాటి రామయ్య, గట్టుపల్లి సుబ్బారావు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి పిఎంపి అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



**నకరికల్లు, ఆగస్టు 6 ప్రభాతవార్త :** విజయవాడ 44వ డివిజన్‌లో వరద బాధితులకు భోజనం, మంచినీటి ప్యాకెట్లను శుక్రవారం ఏపి మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆర్ఎంపి అండ్ పిఎంపి డివిజన్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి నాయకులు షేక్.సైదా, సరికొండ అంజం రాజు, ఆరేటి నాగేశ్వరరావు, వీరాంజనేయులు, ఎస్.రాజు, సాయిరాజు, ఆవుల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ఓ హనుమకుమార్ వీరి వాహనానికి జెండా ఊపి ప్రారంభించారు. సేవా కార్యక్రమాల్లో వెయ్యి మందికి పైగా ఆహారం, మంచినీరు అందించిన నాయకులను చింతలపూడి ఎమ్మెల్యే ఎస్.రోషన్‌కుమార్ అభినందించారు. నబి అబ్దుల్లా ఛారిటబుల్ సొసైటీ, ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో...నబి అబ్దుల్లా ఛారిటబుల్ సొసైటీ, ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో విజయవాడ భవానీపురం ప్రాంతంలో వరద బాధితులకు శుక్రవారం పులిహోర, మినరల్ వాటర్ బాటిల్స్‌ను నబి అబ్దుల్లా సహకారంతో పంపిణీ చేశారు. గుంటూరు న్యాయవాది ఒలేటి శివకుమారి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వలపర్ల బాబు, టి.వి.రావు, గుండాల పిచ్చిబాబు ఈ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో...సిపిఐ ఆధ్వర్యంలో రూ.80వేలను వరద బాధితుల కోసం సేకరించి విరాళాన్ని పంపినట్లు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు తెలియజేశారు. విజయవాడ వరద బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందన్నారు. పల్నాడు జిల్లా నుండి అందరూ సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పలపాటి రంగయ్య, ఎస్.కె.చిన్న జాన్‌సైదా, వెంకటేశ్వర్లు, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ఛార్లెస్ పాఠశాలలో పౌష్టికాహార విలువలపై అవగాహన సదస్సు



**చిలకలూరిపేట, సెప్టెంబర్6, ప్రభాతవార్త:** చిలకలూరిపేట ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని సెయింట్ ఛార్లెస్ ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్‌నందు శుక్రవారం జాతీయ న్యూట్రీషన్ వారం సందర్భంగా పోషకాహర అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఇన్నర్‌వీల్ క్లబ్ మాజీ అధ్యక్షురాలు, కొమ్మినేని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సీనియర్ డైటీషియన్ మారెళ్ల ఇందిర ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్దిని, విద్యార్దులకు పోషకాహారం, వాటి విలువల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజని, పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ సుందరీ, పుష్ప, రోజ్‌మేరి, ఉపాధ్యాయులు షేక్ జాఫర్, అంజయ్య, సుబ్బారావు, దుర్గా ప్రసాద్, హిమబిందు, ఆరుణ, కళావతి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణానికి హని కలుగకుండా పట్టణంలోని రజక కాలనీలో ఉన్న మున్సిపల్ పాఠశాలలో 150మంది విద్యార్దులకు, ఆ ప్రాంత ప్రజలకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజని, కార్యదర్శి జయలక్ష్మి, డైరక్టర్లు మారెళ్ల ఇందిర, నగరాజకుమారి, అనంతలక్ష్మి, పి రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అదిత్య బ్రాహ్మణ సేవాసమితి ఆవిర్భావ దినోత్సవం




**చిలకలూరిపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** ప ట్ట ణ ం ల ో ని నరసరావుపేట రోడ్‌లో ఉన్న షిరిడిసాయి మందిరంలో శుక్రవారం ఆదిత్య బ్రాహ్మణసమితి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అర్చకులను, పురోహితులను ఘనంగా సత్కరించారు. విద్యార్దులకు ఉపకార వేతనాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు ఏకా మారుతీ రామశర్మ, పోలూరి రామచంద్రమౌళి, చల్లా విజయ్‌కుమార్, కోపల్లె తులసీరామ్, వినుకొండ బిఈడి కళాశాల డైరక్టర్ గాలి శ్రీనివాసరావు, అబ్బరాజు తిమ్మరుసు, శనగల హనుమత్‌శాస్త్రి, రాళ్లపల్లి సాయిరాం, అనిరుద్ధ, వారణాసి శరత్‌కుమార్, నాగమల్లేశ్వరరావు, శేషగిరి, సుబ్బారావు, ప్రసాద్, భక్తరాజు రాము, నరేంద్ర శర్మ, ప్రసాదు, పవన్ తదితరులు పాల్గొన్నారు.































## వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కమిటి ఏర్పాటు



మాచర్ల, సెప్టెంబరు 6 ప్రభాతవార్తః పట్టణంలో శుక్రవారం వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కమిటి ఎన్నిక జరిగింది. కమిటి చైర్మన్‌గా కొమెర అనంతరాములు, వైస్ చైర్మన్‌గా ఒర్సు శంకరరావు, ప్రధాన కార్యదర్శిగా చల్లా పిచ్చయ్య, కోశాధికారిగా బత్తుల మల్లికార్జునరావు, ప్రధాన కార్యదర్శిగా ఒర్సు క్రాంతికుమార్, గౌరవ సలహాదారులుగా కొమెర దుర్గారావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుంజ కృష్ణ, సహాయ కార్యదర్శిగా కొమెర శ్రీనులను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటిని దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు.

## సత్తెనపల్లి ప్రభుత్వ హాస్పటల్‌లో ద్విచక్ర వాహనాలు చోరీలు



సత్తెనపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త : సత్తెనపల్లి ప్రభుత్వ హాస్పటల్‌లో ద్విచక్ర వాహనాలు దొంగతనాలకు గురవుతున్నా యి. ద్విచక్ర వాహనం పోయి నాలుగు రోజులైనా పట్టించుకోని యాజమాన్యం. ప్రతి నిత్యం రోగులతో రద్దీగా ఉండే ఏరి యా ఆసుపత్రిలో కేవలం సెక్యూరిటీ లోపం వల్లే ద్విచక్ర వాహనాలు చోరీ జరుగుతున్నాయని బాధితులు వాపోతున్నారు. సిసి కెమేరా ఎదురుగా బైక్ పెట్టినా బైక్ మిస్ అయ్యిందని, సెక్యూరిటీ గార్డును నియమించాలని పలువురు కోరుతున్నారు. ఏరియా హాస్పటల్ యాజమాన్యం సెక్యూరిటీపై దృష్టిపెట్టకపోవడం వలనే తరచూ ద్విచక్ర వాహనాలు చోరీలకు గురవుతున్నాయన్నారు. ఇప్పటికైనా హా స్పటల్ యాజమాన్యం స్పందించి సెక్యూరిటీని మరింతగా పెంచడంతో పాటు సిసి కెమేరాలను ఏర్పాటు చేయాలని పలువురు బాధితులు కోరుతున్నారు

## వరద ప్రభావిత ప్రాంత ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుంది



**మాచర్ల, సెప్టెంబరు 6 ప్రభాతవార్తః** వరద ప్రభావిత ప్రాంత ప్రజ లకు ప్రభుత్వం అండగా ఉంటుందని మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. చిట్టనగర్ 46వ డివిజన్‌లో పర్యటిం చిన ఆయన ఆ ప్రాంత ప్రజలకు తా గునీరు, ఆహారం, బిస్కెట్లు అంద జేశారు. ప్రజలు అధైర్య పడాల్సి న పని లేదని, ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. వరద ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని అధికారులు అంచనావేసి సహాయ సహకారాలు అందజేస్తారని భరోసానిచ్చారు.

## వినాయక మండపాలకు విద్యుత్ శాఖ అనుమతి తప్పనిసరి



**మాచర్ల, సెప్టెంబరు 6 ప్రభాతవార్తః** వినాయక చవితి ఉత్స వాల సందర్భంగా ఏర్పాటు చేసే మండపాల నిర్వాహకులు విద్యుత్ శాఖ అనుమతి తీసుకోవాలని మాచర్ల అర్బన్ సీఐ ప్రభాకరరావు తెలిపారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉత్స వాలు నిర్వహించే ప్రాంతంలో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. అందుకు సంబంధిత అధికారుల నుంచి అనుమతి తప్పనిసరిగా పొందాలన్నారు.

## చంద్రవంక వాగును పరిశీలించిన కలెక్టర్ అరుణ్‌బాబు



**మాచర్ల, సెప్టెంబరు 6 ప్రభాతవార్తః** ఇటీవల కురిసిన వర్షాల దృష్ట్యా మాచర్ల పట్టణం జమ్మలమడక వెళ్లే రహదారిలోని చంద్రవంక వాగును జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు శుక్రవారం పరిశీలించారు. చంద్రవంక వాగు ఎక్కడ ప్రారంభమై ఎక్కడ ఆగుపోతుందని అనే దానిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. సత్వరమే చంద్రవంక వాగులోని గుర్రపు డెక్కలను, చెత్తను తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. మరలా వరద వచ్చినా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. వాగుకు ఇరువైపులా ఆక్రమణ తొలగించాలని, వర్షాల నేపథ్యంలో అధికారుల ందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం రామాలయ వీధిలోని సచివాలయాలను సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. సచివాలయ సిబ్బంది డ్రెస్‌కోడ్‌ను విధిగా పాటించాలని ఆదేశించారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ప్రముఖ పర్యాటక కేంద్రమైన ఎత్తిపోతల జలపాతాన్ని వీక్షించారు. ఆయన వెంట ఆర్డీవో రమాకాంత్‌రెడ్డి, తహసీల్దార్ జియాఉల్‌హక్, సిబ్బంది ఉన్నారు.

## మన సంస్కృతి సంప్రదాయాలోని శాస్త్రీయతను నేటి తరానికి అందిద్దాం



**రెంటచింతల, సెప్టెంబరు 6 ప్రభాతవార్తః** మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే పూజిదాం.. మన సంస్కృతి సంప్రదాయాల్లోని శాస్త్రీయతను నేటి తరానికి అందించడం మన బాధ్యతని టీడీపీ మండల అధ్యక్షుడు అబ్బిరెడ్డి అన్నారు. రెంటచింతలలో శుక్రవారం రాత్రి ఫ్రెండ్స్ ఇన్ నీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యాన గణపతి ప్రతిమలను ఉచితం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అబ్బిరెడ్డి మాట్లాడుతూ వినాయక చవితిని పురస్కరించుకొని మనమంతా మట్టి వినాయక విగ్రహాలను పూజించుకోవడం శ్రేయస్కరమని, అందులో భాగంగా ఏడో సంవత్స రం సహస్ర మట్టి గణపతి ప్రతిమలను ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా మాజీ మండల ఉపాధ్యక్షుడు గొంటు సుమంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్స రం మట్టి గణపతి విగ్రహాలు తయారు చేసి గ్రామంలో ఉచితంగా పంపిణీ చేస్తున్నారన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రకృతి వైపరీత్యాలను అరికట్టడానికి కృషి చేయాలని అందులో భాగంగా మట్టి గణపతి విగ్రహాలను పూజించి వాటిని నదులలో నిమజ్జనం చేయడం వల్ల జలకాలుష్యం ఏర్పడకుండా జలజీవుల మనుగడ మరింత పెరుగుతుందని తెలిపారు. కానీ నేటి సమాజంలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ రసాయన రంగులు అద్దిన గణపతి విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల జల కాలుష్యం ఏర్పడడంతో జలచరాల జీవనం ప్రశ్నారకమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒకనకరూ బాధ్యతగా మట్టి గణపతి విగ్రహాలను పూజించి భవిష్యత్ తరాలకు వాటి ఉపయోగాలను హిందూ సంస్కృతి సంప్రదాయాలను అందులో ఉన్న శాస్త్రీయతను నేటి తరానిక తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేసన్ అధ్యక్షుడు పేరం చెన్నారెడ్డి, టౌన్ అధ్యక్షుడఉ ఎం రాజారెడ్డి, బోడపాటి రామకృష్ణ, గుండా జనార్ధన, వెంకటరెడ్డి, ముక్తేశ్వరరావు తదితరులు వెయ్యి విగ్రహాలను పంపిణీ చేశారు.

## డిసెంబర్ 17న విజ్ఞాన్‌లో అంతర్జాతీయ సదస్సు




**చేబ్రోలు(పొన్నూరు), సెప్టెంబరు 6,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో డిసెంబర్ 17నుంచి రెండు రోజులపాటు అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంతర్జాతీయ సదస్సుకు సంబంధించిన బ్రౌచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ మాట్లాడుతూ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ పుడ్ టెక్నాలజీ విభాగంలోని డిపార్టుమెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ అండ్ హార్టికల్చరల్ సైన్సెస్, అపారి (ఆసియా–పసిఫిక్ అసోసియేషన్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్స్), యూరోపియన్ ప్లాంట్ హెల్త్ రీసెర్చ్ అండ్ కోఆర్డినేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ప్లాంట్ హెల్త్ ఇన్ ఆసియా రీసెర్చ ప్రయారిటీస్ అండ్ పార్ట్‌నర్‌షిప్స్ అనే అంశంపై సదస్సును నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అపారి ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ డాక్టర్ రవి ఖేతర్‌పాల్, ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జాక్వెలైన్ డీఆరోస్ హుగేస్, ఐసిఆర్ఏఎఫ్ వరల్డ్ ఆగ్రోఫారెస్ట్రీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రవిప్రభు, ఆంగ్రూ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మీదేవి, డాక్టర్ వైఎస్ఆర్‌హెచ్‌యూ వైస్ చాన్సలర్ డాక్టర్ కె.గోపాల్, పీపీఏఐ ప్రెసిడెంట్ డాక్టర్ బీ.శరత్‌బాబులు విచ్చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, పరిశోధన విద్యార్థులు పాల్గొన్నారు.

## కరాటేలో సత్తెనపల్లి విద్యార్థుల ప్రతిభ



సత్తెనపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త : ప్రకాశం జిల్లా ఒంగోలులోని మహాలక్ష్మి ఫంక్షన్ హాలులో సెప్టెంబర్ 1న కరాటే ఇంటరేట్ ఛాంపియన్షిప్ జరిగింది. ఈ టోర్నమెంట్‌లో సత్తెనపల్లికి చెందిన షీకో కాయ్ షిటోరియో" కరాటే స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు 13 మంది విజయ ఢంకా మోగించారు. ఒంగోలులో జరిగిన ఇంటరేట్ కరాటే ఛాంపియన్‌షిప్ కటా విభాగంలో టి.నిఖిత (గోల్డ్ మెడల్), బి.అక్షయరెడ్డి (గోల్డ్‌మెడల్), ఎస్.శరణ్య (సిల్వర్ మెడల్), యన్.ఎస్.జాహ్నవి (సిల్వర్ మెడల్), పి.పూజిత (సిల్వర్ మెడల్) సాధించినట్లు తెలిపారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులను కోచ్ అభినందించారు.

## గురువులను మరువరాదు లయన్స్
### జిల్లా గవర్నర్ మేళం కృపానందం




**పొన్నూరు, సెప్టెంబరు 6,ప్రభాతవార్త:** గురువులను మరువకూడదనే ఉద్దేశంతోనే లయన్స్‌క్లబ్‌ల ఆధ్వ ర్యం లో ప్రతి ఏటా ఉపాధ్యాయ దినో త్స వాన్ని ఘనంగా నిర్వహిస్తునట్లు లయన్స్ జిల్లా గవర్నర్ మేళం కృపానందం అన్నారు. స్థానిక లయన్స్‌పాలీ సర్వీస్ సెంటర్‌లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఎంతో మందికి విద్యాబుద్ధులు నేరి ్పంచి ఉన్నతులుగా ఎదిగేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఏ విద్యకైనా గురువు ముఖ్యమన్నారు. ఏ విద్యనైనా గురువు వద్ద నేర్చుకుంటేనే పరిపూర్ణమవుతుందన్నారు. ఉపాధ్యాయుడి నుంచి రాష్ట్రపతి వరకు ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అందరికి అనుసరణీయులు, ఆచంణీయులన్నారు. లయన్స్‌క్లబ్ ఉపాధ్యాయ వృత్తిలో సీనియర్‌లుగా ఉన్న సుమారు పది మందిని ఘనంగా సత్కరించారు. జోన్ ఛైర్మన్ కోట శ్రీనివాసరావు, లయన్స్‌క్లబ్ అధ్యక్షురాలు కొమ్మూరు దుర్గారాణి,బి ఎల్ఎన్ రెడ్డి, సూరా రామారావు, కొల్లేరు శ్రీనివాసరావు, జాలాది యానాదిరావు తదితరులున్నారు.

## విజయవాడలో ముమ్మరంగా సహాయ కార్యక్రమాలు



**నరసరావుపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త :** విజయవాడలో వరద బాధితులకు ప్రభుత్వం ముమ్మరంగా సేవా కార్యక్రమాలను అందిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శుక్రవారం విజయవాడలోని వరద ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు సేవా కార్యక్రమాలను ఆయన నిర్వహించారు. ఆయన వెంట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందు చూపు, అనుభవం ప్రాణనష్టాన్ని అరికట్టిందన్నారు. సితార సర్కిల్, కబేళా సెంటర్, వెంకట్రావు ఫ్లై ఓవర్ ప్రాంతాలలో ట్రాక్టర్‌లో ప్రయాణించి బాధితులకు ఆహారం, మంచినీరు అందించడం జరిగిందన్నారు. మోకాళ్ళ లోతు నీరు ఆ ప్రాంతాలలో నిలిచి ఉందన్నారు. కాలనీవాసులు తినేందుకు ఆహార పదార్థాలు లేకపోవడంతో తాము వెళ్ళేవరకు వారు ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా చిన్నారులు, మహిళలకు తాము ఆహారం అందించడంతో వారు కృతజ్ఞతలు తెలపడం జరిగిందన్నారు. నీరు అధికంగా ఉన్న మరికొన్ని ప్రాంతాలను గుర్తించి ప్రభుత్వం డ్రోన్లు, హెలికాప్టర్ల ద్వారా ఆహారం పంపిస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు వివరించారు.

## గుండ్లకమ్మ వాగు పరిశీలించిన రూరల్ సీఐ....



**వినుకొండ, సెప్టెంబర్6, ప్రభాతవార్త:** వినాయక చవితి ఉత్స వాల నేపథ్యంలో విగ్రహాలను నిమజ్జనం చేసే నూజెండ్ల మండలంలోని గుడ్లకమ్మవాగును రూరల్ సీఐ ప్రభాకర్ సిబ్బందితో కలసి శుక్రవారం పరిశీలించారు. వాగు వద్ద బారిగేట్లు ఏర్పాటు చేసి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో ఐనవోలు ఎస్ఐ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు పంట పోలాల నష్టపరిహారం వేగవంతంగా అంచనా వేయాలి



పిట్లవానిపాలెం, సెప్టెంబర్ 6,ప్ర భాతవార్త: నియోజకవర్గ పరిధిలో వ రద ముంపుతో మునిగిన పంట పో లాలకు క్షేత్రస్థాయిలో సిబ్బంది నష్ట పరిహారాన్ని వేగవం తంగా అంచనా వేయాలని మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు సొపాటి గ్లోరి ఎనియేట్ అన్నారు. శుక్రవారం పిట్టల వాని పాలెంలో వరద ముంపుకు గురైన పంట భూములను ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన రైతు లందరికీ పార్టీలకు అతీతంగా నష్టపరిహారం అందేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. టిడిపి ప్రభుత్వం రైతుల పక్షపాతిగా వ్యవహరిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ బ్రహ్మయ్య, విఆర్‌వో బుచమ్మ, కార్యదర్శి రబ్బాని, సర్వేయర్ సురేష్, ఎంపిటిసి చెన్నుబోయిన గంగయ్య, గ్రామ సర్పంచ్ శివకుమారి టిడిపి నాయకులు కడియాల ప్రసాద్, జయేంద్ర, వాసు, బుడ్డా నాగరాజు పాల్గొన్నారు.

## స్కూల్ కాంప్లెక్స్‌లను రీ ఆర్గనైజేషన్ చేసి ఉన్నత పాఠశాలలో కొనసాగించాలి



బాపట్ల, సెప్టెంబర్ 6,ప్రభా తవార్త: స్కూల్ కాంప్లెక్స్ లన్నిటిని రీ ఆర్గనైజేషన్ చేసి ఉన్నత పాఠశాలలో మాత్రమే కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ ఆర్‌జెడి బి లింగేశ్వర రెడ్డి అన్నార. శుక్రవారం జిల్లాలో వివిధ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు అందజేసే ఆహార నాణ్యతను జిల్లా విద్యాశాఖ అధికారులతో తనిఖీ చేసి విద్యార్థులతో కలసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో 90శాతం విద్యార్థులు మధ్యాహ్నం భోజనం పథకం ద్వారా పాఠశాలలోనే ఆహారం తీసుకునే విధంగా ప్రధానోపాధ్యా యులు చర్యలు తీసుకోవాలన్నారు. టిఎంఎఫ్‌కు సంబంధించి ఇన్స్‌పెక్షన్ ఫామ్‌ను ప్రధానోపాధ్యాయులంతా మధ్యాహ్నం 2గంటలలోపు అప్‌లోడ్ చేయాలని సూచించారు. మండల విద్యాశాక అధికారులు క్రమం తప్పకుండా ప్రతి పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యల పట్ల స్పందించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో మెను తప్పనిసరిగా పాఠించాలని విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత లోపిస్తే కఠినంగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె నారాయణ రావు, వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు ఈ పంటలో నమోదు చేసుకోవాలి



**పొన్నూరు, సెప్టెంబరు 6,ప్రభాతవార్త:** ప్రతి రైతు తాను సాగుచేసిన పంటను ఈ పంటలో నమోదు చేసుకోవాలని, ఈకెవైసీ కూడా పూర్తి చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి నున్న వెంకటేశ్వర్లు సూచించారు. ఇటీవల భారీ వర్షాలకు మండలంలో నష్టపోయిన వరి పొలాలను శుక్రవారం ఆయన సందర్శించి పలు సూచనలు చేశారు. మండల పరిధిలోని వెల్లలూరు, మునిపల్లె, బ్రాహ్మణకోడూరు, జూపూడి, దొప్పలపూడి, మన్నవ గ్రామాల్లో ఆయన నీట మునిగిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలాల్లో ఉన్న నీటిని బయటక పంపి ఒక ఎకరానికి బూస్టర్ డోస్‌గా 30కిలోల యూరియా, 10కిలోల పొటాషియం చల్లుకోవాలని తెలిపారు. ఒక ఎకరానికి కార్బన్డిజం, మ్యాంగోజబ్ కలిగి ఉన్న శిలీంధ్ర నాశిని మందును 400గ్రాముల ఫార్ములేషన్ నెంబర్4తో కలిపి 200లీటర్ల నీటిలో కలిపి పైరుపైన పిచికారి చేయాలని సూచించారు. చాలాచోట్ల మురుగు కాలువలు పూర్తిగా పాడైపోయినందు వల్ల నీరు ముందుకు వెళ్ళక పొలాల్లో నీరు కాలువ ద్వారా పోలేదన్నారు. మురునీటి వ్యవస్థను సరిచేసుకోవాల్సి అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ వి.రామకోటేశ్వరి, మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 9న జాబ్ మేళా

**నరసరావుపేట టౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త :** డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ వారి ఆధ్వర్యంలో ఏపి నైపుణ్యాభివృద్ధి సంస్థ ఈ నెల 9న జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సంజీవరావు శుక్రవారం తెలిపారు. ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్, సీడాప్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశాల మేరకు లింగంగుంట్ల ట్రైనింగ్ సెంటర్ నందు జాబ్ డ్రైవ్ జరుగుతుందన్నారు. రిలయన్స్ రిటైల్, టాటా క్యాపిటల్, పేటిఎం, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తదితర సంస్థలు ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయన్నారు. 10వ తరగతి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బిటెక్, ఫార్మసీ నిరుద్యోగ యువతీ యువకులు ఈ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

7-9Pg5.qxd:7-9Pg5.qxd 01/01/01 8:47 AM Page 1



# భారత్-సింగపూర్ బంధం మరింత బలోపేతం

## ద్వైపాక్షిక సంబంధాలను ఉన్నతీకరించుకున్న భారత్



**సింగపూర్, సెప్టెంబరు 6:** భారత్-సింగపూర్ బంధం మరింత బలపడనుంది. ద్వైపాక్షిక సంబంధాలను ఇరు దేశాలు తాజాగా 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి ఉన్నతీకరించుకున్నాయి. సెమీకండక్టర్లు, డిజిటల్ సాంకేతికతలు, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్య సేవల రంగాలకు సంబంధించి నాలుగు కీలక అవగాహన ఒప్పందాలను (ఎంఒయులు) కూడా కుదుర్చుకున్నాయి. సింగపూర్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటనవేళ గురువారం ఈ కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్, ఆ దేశాధ్యక్షుడు ధర్మన్ షణ్ముగరత్నంలతో మోడీ విడివిడిగా భేటీ అయ్యారు. పలు రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత పెంపొందించుకోవడంపై వారితో విస్తృతంగా చర్చలు జరిపారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత్ శాశ్వత సభ్యత్వానికి సింగపూర్ మద్దతు ప్రకటించింది.

**అభివృద్ధి చెందుతున్న దేశాలకు స్ఫూర్తి:** ప్రగతి పథంలో సింగపూర్ ప్రస్థానాన్ని లారెన్స్ వాంగ్‌తో సమావేశంలో మోడీ కొనియాడారు. అభివృద్ధి చెందుతున్న ప్రతి దేశానికీ సింగపూర్ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశీయంగా అనేక సొంత సింగపూర్‌లను తయారు చేసుకోవాలని భారత్ కోరుకుంటున్నట్లు చెప్పారు. ఆ దిశగా సింగపూర్‌తో కలిసి పనిచేస్తుండటం సంతోషాన్నిస్తోందన్నారు. అనుసంధానత, డిజిటలైజేషన్, ఔషధాలు- ఆరోగ్య సేవలు, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్, రక్షణ, భద్రత, విద్య, కృత్రిమ మేధ (ఎఐ), ఫిన్‌టెక్, శాస్త్ర సాంకేతికత తదితర రంగాల్లో ద్వైపాక్షిక సహకార స్థాయిలను మోడీ, వాంగ్ సమీక్షించారు. సింగపూర్‌ను ఢిల్లీకి కీలక భాగస్వామిగా ప్రధాని అభివర్ణించారు. భారత్‌లో ఆ దేశ పెట్టుబడులు 16వేలకోట్ల డాలర్ల వరకు ఉన్నట్లు గుర్తు చేశారు. ఇరు దేశాల మధ్య పెట్టుబడులు ప్రవాహం మరింత పెరగాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు.

**భారత్‌లో పెట్టుబడులకు అపార అవకాశాలు:** సింగపూర్‌లోని పలు ప్రముఖ కంపెనీల సిఇఒలు, పలువురు వ్యాపారవేత్తలతో రౌండ్‌టేబుల్ సమావేశంలో మోడీ పాల్గొన్నారు. భారత్‌లో విమానయానం, ఇంధనం, మౌలిక వసతులు, నైపుణ్యాభివృద్ధి తదితర రంగాల్లో పెట్టుబడులకు అపార అవకాశాలు ఉన్నాయని వారితో అన్నారు. వాటిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. విమానయాన రంగంలో దేశీయంగా ట్రాఫిక్ రద్దీ పెరుగుతోందని.. భవిష్యత్ అవసరాలను తీర్చేందుకు భారత్‌కు 100కుపైగా కొత్త విమానాశ్రయాలు, మరిన్ని విమానయాన సంస్థలు అవసరమని తెలిపారు. వచ్చే కొన్నేళ్లలో భారత్‌లో రూ.5లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు పెడతామని సింగపూర్ కంపెనీలు తాజాగా హామీ ఇవ్వడం విశేషం.

**తిరువళ్లువర్ సాంస్కృతిక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తాం**

సింగపూర్‌తో సాంస్కృతిక సంబంధాలను పెంపొందించుకోవడం కోసం ఆ దేశంలో తిరువళ్లువర్ సాంస్కృతిక కేంద్రాన్ని భారత్ ఏర్పాటు చేయనున్నట్లు మోడీ ప్రకటించారు. ఈ తరహా కేంద్రం ప్రపంచంలో ఇదే మొట్టమొదటిది అవుతుందని తెలిపారు. వాణిజ్యం, పెట్టుబడుల రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు సింగపూర్‌లో 'ఇన్వెస్ట్ ఇండియా' కార్యాలయాన్ని స్థాపిస్తామని కూడా ప్రధాని చెప్పారు.



# వినేశ్‌ఫొగట్, పునియాకు కాంగ్రెస్ తీర్థం

## ఖర్గే సమక్షంలో చేరిక

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న హర్యానాలో రాజకీయ వేడి పెరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరికలు కూడా పెరిగాయి. ప్రముఖ రెజ్లర్లు వినేశ్‌ఫొగట్, భజరంగ్‌పూనియాలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఇద్దరూ ఒలింపిక్‌క్రీడాకారులే. గత ఏడాది రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌కు వ్యతిరేకంగా లేవనెత్తిన నిరసనల్లో వీరు కీలకంగా వ్యవహరించారు. శుక్రవారం సీనియర్ కాంగ్రెస్‌నాయకుడు, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కలిసి తమ అభిమతాన్ని స్పష్టంచేసారు. 30ఏళ్ల ఈ కీలక రెజ్లర్లరు ఫొగ్, పూనియాలు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గేను ఆయన నివాసంలో కలిసి పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. చక్‌దే ఇండియా, చక్‌దే హర్యానా మా ప్రతిభ కగలిగిన ఛాంపియన్లు వినేశ్ ఫొగట్; భజరంగ్‌పూనియాలను కలిసాను. ప్రపంచంలోనే భారత్‌ను గర్వకారణంగా నిలిపిన వీరిని పార్టీలోకి ఆహ్వానిస్తున్నాం అంటూ ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే సోషల్ మీడియాలో పోస్టుచేసారు.

**రైల్వే ఉద్యోగానికి రాజీనామా:** కాంగ్రెస్ పార్టీలో చేరడానికి కొన్ని గంటలముందే వినేష్ ఫొగట్ తన రైల్వే ఉద్యోగానికి రాజీనామాచేసారు. ఉత్తరరైల్వేలో ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ పోస్టుకు వ్యక్తిగత కారణాలను చూపిస్తూరాజీనామాచేసారు. తన రాజీనామా పత్రాన్ని సోషల్ మీడియాలోపోస్టుచేసారు. రైల్వేలకు సేవలందించడం తనకు జీవితంలో గుర్తుండిపోతుందని ప్రస్తుతపరిస్థితుల్లో తన జీవితాన్ని రైల్వే సేవలనుంచి వేరుచేసుకోవాలని భావిస్తూ రాజీనామా పత్రాన్ని సంబంధిత అధికారులకు పంపిస్తున్నట్లు తెలిపారు. 50 కిలోల విభాగంలో ఫైనల్స్ వరకూ వెళ్లిన ఫొగట్ బరువు కారణంగా అనర్హత వేటుకు గురయిన సంగతి తెలిసిందే. తీవ్రమన స్థాపానికి గురయిన ఫొగట్ రెజ్లింగ్‌కు రిటైర్మెంట్‌కూడానరపకటించింది. గత వారంలోనే ఆమె హర్యానా పంజాబ్ శంభు సరిహద్దుల్లోకి వచ్చిన తర్వాత ఆమె రైతులకు సైతం తన మద్దతును తెలిపింది. హర్యానా బిడ్డగా తాను రైతులకు మద్దతునిస్తానని ఆమె ప్రకటించింది. రైతుల ఆందోళన 200 రోజులకు చేరిం దని, మీహక్కులు నెరవేరాలని, మీ లక్ష్యం సిద్ధించాలని తాను ఆ దేవుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు.మనం కూడా భారత పౌరులమేనని మనవాణి వినిపించడం రాజకీయంకాదని, ప్రభుత్వాలు రైతుల గోస పట్టించుకోవాలని కోరారు.

**కాంగ్రెస్‌కు మంచి బూస్ట్**

అంతర్జాతీయంగా పేరుపొందిన రెజ్లర్లు భజరంగ్ పూనియా, వినేశ్ ఫొగట్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరడం ఆ పార్టీకి బూస్ట్ ఇచ్చినట్లయిందని నేతలు చెపుతున్నారు. రైతుల మద్దతు కూడా పొందుతామని హర్యానా బ్లాక్‌లో కాంగ్రెస్ భావిస్తోంది. 2014నుంచి హర్యానాలో ఉన్న బిజెపిని గద్దెదించేందుకు రైతుల మద్దతు ఎంతో మేలుచేస్తుందని కాంగ్రెస్ భావిస్తోంది. అలాగే ఇండియా కూటమి మిత్ర పక్షం ఆప్‌తో కూడా చర్చలు జరిపేందుకు మరింత మార్గం ఏర్పడుతుందన్నారు. ఆప్ పది స్థానాలు కావాలని కోరుతుంటే కాంగ్రెస్ పార్టీకే వలం ఐదు సీట్లుమాత్రమే ఇస్తామని చెపుతోంది. సార్వత్రిక ఎన్నికల్లో ఐదు లోక్‌సభ స్థానాలు గెలుచుకున్న తర్వాత కాంగ్రెస్‌పార్టీకి హర్యానాలో అధికారం ఖాయం అన్న ధీమా పెరిగింది.

### ఫొగట్, పునియా రాజీనామాలకు రైల్వేలు బ్రేక్

కాంగ్రెస్‌లో చేరిన ఒలింపిక్స్ రెజర్లు రాజీనామాలకు రైల్వేలు మెలికపెట్టాయి. వారి రాజీనామాలను ఇప్పటివరకూ ఆమోదించలేదని, కనీసం పరిశీలనలోకి కూడా తీసుకోలేదని చెపుతున్న రైల్వే అధికారులు వినేష్‌ఫొగట్, భజరంగ్‌పూనియాల రాజీనామాలు ఆమోదించేంతవరకూ వారు ఎన్నికల్లో పోటీచేయడానికి అర్హులుకాదని చెపుతున్నారు. దీనితో రాజకీయాల్లోకి రావాలన్న పూనియా, ఫొగట్‌ల లక్ష్యానికి రైల్వేలు బ్రేకులు వేసినట్లయింది. ఇప్పటివరకూ వారి రాజీనామాలు ఆమోదించలేదని, అలాంటప్పుడు ఎన్నికల్లో పోటీ ప్రసక్తి రాదని అధికారులు స్వయంగా కొందరు వెల్లడించారు.

# కుటుంబ పెద్ద మహిళకు సాలీనా రూ.18 వేలు

### డిగ్రీ నిరుద్యోగులకు ప్రయాణభత్యంగా మూడువేలు

### యేడాదికి మహిళలకు రెండు ఉచిత సిలిండర్లు

### జమ్ముకాశ్మీర్‌లో బిజెపి ఎన్నికల మేనిఫెస్టో



**శ్రీనగర్,సెప్టెంబరు 6:** జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకుగాను భారతీయ జనతాపార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోను విడుదలచేసింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా శుక్రవారం జమ్ములో ఈమేని ఫెస్టోను విడుదల చేసారు. అభివృద్ధి, భద్రత ఆర్థికవృద్ధి తమ ప్రాధాన్యతాంశాలని మేనిఫెస్టోలో బిజెపి స్పష్టంచేసింది. జమ్ము కాశ్మీర్‌లో సుస్థిరత ప్రగతికి బిజెపి కట్టుబడి ఉంటుందని వెల్లడించింది. కుటుంబ పెద్ద అయిన మహిళలకు ఏటా 18 వేల రూపాయలు ఇచ్చేందుకు మా సమ్మాన్‌యోజన అనేపథకం తీసుకువస్తామని బిజెపి హామీ ఇచ్చింది. ఉజ్వల స్కీమ్ కింద ఏటా రెండు సిలిండర్లు ఉచితంగా ఇస్తామని తెలిపింది. ప్రగతి శిక్షా యోజన కింద కళాశాల విద్యార్థులకు ట్రావెల్ అలవన్స్‌గా ఏటా 3వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చింది. పండిట్‌ప్రేమ్‌నాథ్ డోగ్రా రోజ్‌గార్ యోజన కింద జమ్ముకాశ్మీర్‌లో ఐదు లక్షల ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ప్రకటించింది. మారుమూల ప్రాంతాల్లోని విద్యా ర్థులకు ట్యాబ్‌లు, లాప్‌టాప్‌లు ఇస్తామని వాగ్దా నంచేసింది. ఈసందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మాట్లాడుతూ 370వ అధికరణం రద్దు చరిత్రాత్మక నిర్ణయమని అన్నారు. జమ్ముకాశ్మీర్‌లో శాంతి, ప్రగతి సామాజిక న్యాయం సుసాధ్యమైందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మౌనంగా నేషనల్ కాన్ఫరెన్స్ అజెండాను సమర్థించిందని విమర్శించారు. మౌనం వల్ల లాభంలేదని, నేషనల్ కాన్ఫరెన్స్ అజెండాను అంగీకరిస్తున్నారా లేదా అనేది రాహుల్‌గాంధీ దేశ ప్రజలు, జమ్ము కాశ్మీర్ ప్రజలకు వివరణ ఇవ్వాలన్నారు. 370 అధికరణం అనేది గతచరిత్ర అని ఎట్టిపరిస్థితుల్లోను పునరుద్ధరణ జరగదని చెప్పారు. అధికరణం 370 కారణంగానే జమ్ముకాశ్మీర్‌యువకులు హింసవైపు మళ్లారని ఆయన గుర్తుచేసారు. బిజెపికి జమ్ముకాశ్మీర్‌తో చారిత్రక బంధం ఉందన్నారు. పండిట్‌ప్రేమ్‌నాథ్ డోగ్రా శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వంటి ప్రముఖులుచేసిన కృషిని గుర్తుచేసారు.స్వాతంత్ర్యం వచ్చిన ప్పటినుంచి జమ్ముకాశ్మీర్ అంశం మా పార్టీకి కీలకంగా ఉంది. ఈ ప్రాంతాన్ని ఇండియాతో కలిపి ఉంచేందుకు మేం నిరంతరం ప్రయత్ని స్తున్నామని కశ్మీర్ భారత అంతర్భాగమని ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగంగానే కొనసాగుతుందని, కాశ్మీర్ భారత అభివృద్ధిలో భాగంగా ఉంటుందని, అందుకు బిజెపి ధృడసంకల్పంతో ఉందన్నారు.



### 30యేళ్ల కిందట రూ.20 లంచం తీసుకున్నాడని అరెస్ట్ వారెంట్!


**పాట్నా, సెప్టెంబరు 6:** 34 యేళ్ల కిందట రూ.20 లంచం తీసుకున్నాడనే కేసులో ఓ కానిస్టేబుల్‌పై కోర్టు తాజాగా అరెస్ట్ వారెంట్ జారి చేసిన అరుదైన ఘటన బీహార్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 1990లో బీహార్‌లోని సహర్సా రైల్వేస్టేషన్‌లో అప్పటి కానిస్టేబుల్ సురేశ్ ప్రసాద్ సింగ్ విధులు నిర్వర్తించేవాడు. 1990 మే 6న స్టేషన్ ప్లాట్‌ఫారమ్‌పై కూరగాయల మూటను తీసుకువెళుతున్న సీతాదేవి అనే మహిళను ఆపి, రూ.20 లంచం ఇవ్వాలని సురేశ్ ప్రసాద్ డిమాండ్ చేశాడు. ఆమె అతడికి డబ్బులు ఇస్తున్న సమయంలో అప్పటి రైల్వేస్టేషన్ ఇన్‌ఛార్జి కానిస్టేబుల్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని పోలీసులకు అప్పగించడంతో అతడిని అరెస్ట్ చేశారు. అయితే 1999లో ఆ కానిస్టేబుల్ బెయిల్ తీసుకుని పరారయ్యాడు. దీంతో అతడికి బెయిల్ రద్దు చేసి, అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. నిందితుడు తప్పుడు చిరునామా, వివరాలు ఇవ్వడంతో అతడి ఆచూకీ పోలీసులకు దొరకలేదు. మాజీ కానిస్టేబుల్‌ను అప్పటి నుంచి పోలీసులు అదుపులోకి తీసుకోకపోవడంతో ఈ కేసులో నిందితుడిని అరెస్టు చేసి, కోర్టు ముందు హాజరు పరచాలని ముప్పైనాలుగు యేళ్ల తర్వాత స్పెషల్ విజిలెన్స్ జడ్జి సుదేష్ శ్రీవాస్తవ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌ని ఆదేశించారు. పోలీసు శాఖలో అవినీతి, దుష్ప్రవర్తనకు సంబంధించి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరిస్తున్న సమయంలో తాజాగా ఈ కేసుపై కోర్టు దృష్టి సారించినట్లుగా అధికారులు పేర్కొన్నారు.

# స్వతంత్ర అభ్యర్థిగా సావిత్రి జిందాల్!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** భారత సంపన్న మహిళ సావిత్రి జిందాల్ హర్యానా ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. కొన్నాళ్లక్రితం వరకు ఆమె బిజెపి టికెట్‌తో హిస్సార్ నుంచి బరిలోకి దిగుతారని భావించారు. కానీ ఇటీవలే కమలం పార్టీ 67 మంది అభ్యర్థులతో ఓ జాబితాను విడుదల చేసింది. అందులో హిస్సార్ నియోజకవర్గం ఉన్నా, సావిత్రికి ఆ పార్టీ టికెట్ ఇవ్వలేదు. ఆ అసెంబ్లీ నియోజకవర్గ టికెట్‌ను రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి కమల్‌గుప్తాకు కేటాయించింది. ఆయన గత రెండుసార్లుగా అక్కడి నుంచి పోటీ చేసి విజయం సాధించారు. బిజెపి ప్రకటన తర్వాత ఆమె జిందాల్ చౌక్‌కు చేరుకోగా భారీ సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. ఈ నేపథ్యంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ హిస్సార్ నా ఇల్లు. అక్కడి ప్రజల గోడును వినాల్సిన బాధ్యత నాపై ఉంది అని పేర్కొన్నారు. తాను బిజెపిలో చేరలేదని, కాంగ్రెస్‌ను వీడలేదని నర్మగర్భంగా వ్యాఖ్యానించారు. తన కుమారుడు, కురుక్షేత్ర ఎంపి నవీన్ జిందాల్ ఆధ్వర్యంలో కురుక్షేత్రలో జరుగుతున్న బిజెపి సభ్యత్వ నమోదులో తాను పాల్గొనలేదని వెల్లడించారు. తాను బిజెపి సీనియర్ నాయకత్వం తీసుకొన్న నిర్ణయంతో ఆగ్రహంగా లేనని పేర్కొన్నారు. ఇదే తన చివరి ఎన్నికలని ఆమె ప్రకటించారు. బిజెపి హయాంలో చాలా పనులు చేసినా ఇంకొన్ని మిగిలే ఉన్నాయని వెల్లడించారు. ఈసారి విజయం సాధిస్తే పెండింగ్‌లో ఉన్న పనులు మొత్తం పూర్తిచేస్తానని హామీ ఇచ్చారు. బిజెపి టికెట్ ఇచ్చిన కమల్‌గుప్తాకు స్థానికంగా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా జిల్లా కార్యదర్శి తరుణ్‌జైన్ నిరసన వ్యక్తం చేశారు. తన ఇంట్లో సమావేశం నిర్వహించి పార్టీకి రాజీనామా చేశారు. ఈసారి నియోజకవర్గ ప్రజలు ఆయన డిపాజిట్ గల్లంతు చేస్తారని పేర్కొన్నారు. ప్రముఖ పారిశ్రామిక కుటుంబానికి చెందిన సావిత్రి జిందాల్ ఆస్తిమొత్తం ఆగస్టు 21 నాటికి 39.5 బిలియన్ డాలర్లు. వీరి కుటుంబానికి పలు రంగాల్లో భారీ పరిశ్రమలు ఉన్నాయి. ఈమె కుమారుడు నవీన్ జిందాల్ ప్రస్తుతం బిజెపి ఎంపిగా ఉన్నారు.

# కర్ణాటకలో 'కొవిడ్' స్కాం కలకలం.. కీలక పత్రాలు గల్లంతు!



**బెంగళూరు, సెప్టెంబరు 6:** కర్ణాటకలో మరో కుంభకోణం కలకలం సృష్టిస్తోంది. కొవిడ్ సమయంలో కోట్లాది రూపాయల మేర అవకతవకలు జరిగినట్లు తాజా నివేదికలో వెల్లడైంది. జస్టిస్ జాన్ మైఖెల్ కమిటీ ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. కొన్ని కీలక పత్రాలు కనిపించకుండా పోయినట్లు ఆ కమిటీ గుర్తించింది. దీనిపై కేబినెట్‌లో చర్చించిన సిద్ధరామయ్య ప్రభుత్వం బిజెపి హయాంలో చోటు చేసుకున్న ఈ అక్రమాలపై చర్యలకు సిద్ధమవుతోంది. సిఎం సిద్ధరామయ్య ప్రభుత్వాన్ని ముడా స్కామ్ ఇబ్బందిపెడుతోంది. ఆయన భార్య పార్వతమ్మ పేరిట మైసూర్ ప్రాంతంలో ఉన్న భూములను గతంలో అభివృద్ధి పనుల కోసం ముడా సేకరించింది. పరిహారంగా ఆమెకు మైసూరు, విజయనగరంలో స్థలాలు కేటాయించింది. సిఎం మౌఖిక ఆదేశాలతో మైసూరు నగరాభివృద్ధి సంస్థ అధికారులు ఆమెకు ఖరీదైన ప్రాంతంలో విలువైన స్థలాలు కట్టబెట్టారని బిజెపి ఆరోపించింది. ఈ తరుణంలో బిజెపి నేత, మాజీ ముఖ్యమంత్రి యడియూరప్ప హయాంలో చోటుచేసుకున్న అవకతవకలపై తాజా నివేదిక వెలువడింది. కేబినెట్ సమావేశంలో ఈ నివేదికపై చర్చించిన సిద్ధరామయ్య కొన్ని కీలక విషయాలను గుర్తించారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వందల కోట్ల దుర్వినియోగం, కొన్ని కీలక పత్రాలు మిస్ అయ్యాయని కమిటీ గుర్తించిందని సిద్ధా ఆ సమావేశంలో ప్రస్తావించినట్లు సమాచారం. అలాగే కొవిడ్ సమయంలో రాష్ట్రం వెచ్చించిన సొమ్ము మొత్తం విలువ రూ.13 వేల కోట్లు. కానీ దానిని అధికారికంగా ఎక్కడా వెల్లడించలేదు. అందులో రూ.1,000 కోట్లు స్వాహా అయినట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఇచ్చిన ప్రాథమిక నివేదికకు రానున్న ఆరునెలల్లో తుదిరూపు ఇవ్వనున్నారు. ముడా స్కామ్ వచ్చిన తరుణంలోనే కొవిడ్ కుంభకోణం నివేదిక వచ్చిన తరువాత మీడియా అడిగిన ప్రశ్నపై న్యాయశాఖ మంత్రి హెచ్‌కె పాటిల్ అసహనం వ్యక్తం చేశారు. ముడా వ్యవహారంపై విమర్శలు రాబట్టి రెండు నెలలు కూడా కావడం లేదు. జస్టిస్ జాన్ మైఖెల్ కమిటీని ఏడాదిక్రితం ఏర్పాటు చేశారు. అసలు రెండింటిని ఎలా పోలుస్తారు. ఇది దురదృష్టకరం అని వ్యాఖ్యానించారు.

### కెన్యాలో భారీ అగ్నిప్రమాదం..

# స్కూల్ హాస్టల్‌లో అగ్నికీలలకు 17 మంది విద్యార్థులు సజీవదహనం



**నైరోబి, సెప్టెంబరు 6:** కెన్యాలోని నైరోబీలో నైరీ కౌంటీ పట్టణంలో ఓ పాఠశాల హాస్టల్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ విషాద ఘటనలో 17మంది విద్యార్థులు సజీవదహనం కాగా మరో 13 మంది తీవ్రంగా గాయపడ్డారు. హాస్టల్ భవనంలో ఆకస్మాత్తుగా చెలరేగిన మంటలు భవనం మొత్తాన్ని చుట్టుముట్టడంతో ఈ పెనువిషాదం చోటుచేసుకుంది. హిల్‌సైడ్ ఎండరాషా ప్రైమరీ పాఠశాల హాస్టల్ భవనంలో గురువారం అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించిందని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. అలాగే తీవ్రంగా గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ అగ్నిప్రమా దానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. అగ్నిప్రమాదానికి షార్ట్‌సర్క్యూట్ కారణమని ప్రాథమిక విచారణలో చెబుతున్నా, పాఠశాల యాజమాన్యం, హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీకుంటామని అన్నారు. ఈ అగ్రిప్రమాదంపై దర్యాప్తు నివేది కను కోరిన కెన్యా ప్రభుత్వం, ప్రమాదంపై సమగ్ర విచారణకు ఆదేశించింది. మరోవైపు ఈ అగ్నిప్రమాదంలో హాస్టల్ మొత్తం బూడిద కాగా, మృతులు, క్షతగాత్రుల కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో ఉన్నాయి. ఈ ప్రమాదం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

**2017 నాటి ప్రమాదం:** నిజానికి కెన్యాలోని ఏదైనా బోర్డింగ్ స్కూల్‌లో ఇంత భారీ అగ్నిప్రమాదం జరగడం మాములు విషయం కాదు. విద్యార్థులు చాలా సంవత్సరాలు బోర్డింగ్ పాఠశాలల్లో ఉంటారు. ఇలాంటి సమయాల్లో ప్రమాదాలు జరగడం అంటే ఆలోచించాల్సిన విషయమని నిపుణులు అంటున్నారు. 2017లో నైరోబీలోని ఒక ఉన్నత పాఠశాలలో ఇదే విధమైన అగ్నిప్రమాదం జరిగింది. అప్పుడు 10 మంది విద్యార్థులు సజీవదహనమయ్యారు. తాజాగా జరిగిన ప్రమాదం అప్పటి ప్రమాద జ్ఞాపకాలను గుర్తు చేస్తుంది.

# అమ్మా.. నాకు డబ్బు వద్దు: చెదిరిన కూతురి కల..

### కన్నీరు పెట్టిస్తోన్న కోలకతా డాక్టర్ తల్లి పోస్టు




**కోల్‌కతా, సెప్టెంబరు 6:** తమకు పుట్టిన ఆడపిల్లను మహాలక్ష్మే అనుకుంది ఆ కుటుంబం అమ్మాయికి ఖర్చు ఎందుకు అనే ఆలోచన లేకుండా నచ్చిన చదువు చదివించారు. ఒకవైపు ఉన్నత విద్యనభ్యసిస్తూ మరోవైపు వైద్యసేవలు అందిస్తోన్న ఆ బిడ్డను చూసి మురిసిపోయింది ఆ తల్లి. పేదలకు సేవ చేయాలన్న తన కూతురి ఆరాటానికి ఉప్పొంగిపోయింది ఆ తల్లి. కానీ ఓ మృగాడి కామవాంఛకు ఆమె కలలన్నీ చెదిరిపోయాయి. పోలీసుల దర్యాప్తు విపక్షాల విమర్శలు దేశమంతా ఆందోళనలు వీటన్నింటి మధ్య బెంగాల్ డాక్టర్ తల్లి వేదనంతా వెళ్లగక్కింది. ఒక లేఖ రూపంలో తన కుమార్తె గురించి వెల్లడించింది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆ తల్లి రాసిన లేఖ ఇప్పుడు వైరల్‌గా మారింది. మమ్మల్ని ఒంటరిని చేసి, మధ్యలో వదిలేసి వెళ్లిపోయిన ఆ డాక్టర్ తల్లిని నేను. ఈ టీచర్స్ డే సందర్భంగా నా కుమార్తె తరఫున ఉపాధ్యాయులందరికీ సెల్యూట్ చేస్తున్నాను. చిన్నప్పటి నుంచి నా బిడ్డది ఒకటే కల. డాక్టర్ కావాలని ఆరాటపడేది. తనలో ఆ స్ఫూర్తిని నింపింది మీరే. మీలాంటి గొప్ప టీచర్లు తనకు తారసపడటంవల్లే తన కలను నెరవేర్చుకోగలిగింది అంటూ ఉపాధ్యాయులకు వందనాలు చెల్లించుకున్నారు ఆ తల్లి. అలాగే ఓ సందర్భంలో తన కుమార్తెతో జరిపిన సంభాషణను పంచుకున్నారు. అమ్మా నాకు డబ్బు వద్దు. నా పేరు ముందు చాలా డిగ్రీలుండాలి. సాధ్యమైనంత ఎక్కువమంది రోగులకు వైద్యం అందించాలి అంటూ నాతో చెప్పేది. ఆ ఘోరం జరిగిన రోజు కూడా ఇంటి నుంచి ఆసుపత్రికి వెళ్లి ఎంతో మంది రోగులకు సహాయం చేసింది. కానీ ఆమె విధుల్లో ఉండగానే హత్య చేశారు. ఆమె కలలను గొంతునొక్కి చిదిమేశారు. నా బిడ్డకు న్యాయం కావాలి అంటూ ఆ తల్లి చేసిన అభ్యర్థనతో ప్రతి హృదయం చెమ్మగిల్లుతోంది. ఇదిలా ఉంటే వైద్యురాలిపై హత్యాచార ఘటనకు కోల్‌కతాలో జరిగిన ఆందోళనల్లో బాధితురాలి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతురాలి తండ్రి మాట్లాడుతూ ప్రజలకు వాస్తవాలు తెలియనీయకుండా కేసును అణగదొక్కేందుకు పోలీసులు మొదటి నుంచీ ప్రయత్నించారు. మృతదేహాన్ని చూసేందుకు కూడా మమ్మల్ని అనుమతించలేదు. పోస్టుమార్టం పూర్తయ్యేంతవరకు పోలీస్‌స్టేషన్‌లోనే వెయిట్ చేయించారు. ఆ తర్వాత మృతదేహాన్ని మాకు అప్పగిస్తుండగా ఓ సీనియర్ పోలీస్ అధికారి మా వద్దకు వచ్చి డబ్బులు ఆఫర్ చేశారు. మేం దాన్ని తిరస్కరించాం అని వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే ఈ లేఖవచ్చింది.



### బిజెడి ఎంపి సుజిత్‌కుమార్ రాజీనామా

### వెనువెంటనే బిజెపిలో చేరిక

**భువనేశ్వర్, సెప్టెంబరు 6:** ఒడిశాలోని బిజు జనతాదళ్ రాజ్యసభ సభ్యుడు సీనియర్ బిజెడి నాయకుడు సుజిత్‌కుమార్ తన ఎంపి సభ్యత్వానికి రాజీనామాచేసారు. రాజ్యసభ ఛైర్మన్ జగదీప్‌ధన్‌కడ్ ఆయన రాజీనామాను ఆమోదించారు. రాజీనామా చేసిన తర్వాత వెంటనే సుజిత్‌కుమార్ ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో బిజెపిలో చేరారు. కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్రప్రధాన్ ఇతర పార్టీ సీనియర్ల సమక్షంలో ఆయన కాషాయ తీర్థం తీసుకున్నారు. అయితే బిజెడి అధ్యక్షుడు నవీన్ పట్నాయక్ సుజిత్ కుమార్‌ను పార్టీనుంచి బహిష్కరించారు. అంతకుముందు మమతా మొహంతా కూడా ఇదే విధంగా రాజీనా మాచేసారు. అయితే బిజెపి టికెట్‌పై ఇటీవల ముగిసిన ఉపఎన్నికల్లో మళ్లీ రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఒడిశాలో రాజ్యసభ ఎంపిల రాజీనామాల్లో సుజిత్‌కుమార్ రాజీనామా రెండోదిగా చెప్పుకోవచ్చు.

# కమలాహారిస్‌కు విరాళాల వెల్లువ..

### ఆగస్టులో ట్రంప్ కంటే రెట్టింపు!



**వాషింగ్టన్, సెప్టెంబరు 6:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రట్, రిపబ్లికన్ అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ కొనసాగుతోంది. ప్రచారంలో దూసుకెళుతున్న ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు గట్టి పోటీ ఇస్తున్నారు. ఈ క్రమంలో ఆమెకు భారీ స్థాయిలో మద్దతు వస్తున్నట్లు తెలుస్తోంది. ఆగస్టులో ట్రంప్‌కు వచ్చిన విరాళాల కంటే హారిస్ రెట్టింపు విరాళాలు సేకరించడం గమనార్హం. డెమోక్రట్ తరఫున అభ్యర్థిత్వం ఖరారైన తర్వాత కమలా హారిస్ పూర్తి స్థాయి ప్రచారాన్ని మొదలు పెట్టారు. ఇందులో భాగంగా ఆగస్టులో 30 లక్షల మంది దాతల నుంచి 36.1 కోట్ల డాలర్ల విరాళాలను సేకరించారు. సెప్టెంబర్‌లో న్యూయార్క్, అట్లాంటా, లాస్‌ఏంజిల్స్, శాన్‌ఫ్రాన్సిస్కోలలో పలు కార్యక్రమాలు నిర్వహించేందుకు హారిస్ బృందం ఏర్పాట్లు చేస్తోంది. ట్రంప్ మాత్రం ఆగస్టులో 13 కోట్ల డాలర్లను మాత్రమే సేకరించినట్లు ఆయన బృందం వెల్లడించింది. నవంబర్‌లో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా డెమోక్రటిక్, రిపబ్లికన్ పార్టీలు ముమ్మర ప్రచారం చేస్తున్నాయి. ఇందుకోసం మొత్తంగా 1 బిలియన్ డాలర్లు ఖర్చు చేయనున్నట్లు అంచనా. ప్రకటనలు, ఆయా రాష్ట్రాల్లో ప్రచారానికయ్యే ఖర్చుల కోసం నిధులను సేకరిస్తున్నాయి.

7-9Pg6exHMNWJQE.qxd:7-9Pg6exHMNWJQE.qxd 01/01/01 9:42 AM Page 1



# మంత్రి లోకేష్ చొరవతో ఆక్వా రైతుల సమస్య పరిష్కారం

## - పసిఫిక్ మహాసముద్రం నుంచి తల్లిరొయ్యలు రప్పించేలా సరఫరా సంస్థతో చర్చలు

**మంగళగిరి,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త :** దీర్ఘకాలంగా పేరుకుపోయిన సమస్యలను వేగంగా పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. రాష్ట్ర విద్య,ఐటి శాఖల మంత్రి యువనేత నారా లోకేష్ సమస్య ఏదైనా కావచ్చు...వ్యక్తిగతమైందైనా, సంస్థాగతమైందైనా..తన దృష్టికి వచ్చిన వేంటనే సంబంధిత విభాగాలతో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. గత రెండేళ్ళుగా సుమారు 20వేల మంది రొయ్య రైతులు ఎదుర్కొంటున్న ఓ జటిలమైన సమస్యను తన దృష్టికి రాగానే వెంటనే పరిష్కరించి నాయకుడంటే ఇలా ఉండాలంటూ శహబాష్ అన్పించుకున్నారు. రాష్ట్రంలో ఆక్వా రైతులు రెండు రకాల రొయ్యలను ప్రధానంగా పండిస్తున్నారు. ఒకటి వనామీ రకం కాగా, రెండోది మోనోడాన్ బ్లాక్ టైగర్ రకం,ఆక్వా రైతులు తమకు అవసరమైన సీడ్‌ను కేంద్ర ప్రభుత్వ సంస్థ సిఎఎ (కోస్టర్ అక్వాకల్చర్ అథార్టి) చే గుర్తించబడిన హేచరీస్ నుంచి కొనుగోలు చేస్తారు. మన రాష్ట్రంలో రైతులకు సీడ్ సరఫరా చేసేందుకు వైష్ణవి హేచరీస్ సంస్థ గుజరాత్ లో బిఎంసి ని ఏర్పాటుచేసింది. అక్కడకు పసిఫిక్ సముద్రం నుండి పిపిఎల్ స్థాయి తల్లిరొయ్యలు దిగుమతి చేసుకొని, వాటిని స్థానిక హేచరీలకు పంపి సీడ్ ఉత్పత్తి చేసి స్థానిక రొయ్య రైతులకు మోనోడాన్ టైగర్ సీడ్ సరఫరా చేస్తున్నారు. మోనోడాన్ టైగర్ రకానికి అమెరికా, యూరప్, గల్ఫ్‌లో డిమాండ్ ఉన్న కారణంగా ఈ రకం రొయ్యల సాగుకు దక్షిణ కోస్తాలోని ప్రకాశం, బాపట్ల, నెల్లూరు, తిరుపతి జిల్లాల ఆక్వా రైతులు మొగ్గుచూపుతున్నారు. ఈ రకం రొయ్య 10కౌంట్ వరకు వచ్చే అవకాశముంది, ఈ రకం 30కౌంట్‌కి రూ.410లు ధర లభిస్తుండగా, 10కౌంట్‌కు గరిష్టంగా రూ.1000ల వరకు ధర పలుకుతుంది. ఇదిలా ఉండగా మోనోడాన్ రకం రొయ్య సీడ్‌ను సరఫరా చేసే వైష్ణవి హేచరిస్ వారు గుజరాత్ బిఎంసీలో పెంచిన తల్లి రొయ్యల నుండి సీడ్ ఉత్పత్తి చేసి స్థానిక రైతులకు సరఫరా చేయడం వల్ల సరిగా కౌంట్ రాక రైతాంగం నష్టపోతున్నారు. పసిఫిక్ మహా సముద్రం నుంచి నేరుగా తల్లిరొయ్యలను ఇక్కడకు తెపి ్పంచి, స్థానిక హేచరీస్ ద్వారా సీడ్ తయారు చేసి ఇవ్వాలని, దీనివల్ల మంచి కౌంట్ లభిస్తుందని స్థానిక రైతులు ఎప్పటినుంచో కోరుతున్నారు. గత ప్రభుత్వం ఈ సమస్యను పట్టించుకోలేదు. ప్రకాశం జిల్లా రొయ్య రైతుల సంఘం అధ్యక్షుడు గోపినాథ్ మెయిల్ ద్వారా తమ సమస్యను మంత్రి లోకేష్ దృష్టికి తెచ్చారు. మంత్రి లోకేష్ వెంటనే స్పందించి ఫిషరీస్ అధికారులను ఈ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. దీంతో ఫిషరీస్ కమీషనర్ సంస్థ ప్రతినిధులతో మాట్లాడి పసిఫిక్ మహా సముద్రం నుంచి తల్లిరొయ్యను తెప్పించి, స్థానికంగానే సీడ్ తయారుచేసి ఇక్కడి రైతులకు ఇచ్చేందుకు అంగీకరించారు. అంతేకాక ప్రకాశం జిల్లాలో ఇటీవల సరఫరా చేసిన సీడ్ సరిగా లేకపోవడంతో నష్టపోయామని రైతులు చెప్పడంతో మత్స్యశాఖ కమీషనర ,సంబంధిత అధికారులను అక్కడకు పంపించారు.



ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్ ప్రతినిధులు, పోలీసు అధికారులతో మాట్లాడుతున్న ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాంఛో ఫెర్రర్

# అనంతలో హోరాహోరీగా దులీప్ ట్రోఫీ క్రికెట్ మ్యాచ్

## - అర్ధసెంచరీలో రాణించిన శ్రేయస్స్ అయ్యర్, పడిక్కిల్

దులీప్ ట్రోఫీలో భాగంగా అనంతపురంలోని ఆర్డిటి స్పోర్ట్స్ విలేజ్ ప్రధాన మైదానంలో జరుగుతున్న ఇండియా-సి, డి జట్ల మధ్య మ్యాచ్ శుక్రవారం హోరాహోరీగా సాగింది. ఇరు జట్లు బౌలర్లు పోటాపోటీగా రాణిస్తుండటంతో మూడో రోజే ఫలితం వెలువడే అవకాశం కనిపిస్తోంది. శుక్రవారం ఆట ముగిసే సమయానికి ఇండియా డీ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 49 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 206 పరుగులు చేసింది. ప్రస్తుతం ఆ జట్టు 202 పరుగుల ఆధిక్యంతో కొనసాగుతోంది.

**రాణించిన ఇంద్రజిత్.. ఇండియా-సికి స్వల్ప ఆధిక్యం :** ఓవర్‌నైట్ స్కోర్ 91/4తో ప్రారంభించిన ఇండియా-సిజట్టు 48.3 ఓవర్లలో 168 ఆలౌట్ అయ్యింది. రెండో రోజు కేవలం 77 పరుగులు మాత్రమే చేసి మిగతా ఆరు వికెట్లను ఇండియా సి జట్టు కోల్పోయింది. జట్టులో బాబా ఇంద్రజిత్ అర్ధ సెంచరీతో ఆకట్టుకున్నాడు. 149 బంతులు ఎదుర్కొన్న బాబా ఇంద్రజిత్ 9 బౌండరీ సహాయంతో 72 పరుగులు చేశారు. వికెట్ కీపర్ అభిషేక్ పోరెల్ 34 పరుగులు మాత్రమే చేశారు. ఎక్స్‌ట్రాల రూపంలో 16 పరుగులు వచ్చాయి. ఇండియా డీ జట్టు బౌలర్లలో పేసర్ హర్షిత్ రాణా 4, అక్షర్ పటేల్ 2, సరాన్ష్ జైన్2 అర్ష్‌దీప్ సింగ్, ఆదిత్య థాకరే చెరో వికెట్ తీసుకున్నారు.

**ఇండియా జట్టు-డి జట్టు తడబాటు :** ఇండియా డీ జట్టు రెండో ఇన్నింగ్స్‌లోనూ తడబడింది. ఇండియా సిలెప్టార్మ్ స్పిన్నర్ మనవ్ సుతార్ 5 వికెట్లు తీసి, ఇండియా-డీను కట్టడీ చేశారు. 15 ఓవర్లలో 30 పరుగులిచ్చి 5 వికెట్లు తీసుకున్న సుతార్, పడిక్కిల్, శ్రీకర్‌భరత్, సరాన్ష్‌జైన్, అర్ష్‌దీప్‌సింగ్, రికీబుయిలను పెవిలియన్‌కు పంపారు. అతనికితోడుగా పేసర్ వైశాక్ రెండు వికెట్లు తీసి రాణించారు. దీంతో ఇండియా-డీ జట్టు ఆటముగిసే సమయానికి 8 వికెట్లు కోల్పోయి 206 పరుగులు చేసింది. క్రీజ్‌లో అక్షర్ పటేల్ 11, హర్షిత్ రాణా 0 ఉన్నారు. జట్టులో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్,

దేవదత్ పడిక్కిల్ అర్ధ సెంచరీలతో జట్టుకు గౌరవ ప్రదమైన స్కోర్ నందించే ప్రయత్నం చేసినా మిగతా బ్యాట్స్‌మెన్‌లు విఫలం కావడంతో డీ జట్టు భారీ స్కోర్ చేయలేకపోయింది. శ్రేయస్ అయ్యర్ కేవలం 44 బంతుల్లో 9 ఫోర్లు,

ఒక సిక్సర్ సహాయంతో 54, పడిక్కల్ 70 బంతుల్లో 8 బౌండరీల సహాయంతో 56 పరుగులు చేశారు. మరో బ్యాట్స్‌మెన్ రికీబుయి 44 (5 ఫోర్లు, ఒక సిక్సర్) పరుగులు చేశారు. ఇండియా-డి జట్టు 202 పరుగుల ఆధిక్యంలో ఉంది.

# దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన నీరజ్ అగర్వాల్



దక్షిణ మధ్య రైల్వే అదనపు జీఎం బాధ్యతలు చేపట్టిన నీరజ్ అగర్వాల్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ (ఏజిఎం)గా నీరజ్ అగర్వాల్ బాధ్యతలు చేపట్టారు. రైల్వే జోనల్ ప్రధాన కేంద్రంలోని రైల్ నిలయంలో ఆయన గురువారం బాధ్యతలు చేపట్టారు. 1987 ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ ఇంజనీర్స్ ( ఐఆర్ఎస్ఈ) బ్యాచ్‌కి చెందిన దక్షిణ మధ్య రైల్వే నిర్మాణ విభాగపు ముఖ్య పరిపాలన అధికారిగా పని చేశారు. భారతీయ రైల్వేలో తన ఉద్యోగ ప్రస్తానాన్ని పశ్చిమ రైల్వేలో నుంచి ప్రారంభించిన ఆయన భారతీయ రైల్వేలో అనేక ముఖ్యమైన పదవులను నిర్వహించారు. డెడికేట్ ఫ్రైట్ కారిడార్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, కె-రైడ్ (కర్ణాటక ప్రభుత్వానికి చెందిన జెవి) వంటి కంపెనీలలో సీనియర్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేశారు. దక్షిణ రైల్వే, నైరుతి రైల్వే, తూర్పు మధ్య రైల్వే, దక్షిణ మధ్య రైల్వే వంటి వివిధ జోన్లలో సేవలను కొనసాగించారు. అలహాబాద్‌లోని డిఎఫ్‌సిసిఐఎల్‌కు చీఫ్ ప్రాజెక్ట్స్ మేనేజర్‌గా న్యూ ఢిల్లీలోని డిఎఫ్‌సిసిఐఎల్‌కు జనరల్ మేనేజర్‌గా, న్యూ ఢిల్లీలోని ఎంఆర్‌టిఎస్‌కు చీఫ్ ఇంజినీర్‌గా, తూర్పు మధ్య రైల్వే హాజీపూర్‌లో సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా, బెంగుళూరులోని కె-రైడ్‌కు డైరెక్టర్‌గా, నైరుతి రైల్వేలో చీఫ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్‌గా కీలకమైన పదవులలో ఆయన నిర్వహించారు. నీరజ్ అగర్వాల్, అమెరికాలోని ప్రఖ్యాత సంస్థలైన మాక్స్‌వెల్ స్కూల్ ఆఫ్ సిటిజన్‌షిప్ అండ్ పబ్లిక్ అఫైర్స్ సిరక్యూస్ నుంచి పబ్లిక్ పాలసీపై అంతర్జాతీయ దృక్పథంపై శిక్షణా కార్యక్రమంలో శిక్షణ పొంది విస్తారమైన పరిపాలనా చతురతను కలిగి ఉన్నారు. గుర్గామ్ ఏండిఐ నుంచి మ ఆనవ వనరులలో పనితీరు నైపుణ్యం, ఐఎస్‌బి మొహాలీ నుంచి ఎంటర్ ప్రైజ్ రిస్క్ మేనేజ్‌మెంట్, ఐపిఈ, హైదరాబాద్ నుంచి టెండర్లు, ఒప్పందాల వ్యూహాత్మక నిర్వహణ, ఖరగ్‌పూర్ ఐఐటి నుంచి శీతాకాలంలో హై స్పీడ్ రైళ్లను నడిపే అంశంపై ఐఎస్‌బి మొహాలి నుంచి వ్యూహాత్మక నిర్వహణ, బ్రిటన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ మాంచెస్టర్ ద్వారా ప్రజా స్వామ్యంలో భారీ మౌలిక సదుపాయాల అభివృద్ధికి మెగా ప్రాజెక్టు నాయకత్వమిలన్, పారిస్, బార్సిలోనాలో డిఎఫ్‌సిసిఐఎల్ నుంచి ఎలక్ట్రిక్ మాడ్యూల్‌పై అంతర్జాతీయ శిక్షణ, ఐఎసిఎ వియన్నా, ఆస్ట్రియాలో యాంటీ కరప్షన్, ఎథిక్స్, కెపాసిటీ బిల్డింగ్ మొదలైన ఉత్తమ అభ్యాసాలపై కోర్సులను పూర్తి చేశారు. నీరజ్ అగర్వాల్ బ్యాచిలర్ ఆఫ్ ఇంజినీరింగ్ (సివిల్)ని రాయ్‌పూర్‌లోని ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల నుంచి పూర్తి చేశారు. బోపాల్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఇన్స్‌ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి మాస్టర్స్ ఆఫ్ టెక్నాలజీ డిగ్రీని, బెంగుళూరులోని ఇండియన్ ఇన్స్‌ట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నుంచి పబ్లిక్ పాలసీ అండ్ మేనేజ్‌మెంట్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌ను కూడా పూర్తి చేశారు.

# జగనే ఒక విపత్తు : మంత్రి అనగాని సత్యప్రసాద్

**సచివాలయం,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త :** రాష్ట్రానికి జగనే ఒక పెద్ద విపత్తు అని రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. మానవ తపి ్పదం వల్లనే వరదల వల్ల పెద్దఎత్తున ఆస్తి,ప్రాణ నష్టం జరిగిన విషయం వాస్తవమని, ఆ మానవ తప్పిదానికి ప్రధాన కారణం జగన్ రెడ్డినేనని అన్నారు. ఈ మేరకు శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. జగన్‌రెడ్డి ఐదేళ్ళ పాలనలో సాగునీటి ప్రాజెక్టులన్నీంటిని గాలికొదిలేశారన్నారు. ఈ ప్రాజెక్టులకు జగన్‌రెడ్డి తట్ట మట్టి కూడా వేయలేదన్నారు. ప్రాజెక్టుల గేట్లకు కనీసం గ్రీజు కూడా పెట్టలేదన్నారు. దాని ఫలితంగానే మ్యాన్ మేడ్ డిజాస్టర్స్ జరుగుతున్నాయని, ఆ మ్యాన్ జగన్‌రెడ్డినే అన్నారు. 2019 ఆగస్టులో చంద్రబాబు ఇల్లు ముంచడానికి ప్రకాశం బ్యారేజ్‌లో నీటి ప్రవాహాన్ని అడ్డుకోని జగన్‌రెడ్డి మానవ తప్పిదానికి పాల్పడ్డారని అన్నారు. 2021లో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి 44మంది చనిపోయి వేలాది మంది నిరాశ్రయులవడానికి కారణం జగన్ ఇసుక మాఫియానే కారణమన్నారు. 2023డిసెంబర్‌లో గుండ్లకమ్మ ప్రాజెక్టులో రెండో గేటు కొట్టుకుపోవడం, 2023ఆగస్టులో పోలవరం గైడ్ బండ్ కుంగిపోవడం వంటివన్నీ జగన్ చేసిన మాన తప్పిదాలేనని మంత్రి అనగాని అన్నారు. బుడమేరుకు గండ్లు పడి విజయవాడ మునిగిపోవడానికి కూడా జగన్ రెడ్డినే కారణమన్నారు. బుడమేరు కాలువలను కబ్జా చేసి ఆక్రమణలకు పాల్పడిన వైసీపీ నేతలు, జగన్‌రెడ్డినే విజయవాడకు వచ్చిన విపత్తుకు కారణమన్నారు. బుడమేరు నుంచి వరద నీటిని కృష్ణానదికి తరలించేందుకు 2017లో టిడిపి ప్రభుత్వం 150కోట్లు ఖర్చు చేసిందని, కానీ జగన్ ప్రభుత్వం మాత్రం వచ్చిన వెంటనే పనులు ఆపేసిందని, దీనివల్లే వరదల వల్ల విజయవాడ మునిగిపోయిందన్నారు

# గుంతకల్లు-రాయ్‌చూర్ పాసింజర్ రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాలైన అనంతపురం, కర్నూలు, జిల్లాల మీదుగా ప్రతిరోజు గుంతకల్లు-రాయచూర్-గుంతకల్లు మధ్య తిరిగే డెమో ప్రత్యేక పాజింసర్ రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గుంతకల్లు నుంచి రాయచూరు వెళ్లే నెంబర్ 07799 డెమో ప్రత్యేక పాసింజర్ రైలు గురువారం నుంచి ఈ నెల 08 వరకు రద్దు చేశారు. అలాగే రాయచూరు నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07800 డెమో ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను ఈ నెల 06 శుక్రవారం (నేటి) నుంచి ఈ నెల 09 వరకు రద్దు చేశారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.1,50,000 విరాళం అందించిన సర్వోదయ ట్రస్టు

**విజయవాడ సెప్టెంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల సంఘం విజయవాడ ఆధ్వర్యంలో గాంధీ విజ్ఞాన మందిరంలో ఏర్పాటు చేసిన సర్వోదయ ట్రస్ట్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.1,50,000 విరాళం అందించింది. శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి సంబంధిత చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సర్వోదయ ట్రస్ట్ ప్రెసిడెంట్ డా.జివి మోహన్‌రాఉ కాలనీ, అజిత్ సింగ్ నగర్ వంటి ప్రాంతాల్లో స్వాతంత్ర్య సమరయోధుల సంఘం తరపున ఏర్పాటైన ట్రస్టు సభ్యులు భాధిత ప్రజలకు ఆహార పొట్లాలు అందించారని పేర్కొన్నారు.

# పశు సంవర్ధక శాఖ అధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు అత్యవసర సమీక్ష



**విజయవాడ సెప్టెంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** వరద ప్రభావం, అధిక వర్షాల ప్రభావం, ఎక్కువగా ఉన్న ఆరు జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితి జరిగిన నష్టం పై సమీక్ష, అధిక వర్షాల కారణంగా ఇప్పటి వరకు 126 పశువులు 318 గొర్రెలు, మేకలు మృతి చెందినట్లు ప్రాథమిక నివేదిక. పూర్తి స్థాయిలో నష్టం అంచనా వేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి అచ్చెన్నాయుడు. విజయవాడ ముంపు ప్రాంతాల్లో పశువుల కళేబరాల తొలగింపు మరింత వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు.

# నిత్యావసర వస్తువులు వరద ప్రభావిత ప్రాంతాలకు చేరేలా చర్యలు : విజయవాడ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 6,ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు బిఆర్టీఎస్ రోడ్డులో నిత్యావసర సరుకుల పంపిణీ కోసం ఏర్పాటు చేసిన మొబైల్ డిస్ట్రిబ్యూషన్ వ్యాన్లు, ఇతర వాహనాలను విజయవాడ మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఉదయం పరిశీలించి, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. నిత్యావసర సరుకులైన 25 కిలోల బియ్యం, రెండు కిలోల బంగాళా దుంపలు, రెండు కిలోల పంచదార, ఫామాయిల్ ,రెండు కిలోల కందిపప్పు, ప్రతి సచివాలయం పరిధిలో వాహనాల సహాయంతో వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు చేరేలా చర్యలు తీసుకున్నారు.

# వరద బాధితులకి శ్రీచైతన్య భారీ విరాళం

## రూ. 2 కోట్లను సిఎం చంద్రబాబుకి అందజేసిన డైరెక్టర్లు



**హైదరాబాద్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లోని వరదబాధితులకి తామున్నామంటూ శ్రీచైతన్య విద్యా సంస్థలు ముందుకొచ్చి భారీ విరాళం అందించాయి. రూ. 2 కోట్లను ముఖ్యమంత్రి సహాయనిధికి అందించి తామున్నామంటూ అభయహస్తం అందించారు. రూ. 2 కోట్ల భారీ విరాళాన్ని శ్రీచైతన్య విద్యా సంస్థల డైరెక్టర్లు శ్రీధర్, నాగేంద్రలు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి అందజేశారు. ఏపీలో తుఫాన్ సృష్టించిన విలయంతో విజయవాడ అతలాకుతలం అయింది. ఎక్కడ చూసినా ఆర్తనాదాలు మిన్నంటుతున్నాయి. ఇలాంటి వితపత్కర పరిస్థితుల్లో మీకు మేము అండగా ఉన్నామంటూ శ్రీతన్య విద్యా సంస్థలు వరదబాధితులకి విరాళాలను అందించాయి. ఈ సందర్భంగా డైరెక్టర్స్ శ్రీధర్, నాగేంద్ర మాట్లాడుతూ నాణ్యతతో కూడిన విద్యను విద్యార్థులకి అందించడమే కాకుండా ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయం అందించడంలోనూ మేము సైతం అంటూ మరోసారి ముందుకొచ్చినట్టు తెలిపారు. ఇలాంటి దారుణమైన పరిస్థితుల నుంచి విజయవాడతోపాటు వరద ముంపుకు గురైన ప్రాంతాలు త్వరగా కోలుకోవాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే శ్రీచైతన్య బృందం సహాయక చర్యల్లో పాల్గొంటూ వరద బాధితులకి ఆహారం పంపినీ చేస్తున్నారని తెలిపారు.

# వరద బాధితులకు 40 టన్నుల టమోటా సరఫరా

## - టమోటా మండి ఓనర్స్, ట్రాన్స్‌పోర్టు వారిని అభినందించిన ఎమ్మెల్యే పరిటాల సునీత



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో** వరద బాధితులను ఆదుకోవడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 74 ఏళ్ల వయస్సులో కూడా నిత్య యువకుడిలా పని చేస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. విజయవాడ ప్రాంత వరద బాధితులను ఆదుకునేందుకు తమ వతు సాయంగా టమోటా మండి ఓనర్స్ అసోషియేషన్ వారు ముందుకొచ్చారు. అనంతపురం మార్కెట్ నుంచి 40 టన్నుల టమోటాను ప్రత్యేక వాహనాల్లో పంపే ఏర్పాట్లు చేశారు. ఈ టమోటాను విజయవాడకు రవాణా చార్జీలు లేకుండా తీసుకెళ్లేందుకు లారీ ఓనర్స్ అసోషియేషన్ వారు ముందుకొచ్చారు. శుక్రవారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా వాహనాలను విజయవాడకు పంపారు. సునీత జెండా ఊపి వాహనాలను లాంఛనంగా పంపారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ9.. కనివిని ఎరుగని రీతిలో విజయవాడ ప్రాంతంలో వరదలు వచ్చి, వేలాది కుటుంబాలు నిరాశ్రయులయ్యారన్నారు. బాధితుల్ని ఆదుకునేందుకు టమోటా మండి ఓవనర్స్ ముందుకు రావడంపై ఆమె అభినందించారు. అలాగే రవాణా సౌకర్యం ఏర్పాటు చేసిన లారీ, ఐచర్ వాహనాల అసోషియేషన్ సభ్యుల్ని కూడా అభినందించారు. ఇంకా చాలా మ ంది వరద బాధితుల్ని ఆదుకునేందుకు ముందుకు రావాలన్నారు. వీరిని ఆదుకునేందుకు చంద్రబాబు గత ఐదు రోజులుగా అక్కడే ఉన్నారన్నారు. రాత్రి పగలు తేడా లేకుండా వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తూ.. బాధితులను ఆదుకుంటు న్నారన్నారు. 74 ఏళ్ల వయస్సులో జేసిబిలు, ట్రాక్టర్లు ఎక్కి ఆ ప్రాంతాలకు వెళ్తున్నారన్నారు. ప్రభుత్వం ఇంత సాయం చేస్తుంటే ప్రతిపక్షాలు ఇలాంటి వరదల సమయంలో కూడా బురద రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలన్నారు. గతంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మీ ముఖ్యమంత్రి క్షేత్రస్థాయికి వెళ్లకుండా విమానాల్లో పర్యటించిన విషయం మరువద్దని సూచించారు. ఇలాంటి కష్ట సమయంలో కూడా ర ఆజకీయాలు మానుకోకపోతే ప్రజలు క్షమించరని సునీత హితవు పలికారు.

# నేటి నుండి కాణిపాకం బ్రహ్మోత్సవాలు

**కాణిపాకం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో శనివారం నుండి స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ప్రతి ఏటా ఆలయంలో 21 రోజుల పాటు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతుంటాయి. ఇందులో భాగంగా సెప్టెంబర్ 7న వినాయకచవితి, 8న ధ్వజారోహణం, హంసవాహనసేవతో ప్రారంభమయ్యే నవరాత్రి ఉత్సవాలు 16న జరిగే ధ్వజావరోహణం కార్యక్రమంతో ముగుస్తాయి. అలాగే 17న అధికార నంది వాహనంతో ప్రారంభమయ్యే ప్రత్యేక ఉత్సవాలు 27న జరిగే తెప్పోత్సవంతో ముగియనుంది. ఈమేరకు 7న వినాయక చవితి, 8న ధ్వజారోహణం, హంసవాహనసేవ, 9న బంగారు నెమలివాహన సేవ, 10న మూషికవాహన సేవ, 11న బంగారు చిన్నశేష వాహనం, బంగారు పెద్ద శేషవాహనసేవ, 12న చిలుక వాహనం (పగలు), వృషభవాహనసేవ (రాత్రి), 13న గజవాహన(ఏనుగు)సేవ, 14న రథోత్సవం, 15న బిక్షాండి, తిరుకళ్యాణం, అశ్వవాహన సేవ, 16న ధ్వజావరోహణం, వడాయత్తుఉత్సవం, ఏకాంతసేవ జరుగనుంది. అదేవిధంగా ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా 17న అధికార నందివాహనసేవ, 18న రావణ బ్రహ్మ వాహనసేవ ఉంటాయి.

# వరద బాధితులందరికీ రేషన్ అందేలా విధులు నిర్వహించాలి : పోలీస్ కమిషనర్ ఎస్‌వి రాజశేఖరబాబు



**విజయవాడ క్రైం,సెప్టెంబరు 6,ప్రభాతవార్త** గత ఆరు రోజులుగా విజయవాడ నగరంలో నీట మునిగిన ప్రాంతాల లోని ప్రజలందరికీ రేషన్ అందించాలని, సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు ఈ రోజు వరద ప్రభావిత ప్రాంతాల్లోని భాధితులకు రేషన్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని నగర పోలీస్ కమీషనర్ ఎస్‌వి.రాజశేఖరబాబు సిబ్బందిని ఆదేశించారుఏ. సదరు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అన్ని ప్రదేశాలలో ఆయన అధ్వర్యంలో ప్రణాళికాబద్దంగా పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. అంతేకాక లోతట్టు ప్రాంతాల లోని ప్రజలను బోటుల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. లోతట్టు ప్రాంతాలలోని ప్రజలకవసరమైన ఆహారం, మంచినీటి సదుపాయాలను స్వయంగా అందిస్తున్నామని ఆయన తెలిపారు.


# పుంగనూరు స్త్రీనిధి నిర్వహణల్లో మొత్తం గోల్‌మాల్

## - పలు సంఘాలలో లెక్కలు తేలని లక్షలు - పదిహేను సంఘాలలో అరకోటికిపైగా స్వాహా

**పుంగనూరు, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** పుంగనూరు మండల పరిధిలో స్వయంసహాయక సంఘాలకు చెందిన స్త్రీనిధి నిర్వహణలు మొత్తం గోల్‌మాల్ వ్యవహారంగా మారిపోయింది. గత నాలుగునెలలుగా ఇదే పరిస్థితి నెలకొన్నప్పటికీ, వీటిపై ఆరా తీసే అధికారి, చర్యలు తీసుకునే నాధుడు లేకపోతున్నారు. వివరాలిలా ఉన్నాయి. మండలంలో మహిళా సమాఖ్యల అధ్వర్యంలో నడుస్తున్న వందలాది సంఘాలలో ప్రతినెలా రుణజమ జరుగుతుంది. అయితే, పాతరుణాలు, జమాచెల్లింపులు, కొత్తరుణాల వ్యవహారంలో ఆరితేరిన సంఘమిత్రలను కొందరిని ఉపయోగించుకుని ఏపిఎం భారీఎత్తున నగదుస్వాహాకు పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. గత ఏడాదిగా గుట్టుచప్పుడు కాకుండా నడస్తున్న ఈవ్యవహారంలో తనకు సహకరించని కొందరు సంఘమిత్రలను తొలగించేసిన ఏపిఎం రవికుమార్ తనకు సహకరించే సంఘమిత్రలతో ఎంతో చాకచక్యంగా నిధులు స్వాహాచేసారిన బాధితులు ఆరోపిస్తున్నారు. అంతే కాకుండా పనిచేసిన పుంగనూరు ప్రాంతం నుంచి బదలీపై వెళ్లిపోయి మళ్ళీ గత ప్రభుత్వంలో కాళ్ళుచేతులు పట్టుకుని ఇదే మండలానికి వచ్చిన తరువాత సంఘమిత్రలను బెదిరించి సంఘాల ద్వారా నిధులు భారీఎత్తున ఉపయోగించుకున్నట్లు వెల్లడౌతోంది. ఇటీవల సింగిరిగుంట సంఘాల తనిఖీలో వెలువడిన నిజాల ద్వారా రూ.6.5 లక్షలు నిధులు దారిమళ్ళాయిని తెలుస్తోంది. ఇలాంటి సంఘాల సభ్యులకు తెలియకుండా అక్రమమార్గంలో లాగేసినట్లు తెలుస్తోంది.

# మంచినీటి సరఫరా చేసేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు

## ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ హెడ్‌వాటర్ వర్క్స్ యూనిట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో పాలేటి వరద తాకిడికి గురై మంచినీటి సరఫరాకు వాటిల్లిన అవరోధాలను అధిగమించేందుకు యుద్ధప్రాతిపదికన మరమ్మతు పనులు పూర్తి చెయ్యాలని జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రతో కలిసి శుక్రవారం మున్సిపల్ హెడ్‌వాటర్ వర్క్స్ యూనిట్‌ను ఎంఎల్ఏ రాజగోపాల్ పరిశీలించారు. నాలుగు రోజుల వ్యవధిలోనే జగ్గయ్యపేట పట్టణంలోని పాతపేట ప్రాంతానికి మంచినీటి సరఫరా పునరుద్ధరించామని, 60 హెచ్‌పి మోటార్లకు సంబంధించిన మరమ్మతు పనులు, పైపులైన్ లీకేజి పనులు పూర్తిచేసి త్వరలో పట్టణమంతటా యధావిధిగా మంచినీటి సరఫరా చేస్తామని చైర్మన్ రాఘవేంద్ర వెల్లడించారు. యుద్ధప్రాతిపదికన పనులు నిర్వర్తించాలని, సిఎం చంద్రబాబు అవిశ్రాంతంగా శ్రమిస్తున్న రీతిలో వరద బాధితులను ఆదుకోవాల్సి ఉందని ఈసందర్భంగా రాజగోపాల్ అన్నారు. కాగా కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గట్టిడి దుర్గాప్రసాద్, డిఇఇ ఉలిసి శివకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట మండలంలోని బూదవాడ గ్రామం పాలేటి వరద తాకిడికి తీవ్రంగా నష్టపోగా ఇబ్బందులు పడుతున్న ప్రజలను ఆదుకునేందుకు వారికి అవసరమైన సేవలను అందించే ప్రయత్నం చేస్తున్న ఎంఎల్ఏ రాజగోపాల్ వినూత్న సేవా కార్యక్రమాలను ఏర్పాటుచేశారు. వరద ముంపుతో ఇళ్లు మునిగిపోయి, కూలిపోయి అవస్థలు పడుతున్న కుటుంబాలు వంట చేసుకునేందుకు గ్యాస్ స్టౌవ్‌లు పనిచేయని పరిస్థితులను అధిగమించేందుకు శుక్రవారం ఉచిత ఫ్రీ గ్యాస్ స్టవ్ సర్వీస్ శిబిరాన్ని గ్రామంలో ఏర్పాటుచేశారు. జగ్గయ్యపేట హెచ్‌పి గ్యాస్ ఆథరైజ్డ్ డీలర్, అన్నపూర్ణ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించారు.

7-9P□g7exHMNWJQE.qxd:7-9P□g7exHMNWJQE.qxd 01/01/01 9:45 AM Page 1



# టిడిపి నేతలే.. ఇసుక ఐరన్ ఓర్ అక్రమంగా తరలిస్తున్నారు

## - వారి వెనుక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఉన్నారు : బిజెపి నేత కాపు రామచంద్రారెడ్డి



**అనంతపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో** బిజెపి నేత రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ప్రస్తుతం రాయదుర్గం ఎమ్మెల్యే, టిడిపి నేత కాలవ శ్రీనివాసులుపై ఫైర్ అయ్యారు. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలో వ్యబిచార గృహాలు మినహా అన్ని కార్యక్రమాలు నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నాయని మట్కా జూదం, క్లబ్బులు నడుస్తున్నాయని, ఇసుక, ఐరన్ ఓర్ అక్రమంగా తరలిస్తున్నారని బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. ప్రస్తుతం స్తానిక టిడిపి నేతల అండదండలతోనే ఇవన్నీ జరుగుతున్నాయని వీటి వెనుక కాలవ శ్రీనివాసులు హస్తం ఉందని అనుమానించాల్సి వస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. జిల్లా స్పాంజ్ ఐరన్ ఓర్ అసోషియేషన్ నాయకులు శ్రీమన్నారాయణ గురువారం అనంతపురంలో విలేకర్ల సమావేశం నిర్వహించి మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలసిందే. ఈ ఆరోపణను మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి శుక్రవారం అనంతపురంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి ఖండించడంతోపాటు స్తానిక టీడీపీనాయకులపైన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుపైన తీవ్ర స్థాయిలో ఆరోపణలుచేయడం చర్చనీయాంశంగా మారింది. బిజెపి నేత కాపు రామచంద్రారెడ్డి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. రాయదుర్గం నియోజకవర్గంలో ప్రస్తుతం నిబంధనలకు విరుద్దంగా పలు అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని, ఈ విషయంలో తాను అడ్డు తగులుతున్నానన్న కారణంతోనే కొందరు క్రషర్స్ యజమానులతో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేయించి నాపై ఆరోపణలు చేయించారన్నారు. నాపై ఆరోపనలు చేసిన శ్రీమన్నారాయణ, తనకెవరో తెలియదని, తమ ప్రాంతంలో 420 శివ అంటారని ఆయన విమరి ్శంచారు. శ్రీమన్నారాయణ గతంలో ఐపి ఎత్తి కోట్లాది రూపాయల ప్రభుత్వ సొమ్మును కాజేశారని, ఎందరికో మోసం చేశారని ఆయన ఆరోపించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాలవ శ్రీనివాసులు 20 కోట్లు అప్పులు చేశారని, ఆ అప్పును తీర్చేందుకు క్రషర్స్ యజమానులంతా కప్పం చెల్లించే రీతిలో టను ్నకు 25 రూపాయలు చొప్పున అందరూ ఇవ్వాల్సిందేనని శ్రీమన్నారాయణ బెదిరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం రాయదుర్గం నియోజకవర్గంలో ఇసుక, ఐరన్ ఓర్ తదితర వాటిని టిడిపి వర్గీయులు అక్రమంగా తరలిస్తున్నారని వాటిని నిలుపుదల చేయకపోతే ప్రత్యక్ష పోరాటానికి దిగుతానని ఎవరు అడ్డ వస్తారో చూస్తానని కాపు రామచంద్రారెడ్డి సవాల్ విసిరారు. రాయదుర్గం నియోజకవర్గంలో ఓబులాపురం మైనింగ్‌లో ఐరన్ ఓ ర్ నిల్వలను ఎవరు అక్రమంగా తరలిస్తున్నారో విచారణ చేయాలని సీబిఐ డైరెక్టర్‌కు లేఖలు రాసినట్లు ఆయన వెల్లడించారు. గత ఐదేళ్లపైన, ఇప్పుడు ఎవరు అక్రమాలకు పాల్పడ్డారో విచారణ చేయాలని సిబిఐకి ఈనెల 4వ తేదినే లేఖలు రాసినట్లు ఆయన వెల్లడించారు. ఐరన్ ఓర్ అక్రమంగా తరలిస్తున్నారని ఈ మధ్య కాలంలో మీడియాలో నాపైన కూడా ఆరోపనలు చేస్తూ వార్త క థనాలు రావడంతో నాపై కూడా విచారణ జరిపించాలని సిబిఐకి లేఖ రాసినట్లు ఆయన వెల్లడించారు. పేరుకు నాపై ఆరోపణలు చేస్తూ స్తానిక టిడిపి నాయకులే ఐరన్ ఓర్‌ను, స్పాంజ్ ఐరన్‌ను అక్రమంగా తరలిస్తున్నారని ఆయన విమర్శించారు. రాయదుర్గం నియోజకవర్గంలో ప్రస్తుతం నిబంధనలకు విరుద్దంగా జరుగుతున్న అవినీతి అక్రమాలను సీఎం చంద్రబాబునాయుడుకి,

ఇతర మంత్రులందరికీ ఎప్పటికప్పుడు తెలియజేస్తూ వస్తున్నానని, రాష్ట్ర మంత్రుల సెల్‌ఫోన్‌లతో ఒక గ్రూపు క్రియేట్ చేసి ఆ గ్రూపులో అక్రమాల చిట్టాను తెలియజేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి వెల్లడించారు. అందులో భాగంగా డి.హీరేహాల్ మండలం సిద్దాపురంకు చెందిన ఒక టిడిపి నేతతోపాటు 10 మందిపై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఆయన వివరించారు.

# గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఇంతటి విపత్తు : మంత్రి కొల్లు రవీంద్ర

## వరద మృతుల కుటుంబాలకు పరిహారం చెక్కుల పంపిణీ



మృతుల కుటుంబాలకు పరిహారం అందిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్

**గన్నవరం(కృష్ణా), సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే విజయవాడ పట్టణంతోపాటు, గన్నవరం నియోజకవర్గంలోని గ్రామాలకు ఇంతటి పెనువిపత్తు సంభవించిందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. శుక్రవారం ఉదయం గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్‌తో కలిసి విజయవాడ రూరల్ మండలం అంబాపురం, పాతపాడు గ్రామాల్లో ట్రాక్టర్‌లపై పర్యటించి వరద బాధితులను పరామర్శించారు. వరదల్లో మృతి చెందిన 5గురి కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.5లక్షల చొప్పున చెక్కులను అందచేసారు. ఈసందర్భంగా మంత్రి కొల్లు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బుడమేరు ఆధునికీకరణ పనులను నిలిపివేయటం వల్లే విజయవాడకు వరదముప్పు వచ్చిందన్నారు. ఇంతటి విపత్తు సంభవించినా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజయవాడలోనే ఉంటూ 24గంటలు వరద ప్రాంతాల్లో పర్యటిస్తూ అధికారులను ప్రజాప్రతినిధులను అప్రమత్తం చేయటంతోపాటు వరదబాధితులకు సహాయకచర్యల్లో పాల్గొన్నారని గుర్తుచేసారు. ఆయన పర్యవేక్షణలో సత్వరమే బాధితులకు ఆహారం, తాగునీరు, పాలు పంపిణీ చేసామన్నారు. విజయవాడకు వరదముంపు నివారించేందుకు చంద్రబాబునాయుడు తగిన ప్రణాళికలు రూపొందిస్తున్నారని చెప్పారు. పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ సంక్షోభాన్ని సరిచేయగల సత్తా చంద్రబాబునాయుడుకే ఉందన్న విషయం మరోసారి రుజువైందన్నారు. ఐదురోజులుగా ఇంటికి వెళ్ళకుండా విజయవాడలోనే ఉంటూ సహాయకచర్యల్లో అధికార యంత్రాగాన్ని పరుగులు పెట్టించారని తెలిపారు. వేళాపాలా లేకుండా వరదనీటిలో తిరుగుతూ ప్రజల శ్రేయస్సు కోసం చంద్రబాబు పాటుపడుతుంటే వైసిపి నాయకులు బురదరాజకీయం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. వరద నీటిలో మునిగిన ప్రజలు బాధల్లో ఉంటే 16నియోజకవర్గాల్లో పోటీచేసిన వైసిపి నాయకులు ఎమయ్యారని సూటిగా ప్రశ్నించారు. ప్రజలకు మేలు చేసే నాయకుడు పనికిరాని నాయకులు ఎవరో ఈపాటికే అర్థం అయ్యిందన్నారు. ఇప్పటికైనా వైసిపి నాయకులు విమర్శలు కట్టిపెట్టి ప్రజలకు మేలు చేయాలని యార్లగడ్డ హితవు పలికారు. ఈకార్యక్రమంలో పలువురు టిడిపి,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకుంటున్న దాతలు భారీగా వెల్లువెత్తున్న విరాళాలు

**విజయవాడ,సెప్టెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం సహాయ నిధికి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. వదర భాధితులకు సహాయం అందించేందుకు ముందుకు రావాలని సిఎం నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపుతో దాతల నుండి స్పందన పెద్ద ఎత్తున లభిస్తోంది. విజయవాడ లోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో సిఎం చంద్రబాబును రాజకీయ పార్టీల నేతలు,పలు వ్యాపార సంస్థల అధినేతలు,ఉదో ్యగులు,ప్రముఖులు,కార్మిల సంఘాల నాయకులు కలిసి విరాళాలను చెక్కు ,నగదు రూపంలో అందించారు. విరాళలు అందించిన వారిలో కాటూరి సుబ్బారావు రూ.10 కోట్లు,.జాస్తి సుధా అండ్ వెంక్ ఫ్యామిలీ రూ.5కోట్లు,.శ్రీ చైతన్య శ్రీ కళ్యాణ చక్రవర్తి మెమోరియల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్-రూ.2కోట్లు,విట్ ఛాన్సలర్ డాక్టర్ విశ్వనాథం రూ.1 కోటి 57 లక్షల 50వేలు,.మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు రూ.1 కోటి,.రవికుమార్ రెడ్డి,బసవేశ్వం ˇరావు(సుజలాన్ అండ్ యాక్సిస్ ఎనర్జీ) రూ.కోటి,సిఎం రాజేష్,సిఎం రిత్విక్ రూ.1 కోటి,.కల్యాణదుర్గం ఎంఎల్ఏ అలిమినేని సురేంద్రబాబు రూ.50 లక్షలు,విజయవాడ క్లబ్ తరపున సెక్రటరీ పి.చంద్రశేఖరరావు,శైలేష్,రాజా రూ.50 లక్షలు టిడిపి నేత కోటంరెడ్డి శ్రీనివాసరెడ్డి రూ.5 లక్షలు,11.కోటం సంధ్య రూ.5లక్షలు,సిశ్వాన్ ఇన్ ఫ్రా రా.5లక్షలు,.వై.చలవతిరావు రూ.1లక్ష,.పర్చూరి శ్రీనివాసరావు రూ.1లక్ష,15.సిహెచ్ దీపిక రూ.1లక్ష,.ఎ.శోభారాణి రూ.50.(నగదు), స్వాతంత్ర్య సమరయోధులుసర్వోదయ ట్రస్ట్ తరపున డాక్టర్ మోహనకృష్ణ రూ.1.50 లక్షలు,18.బొప్ప అనూరాధ రూ.1లక్ష,.తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం ఒకరోజు మూలవేతనం..బి.అనురాధ రూ.1లక్ష,పర్చూరి అజయ్‌కుమార్ రూ.10వేలు.. సంధ్యారాణి రూ.10వేలు విరాళాలను అందించారు. ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు వరద భాధితులకు ఆదుకునేందుకు ముందుకు వచ్చి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నందుకు దాతలకు సిఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.

# అయిదు రోజుల్లో 10 లక్షల మందికి ఆహారం అందించాం : అక్షయపాత్ర వంశీదాస ప్రభు

**విజయవాడ,సెప్టెంబరు 6,ప్రభాతవార్త** గత ఐదు రోజులుగా సుమారు 10 లక్షల మంది వరద భాధితులకు ఆహారం అందించామని అక్షయపాత్ర విజయవాడ,గుంటూరు అధ్యక్షులు వంశీదాస ప్రభు పేర్కొన్నారు. దివీస్ ల్యాబ్,ప్రభుత్వ సహకారంతో రికార్డు స్థాయిలో భాధితులకు ఆహారాన్ని అందించామన్నారు. ప్రభుత్వం ఎప్పుడు,ఎంత అడిగినా అందించేందుకు తాము సిద్దంగా ఉన్నామని వంశీదాస చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతోనే ఇంత మందికి అందించగలిగామన్నారు. తాము ఎంత ఆహారం వండినా దానిని భాధితుల వద్దకు చేర్చడం గొప్ప విషయమన్నారు. అక్షయపాత్ర చరిత్రలో 10 లక్షల మందికి ఆహారం అందించడం రికార్డు అని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్ని రోజులు చేయమంటే అన్ని రోజులు చేసేందుకు సిద్దంగా ఉన్నామన్నారు.

# వరదనష్టం అంచనాకు ఇంటర్ మినిస్టీరియల్ టీం

**విజయవాడ,సెప్టెంబరు 6,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల్లో వరదలపై కేంద్ర హోంశాఖ ఎక్స్ వేదికగా స్పందించింది. వరద నష్టం అంచనా వేసేందుకు ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. ప్రధాన మోడీ ఆదేశాల మేరకు ఏపీ, తెలంగాణాకు పూర్తి సహకారం అందిస్తామని పేర్కొంది. వరద ప్రాంతాలకు ఇప్పటికే నిపుణుల బృందం పంపినట్లు తెలిసింది. వరదలు,డ్యాంలు,వాటి భద్రతను కేంద్ర బృందం పరిశీలిస్తుందని చెప్పింది.తెలంగాణలో 26 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు,2 వైమానిక దళ హెలికాప్టర్లు ఉన్నాయి. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు తెలంగాణలో 68 మందిని రక్షించాయి. 3,200 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించాయి. ఏపీలో 26 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు 8 వైమానిక దళ హెలికాప్టర్లు,3 నౌకాదళ హెలికాప్టర్లు,డోర్నియల్ ఎయిర్‌క్రాఫ్ట్ సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

# వ్యాయామ విద్యా విభాగానికి ప్రతిష్టాత్మక గుర్తింపు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త :** వర్సిటీలోని వ్యాయామ విద్య విభాగానికి ప్రతిష్టాత్మక అంతర్జాతీయ గుర్తింపు లభించింది.చైనా కేంద్రంగా పనిచేసే వరల్డ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అలైన్స్‌లో వర్సిటీ వ్యాయామ విద్యకు సభ్యత్వం ఇవ్వడం జరిగిందని వ్యాయామ విద్య డైరెక్టర్ ఆచార్య పిపిఎస్ పాల్‌కుమార్ తెలిపారు.చైనాలోని షాంఘై నగరానికి చెందిన ఈ సమాఖ్య ప్రపంచంలోనే 74దేశాలకు చెందిన విశ్వవిద్యాలయాలతో సభ్యత్వం కలిగి ఉంది.వ్యాయాయిమ విద్య విభాగానికి కూడా సభ్యత్వం లభించడం శుభపరిణామం అన్నారు.తద్వారా వర్సిటీ క్రీడలు వాటి విశిష్టత ప్రపంచ నలుమూలల వ్యాపించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ వైస్ చాన్సలర్ ఆచార్య



కె.గంగాధరరావు,ఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య కె.రత్న షీలామణి,ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం లు పాల్‌కుమార్‌ను అభినందించారు.క్రీడల ద్వారా రాష్ట్ర ప్రగతిని వర్సిటీ ద్వారా తెలియజేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఈ సందర్భంగా సూచించారు.కార్యక్రమంలో విదేశీ విద్యార్థుల విభాగం ఇన్‌చార్జ్ డైరెక్టర్ ఆచార్య పి.పద్మావతి,యోగా కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ డి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

# నేటినుండి వినాయక చవితి ఉత్సవాలు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 6, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో నేటినుండి 9వ తేదీ వరకు వినాయక చవితి పండుగను వేదోక్తంగా నిర్వహించనున్నట్లు ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. ఈనెల 7 నుండి 9వ తేదీ వరకు మూడు రోజులపాటు జరిగే ఈ వేడుకలను దుర్గమ్మ ఆలయం ఉపాలయం శ్రీ శివకామ సుందరీ సమేత నటరాజస్వామి వారి ఆలయంలోని శ్రీ వినాయక స్వామివార్లకు, పాతరాజగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ మహాగణపతి వార్ల వద్ద మృత్తికా మూర్తులను ఏర్పాట్లు చేసి అక్కడ ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. త్రయాహ్నిక దీక్షాపూర్వకంగా నిర్వహించడానికి వైదిక కమిటీ సూచనలు చేసిన మేరకు నిర్వహిస్తామన్నారు. నేడు అనగా 7వ తేదీన శ్రీ శివకామ సుందరి సమేత నటరాజ స్వామివార్ల ఆలయంలోని గణేశునికి, చిన్న రాజగోపురం వద్ద వున్న శ్రీ మహా గణపతి స్వామివార్ల మందిరం వద్ద ఉదయం 8 గంటలకు విఘ్నేశ్వర పూజ, కలశస్థాపన, విశేషపత్రిపూజ, శ్రీ గణపతి హోమం, కథా శ్రవణం జరుగుతాయనా ్నరు. 8వ తేదీ ఉదయం 8గంటల కు శ్రీ గణపతి హోమం, సాయంత్రం 4గంటలకు ఆవాహన దేవతా హోమాలు, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, 9వ తేదీ సాయంత్రం 5 గంటలకు మృత్తికా గణపతి వార్ల నిమజ్జనం తో ఉత్సవాలను ముగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని శ్రీ గణపతి, దుర్గమ్మవార్ల అనుగ్రహం పొందాలన్నారు.

# గేబియాన్ బుట్టల ద్వారా బుడమేరు గండ్లు పూడ్చుతాం : ఆర్మీ

**విజయవాడ,సెప్టెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** బుడమేరుకు భారీగా గండ్లు పడటంతో విజయవాడ లోని పలు కాలనీలకు వరద పోటెత్తింది. యుద్ధ ప్రాతిపదికన బుడమేరు గండ్లు పూడ్చేందుకు ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తోంది. సైన్యం కూడ రంగంలోకి దిగింది. గండ్ల వద్ద సమస్య పరిష్కరించేందుకు పలు చర్యలు తీసుకుంటోంది. బుడమేరు గండ్లను గేబియాన్ బుట్టల (ఇనుప చువ్వలతో బుట్టలా చేసి దానిని పెద్ద రాళ్ళుఇసుక బస్తాలతో నింపుతారు) ద్వారా పూడ్చాలని నిర్ణయించినట్లు సైన్యం వెల్లడించింది. బుడమేరు గండ్లు పడిన చోట్ల 10 నుండి 15 మీటర్ల వెడల్పు ఉన్నట్లు గుర్తించామని, మూడో గండి 80 నుండి 100 మీటర్ల వరకు ఉందని, వీటిని గేబియాన్ బుట్టలతో పూడ్చుతామని తెలిపారు. మొదట గేబియాన్ బుట్టలు పేర్చి తర్వాత రాళ్ళు వేస్తామ,ఇ బుట్టలను పటిష్టం చేసేందుకు 4 మీటర్ల వరకు రక్షితకట్ట నిర్మిస్తామని,గేబియాన్ బుట్టల తయారీ స్థానికంగా జరుగుతోంద,ఇ ఇసుక సంచులతో నింపి హెస్కో బుట్టకు కూడ వాడతామని,గండ్లను పూడ్చేందుకు ఆర్మీ హెచ్‌ఏడీఆర్ బృదం పనిచేస్తోందని ఆర్మీ అధికారులు తెలిపారు. మరోవైపు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దగ్గరుండి బుడమేరు మూడో గండి పూడ్చివేత పనులు పర్యవేక్షిస్తున్నారు. గత నాలుగు రోజులుగా ఇదే గండి ద్వారా 30 నుండి 40 వేల క్యూసెక్కుల వరదనీరు విజయవాడ లోని రాయనపాడు,అజిత్‌సింగ్‌నగర్ తదితర ప్రాంతాలను ముంచెత్తింది.

# విద్యార్థుల సంక్షేమమే తొలి ప్రాధాన్యత

## విద్యారంగంలోని పదేళ్ల సమస్యలను పరిష్కరిస్తున్నాం

## సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

## గిరిజన విద్యా సంస్థల సేవలపై మంత్రి సీతక్క విడియో కాన్ఫరెన్స్



**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** విద్యార్థుల సంక్షేమానికి తమ ప్రజా ప్రభుత్వ తొలి ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. విద్యారంగంలో పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎన్నో సమస్యలను తమ ప్రభు త్వం పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. అస్తిత్వానికి, అభివృద్ధికి, ఆత్మ గౌర వానికి ప్రతీకలుగా సంక్షేమ పాఠశాలలు, హాస్టళ్లు నిలవాలని ఆకాంక్షించారు. గిరిజన ఆశ్రమ పాఠశా లలు, హాస్టళ్లు, గురుకుల సంస్థల్లో, విద్యాబోధన, మౌలిక వసతులు, భోజన వసతి తదితర అంశాలపై గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డా.శరత్‌తో కలిసి మంత్రి సీతక్క సచివాలయంలో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఎస్టి గురుకులాల కార్యదర్శి సీతా లక్ష్మి, గిరిజన శాఖ డిప్యూటీ డైరెక్టర్ సర్వేశ్వర్‌రెడ్డి, ఐటిడిఏ పిఓలు డిప్యూటీ డైరెక్టర్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, డిడిటిఓ, ఏటిడిఓ, అన్ని రకాల గిరిజన విద్యాసంస్థల ప్రిన్సిపాల్‌లు హాస్టల్స్ వార్డెన్లు తదితరాలు దాదాపు 850 మంది హాజరైన ఈ వీడియో కాన్ఫరెన్సులో మంత్రి పలు సూచనలు చేశారు. విద్యార్థులే తమ ప్రజా ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత అన్నారు. విద్యా రంగ సమస్యలను పరిష్కరించేలా అంతా కృషి చేయాలన్నారు. పది సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న టీచర్ల పదోన్నతులు, బదిలీలు పూర్తి చేశామన్నారు. ఇంకా బోదన, ఇతర సిబ్బంది సమస్యలు ఉంటే పరిష్కరిస్తామన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వర్షాకాలంలో టీచలర్లు, వార్డెన్లు పిల్లల ఆరోగ్య పట్ల జాగ్రత్త వహించాలని మంత్రి సీతక్క సూచించారు. విద్యార్థులు హాస్టల్ విడిచి వాగులు, వద్దకు, అటవీ ప్రాంతాల్లోకి వెళ్లకుండా చూడాలని చెప్పారు. విద్యార్థులు జ్వరం బారిన పడితే ఇంటికి పంపకుండా వసతి గృహాల్లోనే మెరుగైన వైద్యం అందించాలన్నారు. హాస్టల్ విద్యార్థులను సొంత పిల్లలుగా చూసుకున్నప్పుడే, మీ పిల్లలను దేవుడు మంచిగా చూస్తాడన్నారు.

నాణ్యమైన వేడి భోజ నాన్ని, వేడిచేసి చల్లార్చిన తాగునీటిని విద్యార్థులకు అందజేయాలన్నారు. ప్ర భుత్వం రూపొందించిన ఆహార మెనూను వసతి గృహాల్లో తప్పకుండా అమలు పరచాలన్నారు. హాస్టల్‌కి సరుకులు సరఫరా సరిగా లేకపోతే టెండ ర్లు రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రత్యేక పరిస్థితుల్లో విద్యార్థుల భోజన అవసరాల కోసం టీచర్లు ఖర్చు చేయాల్సి వస్తే, ఆ నిధులను ఐటి డిఎల ద్వారా ప్రత్యక్షంగా చెల్లించేందుకు ఏర్పాటు చేస్తామన్నారు. చిన్నచిన్న సమస్యలను బూత ద్దంలోపెట్టి చూపే ప్రయత్నాలు జరుగుతు న్నా యని, ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు, ఉ ద్యో గుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీసేలా కొందరు వ్యవహ రిస్తున్నారని సీతక్క ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో టీచర్లు, వార్డెన్లు, సిబ్బంది మరింత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఉన్నతాధి కారులు ఎస్టీ విద్యాసంస్థలు, వసతి గృహాలను తరచూ సందర్శించాలని సూచిం చారు. ప్రతిరోజు డ్యూటీ టీచర్ ఖచ్చితంగా ఉండేలా చర్యలు తీసు కోవాలన్నారు. ఎస్టీ సంక్షేమ శాఖ ముఖ్య మంత్రి వద్ద ఉందని,ఎస్టీ విద్యార్థుల సంక్షే మం పట్ల ప్రభుత్వ ప్రత్యేక శ్రద్ధ వహిస్తుం దన్నారు.

# విచారణ లేకుండా తహసీల్దార్లు, ఆర్డీఒలపై క్రిమినల్ కేసులు తగదు

## డిజిపిని కోరిన ట్రెసా ప్రతినిధులు

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పలు జిల్లాలలో విధి నిర్వ హణలో వున్న తహసీల్దార్లు, ఆర్‌డిఓలపై వరుసగా క్రిమినల్ కేసులు నమోదు చేయడం పై రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (టెసా) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వంగ రవీందర్ రెడ్డి, గౌతం త దితరులు శుక్రవారం నాడు డిజిపి జితేందర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఎవరో వ్యక్తులు ఫిర్యాదు చేయగానే ఎలాంటి విచారణ లేకుండా మెజిస్ట్రేట్ హోదాలో వున్న తహసీల్దార్లు, ఆర్‌డిఓలపై క్రిమినల్ కేసులు ఎలా పమోదు చేస్తారని వారు ప్రశ్నిం చారు. వనపర్తి, నల్లగొండ, రంగారెడ్డి, మేడ్చల్, కరీంనగర్ జిల్లాలలో ఎలాంటి ము ందస్తు అనుమతి లేకుండా, కనీస విచారణ చేయకుండా తహసీల్దార్లు, ఆర్‌డిఓలపై క్రిమినల్ కేసులు నమోదు.

# వర్షబీభత్సంతో 851 రోడ్లు, బ్రిడ్జిలు ధ్వంసం

## రోడ్ల శాశ్వత మరమ్మతుకు రూ.2,891.31 కోట్లు అవసరం

## తాత్కాలిక మరమ్మతులకు 295.55 కోట్లు

## ఆర్ అండ్ బి అధికారుల అంచనా

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో రోడ్లు, భవనాలశాఖ ప్రధాన రహదారులు,వంతెనలు దెబ్బ తినడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ధ్వంసమైన రోడ్లకు శాశ్వత మరమ్మతులు చేపట్టాలంటే రూ. 2891.31కోట్లు అవసరమవు తున్నాయని ఆర్అండ్‌బి అధికారులు అంచనా వేశారు. తాత్కాలిక మరమ్మతులకు రూ.259కోట్లు అవసరం పడుతాయని మదింపుచేశారు. తెలంగాణ వ్యాప్తంగా 851 రోడ్లు బ్రిడ్జిలు ధ్వంసం కావడంతో 585చోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగగా తాత్కాలిక మరమ్మతులతో 455 చోట్ల పునరుద్దరణ పనులు చేశారు. తెలంగాణలోని 32 జిల్లాలలో 2137.1కి.మి నిడివితో రోడ్ల దెబ్బతిన్నాయి. వంతెనలు,రోడ్లు 11805.6మీటర్ల నిడివిలోతుతో కోతలకు గురై కయ్యలు పడ్డాయి. జాతీయరహదారులు, రాష్ట్ర రహదారులు,జిల్లా,గ్రామీణ రహదారులు దెబ్బతినడంతో చాలా చోట్ల దారి మళ్ళించుకొని వెళ్ళాల్సిన దుస్థితి నెలకొంది.

ఖమ్మం జిల్లాలో అత్యధికంగా 140 చోట్ల రహదారులు, వంతెనలు దెబ్బతిన్నాయి. 331కి.మి నిడివితో కూడిన రోడ్లు దెబ్బతిన్నాయి. అదే విధంగా 5336.52 మీటర్ల నిడివితో కలిగిన వంతెనలు,రోడ్లు కోతకు గురైనాయి. తాత్కాలిక మరమ్మతుకు రూ.8కోట్ల 67లక్షల రూపాయలు అవసరం అవుతాయి. శాశ్వత మరమ్మతుల కోసం రూ.653.97 కోట్లు అంచనా వేశారు. కరీంనగర్ జిల్లాలో 19 రహదారులు వరదలకు కోతపడి దెబ్బతిన్నాయి 52కోట్లు రూపాయలు శాశ్వత మరమ్మతుకు అవసరం అవుతాయని అధికారులు అంచనా వేశారు.

జమ్మికుంట నుంచి వచ్చునూరు వెళ్ళె రోడ్డు పలు చోట్లలో గండ్లు పడ్డాయి.నర్సింగాపూర్ వద్ద వంతెన చోట రహదారి దెబ్బతినగా అక్కడ మరమ్మతులుపూర్తి చేశారు. చిగురుమామిడి రేకొండ దారిలో గండ్లు పడ్డాయి .రాయపట్నం -కోదాడ రోడ్డు ధ్వంసం కావడంతో అధికారులు తాత్కాలిక మర్మతు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో వర్షాలకు ఏజన్సీలోని అనేక మండలాల రహదారులు కోతకు గురైనాయి. ఆదిలాబాద్ జిల్లాలో 22 రోడ్లు వంతెనలు కొట్టుకుపోయాయి. 116.4 కి.మి నిడవితో రోడ్లు దెబ్బతిన్నాయి. 179కోట్ల రూపాయలు శాశ్వత మరమ్మతకు అంచనావేశారు. ఉట్నూర్ మండలం శ్యాంపూర్ నుంచి లక్షట్‌పేట్‌కు వెళ్ళే రహదారి కోతకు గురవడంతో ఏడు గ్రామాలకు రాక పోకలు నిలిచిపోయాయి. ఇంద్రవెల్లికి వెళ్ళె వడ్గాం రోడ్ 15ఏళ్ళక్రితం వేయగా మొన్నటి వర్షంకు పూర్తిగా దెబ్బతిన్నది ద్విచక్రవాహనాలు కూడా వెళ్ళలేని విధంగా ధ్వంసమైంది.

సూర్యపేటలో 47 రోడ్లు,వంతెనలు దెబ్బతినగా శాశ్వత మరమ్మతులకు 94.65కోట్లు రూపాయలు వెచ్చించాల్సి ఉంటుందని అధికారులు అంచనవేశారు. మహబూబాబాద్ లో దెబ్బతిన్న 45రోడ్లు వంతెన మరమ్మతుకు99.67కోట్ల రూపాయలు అవసరం అవుతాయని ఆర్అండ్‌బి అధికారులు ప్రభుత్వంకు నివేదించారు. భద్రాద్రి కొత్తగూడెంలో 30 చోట్ల ధ్వంసం జరగగా 176కి.మి నిడివి తో కూడిన రహదారులకు మర్మమ్మతులు జరపడానికి రూ. 85.38కోట్లు అవుతాయి.

రాజన్నసిరిసిల్లలో 79.56కోట్ల రూపాయలు శాశ్వత మరమ్మతుకు నిధులు కావాలిన ప్రభుత్వంకు నివేదించారు. మంచిర్యాలలలో రూ.102.96కోట్లు, నాగం ˇకర్నూల్‌లో 173.62కోట్లు, నారాయణపేటలో 117.17 కోట్లు కామారెడ్డిలో రూ. 118.35కోట్లు, గద్వాలలలో 146.06కోట్లు, వరంగల్ 148.52, రోడ్లశాశ్వత మరమ్మతుకు నిధులు అవసరమవుతాయి.

# పంటలో 33 శాతం నష్టం జరిగితేనే పరిహారం

## మార్గదర్శకాల్లో స్పష్టం చేసిన వ్యవసాయ శాఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తామని ఇప్పటికే సర్కార్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో పంట నష్ట పరిహరానికి సంబంధించి తాజాగా వ్యవసాయ శాఖ మార్గదర్శకాలు విడుదల చేసింది. వర్షాలు, వరదల కారణంగా 33 శాతం మేర పంట నష్టం సంభవిస్తేనే పరిహారం ఇవ్వడం జరుగుతుందని ఈ మార్గర్శకాల్లో వ్యవసాయ శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు విధి విధానాలను ఖరారు చేసిన అధికారులు 33 శాతం లేక అంతకన్నా ఎక్కవ నష్టం జరిగిన పంటల వివరాలతో కూడిన జాబితాను రూపొందిచాలని పేర్కొన్నారు. ఉద్యాన పంటలకు సంభవించిన నష్టాలను కూడా వ్యవసాయ శాఖ అధికారులే అంచనా వేయాల్సి ఉంటుందన్నారు.

పంటల నష్టాన్ని మండల వ్యవసాయ అధికారి అంచనా వేస్తే, వాటిని డీఏవోలు విధిగా నిర్ధారించాలని తేల్చిచెప్పారు. ప్రతీ మండలంలోనూ క్షేత్ర స్థాయిలో 25 శాతం సందర్శించి వ్యవసాయ విస్తరణ అధికారులు వేసిన పంట నష్టం అంచాలను ధృవీకరిం చాలన్నారు. అలాగే జిల్లా వ్యవసాయ అధికారులు ప్రతీ మండంలో పంట నష్టం జరిగిన భూముల్లో 5 శాతం మేర క్షేత్ర స్థాయిలో నిర్ధారించుకోవాల్సి ఉంటుందని చెప్పారు.

# పారాలింపిక్స్‌లో భారత్ పతకాల పంట







## హైజంప్‌లో పసిడితో మెరిసిన ప్రవీణ్
## జూడోలో గంట మోగించిన పార్మర్
## భారత్ ఖాతాలో 26కు చేరిన పతకాలు

**న్యూఢిల్లీ:** పారాలింపిక్స్-2024లో భారత్ పతకాల మోత మోగిస్తోంది. హై జంప్ టి64 విభాగంలో భారత్ ఖాతాలో పారా అథ్లెట్ ప్రవీణ్ కుమార్ గెలుపుతో ఆరో స్వర్ణం చేరింది. దీంతో పారా ఒలింపిక్స్‌లో భారత్ 6 పసిడి పతకాలు సాధించడం ఇదే తొలిసారి. ఇక ఈ పారాలింపిక్స్‌లో ఇప్పటి వరకూ భారత్ కైవసం చేసుకున్న పతకాల సంఖ్య 26కి చేరింది. ఇందులో 6 స్వర్ణ పతకాలు, 9 రజతపతకాలు, 11 కాంస్య పతకాలు ఉన్నాయి. ఇక టోక్యోలో రజతానికి పరిమితమైన ఉత్తరప్రదేశ్ పారా అథ్లెట్ ప్రవీణ్ కుమార్ ప్యారిస్‌లో మాత్రం పొరపాట్లకు తావివ్వ లేదు. శుక్రవారం నాటి ఈవెంట్లో 21 ఏళ్ల ప్రవీణ్ అత్యుత్తమంగా 2.08 మీటర్ల దూరం దూకి గోల్డ్ మెడల్ ఖాయం చేసుకున్నాడు. 2.06 మీటర్లతో రెండో స్థానంలో ఉన్న అమెరికాకు చెందిన డెరెక్ లాక్సిడెంట్, 2.03 మీటర్లతో మూడో స్థానంలో ఉన్న ఉజ్బెకిస్తాన్ పారా అథ్లెట్ తెముర్బెక్ గియాజోవ్‌లను వెనక్కి నెట్టి ప్రవీణ్ స్వర్ణ పతకాన్ని దక్కించుకుని పారా విశ్వ క్రీడ వేదికపై త్రివర్ణ పతకాన్ని రెపరెపలాడించాడు. ప్రవీణ్ సాధించిన స్వర్ణంతో ప్యారిస్ ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్స్ సాధించిన భారత్ అథ్లెట్లలో మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్‌లో అవనీ లేఖరా, పారా బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్‌లో నితేశ్ కుమార్, పురుషుల జావెలిన్ త్రోలో సుమిత్ అంటిల్, పారా ఆర్చరీ పురుషుల వ్యక్తిగత రికర్వ్ ఓపెన్‌లో హార్వీందర్ సింగ్, పారా అథ్లెటిక్స పురుషుల క్లబ్‌త్రోలో ధరంబీర్ ఉన్నారు. మరోవైపు పారాలింపిక్స్‌లో చరిత్రలో పురుషుల జూడోలో భారత్ తొలి పతకం నెగ్గింది. పురుషుల 60 కేజీల జే 1విభాగంలో భారత్ పారా అథ్లెట్ కపిల్‌పార్మర్ అద్భుతన ప్రదర్శనతో కాంస్యం దక్కించుకున్నాడు. బ్రాంజ్ మెడల్ ఈవెంట్‌లో కపిల్ కేవలం 33 సెకన్లలోనే ప్రత్యర్థి బ్రెజిల్‌కు చెందిన డి ఒలివెరా పనిపట్టాడు. ప్రత్యర్థి వీపు మ్యాట్‌కు తగిలేలా పడేసి కపిల్ విజేతగా నిలిచి భారత్ తరపున జూజోలో పతకం నెగ్గిన తొలి అథ్లెట్‌గా చరిత్ర సృష్టించాడు.



## హాకీ ఛాంపియన్స్ ట్రోఫీకి భారత్ రెడీ
### చైనా వేదికగా 8 నుండి 17 వరకూ టోర్నీ

**న్యూఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్-2024లో కాంస్య పతకంతో మెరిసిన భారత్ పురుషుల హాకీ జట్టు మరో టోర్నీలో సత్తా చాటేందుకు సిద్ధమైంది. ఈ నెల 8వ తేదీ నుండి 17వ తేదీ వరకూ చైనా వేదికగా పురుషుల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ-2024 జరగనుంది. ఈ టోర్నీలో ఆతిథ్య చైనాతో పాటు, భారత్, పాకిస్థాన్, దక్షిణ కొరియా, జపాన్‌లు పాల్గొననున్నాయి. ఈ నెల 8వ తేదీన చైనాతో జరిగే తొలి మ్యాచ్‌లో భారత్ తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. అలాగే 9వ తేదీన జపాన్, 11న మలేషియాతో, 12న కొరియాతో, 14న పాకిస్థాన్‌తో భారత్ తలపడనుంది. ఈ నెల 17న ఫైనల్ జరగనుంది. కాగా ఈ టోర్నీ కోసం 18 మంది సభ్యులతో కూడిన భారత్ జట్టు పయనమైంది. దీనికి సంబంధించిన జట్టు సభ్యులను ఇప్పటికే హాకీ ఇండియా ప్రకటించింది. ఈ జట్టులో పలువురు కొత్త ఆటగాళ్లకు అవకాశం దక్కింది. సీనియర్ ప్లేయర్స్ అయిన మన్‌దీప్ సింగ్, లలిత్ ఉపాధ్యాయ, హార్థిక్ సింగ్‌లకు ఈ టోర్నీ నుండి విశ్రాంతినిచ్చారు. పారిస్ ఒలింపిక్స్‌తో వీడ్కోలు కలిపిన స్టార్ గోల్ కీపర్ శ్రీజేశ్ స్థానంలో కిషన్ బహదూర్ పాఠక్, సూరజ్ కర్కేరాలు ఎంపికయ్యారు. ఇక పారిస్ ఒలింపిక్స్‌లో ఆడిన జట్టులోని 10 మంది ఆటగాళ్లకు ఈ టోర్నీలో మళ్లీ అవకాశం దక్కింది.




## డైమండ్ లీగ్ ఫైనల్స్‌లో.. నీరజ్ ఇన్, నదీమ్ ఔట్

**న్యూఢిల్లీ:** బ్రస్సెల్స్ డైమండ్ లీగ్ ఫైనల్స్‌కు భారత్ బల్లెం వీరుడు, ఒలింపిక్ మెడలిస్ట్ నీరజ్ చోప్రా అర్హత సాధించాడు. ఈ పోటీలు ఈ నెల 13, 14 తేదీల్లో జరగనున్నాయి. ఇక నీరజ్ గాయం కారణంగా జ్యూరిచ్ డైమండ్ లీగ్‌కు దూరంగా ఉన్నప్పటికీ 14 పాయింట్లతో నాలుగో స్థానం సాధించి బ్రస్సెల్స్ లీగ్ ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకున్నాడు. ఈ జాబితాలో గ్రెనడా ఆటగాడు అండర్సన్ పీటర్స్ 29 పాయింట్లతో అగ్రస్థానంలో నిలవగా, జర్మనీకి చెందిన జూలియన్ వెబర్ 21 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచాడు. చెక్ రికపబ్లిక్‌కుచెందిన జాకుబ్ వడ్లెజ్ 16 పాయింట్లతో మూడో స్థానంలో ఉన్నాడు. అదేవిధంగా మోల్డోవాకు చెందిన ఆండ్రియన్ మర్దారే 13 పాయింట్లు, జపాన్‌కు త్రోయర్ రొడెరిక్ జెంకి డీన్ 12 పాయింట్లతో టాప్-6లో చోటు దక్కించుకున్నారు. అయితే ఈ డైమండ్ లీగ్ పోటీలకు ప్యారిస్ ఒలింపిక్స్ బంగారు విజేత, పాకిస్థాన్ స్టార్ జావెలిన్ రతోయర్ అర్షద్ నదీమ్ అర్హత సాధించా లేకపోయాడు.

# ఈ క్రికెటర్లు చాలా రిచ్ గురూ



## సొంత ఫ్లైట్స్‌తోనూ శ్రీమంతులు
## వరల్డ్ రిచ్ క్రికెటర్లలో తొలి మూడు స్థానాల్లో భారత్ స్టార్లు

**న్యూఢిల్లీ:** క్రికెటర్ అంటేనే కోట్ల రూపాయల సంపాదన. అదే గుడ్ విల్ ఉన్న ఆటగాడు అయితే వారి ఆదాయం గురించి చెప్పక్కర లేదు. ఇక భారత్ దేశంలో క్రికెట్ స్టార్‌ల సంపాదన చూస్తే కళ్లు తిరుగుతాయి. భారత్ క్రికెట్ బోర్డు నుండి వేతనాలు, ఐపీఎల్ ఫీజులు, అడ్వర్టైజ్‌మెంట్లు, బ్రాండ్ ఎండార్స్‌మెండ్‌లతో సంపాదన భారీగా ఉంది. ఖరీదైన బంగ్లాలు, రిసార్ట్స్‌లు, కోట్ల రూపాయల విలువైన కార్లతో లగ్జరీ లైఫ్ అనుభవిస్తున్నారు. అంతేకాదు కొందరు క్రికెటర్లు అయితే సొంతంగా ప్రైవేట్ ఫ్లైట్స్‌ను సమకూర్చుకున్నారు. మార్చితో ముగిసిన 2023-24 ఆర్థిక సంత్సరానికి గాను విరాట్ కోహ్లీ దేశంలో అత్యధికంగా రూ.66 కోట్ల పన్ను చెల్లించిన క్రికెటర్‌గా నిలిచాడు. రెండో ప్లేస్‌లో రూ.38 కోట్లతో ఎంస్‌ధోనీ, రూ.28 కోట్లతో మూడో స్థానంలో సచిన్ టెండూల్కర్, రూ.23 కోట్లతో తర్వాత గంగూలీ, రూ.13 కోట్ల రూపాయలను హార్దిక్ పాండ్యా, రూ.10 కోట్లు రిషబ్ పంత్ పన్ను కింద చెల్లించారు. ఇక ప్రపంచంలోని అత్యంత ధనవంతులైన క్రికెటర్ల జాబితాలో భారత్ క్రికెటర్లు తొలి మూడు స్థానాల్లో ఉన్నారు. వారిలో సచిన్ టెండూల్కర్, ఎంఎస్ ధోనీ, విరాట్ కోహ్లీ ప్రపంచంలోనే రిచెస్ట్ క్రికెటర్ల లిస్ట్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉన్నారు. సుదీర్ఘ కాలం అంతర్జాతీయ క్రికెట్‌లో రాణించి, క్రికెట్ గాడ్‌గా సచిన్ టెండూల్కర్ పేరు సంపాదించాడు. అతనికి సొంతంగా ఒక ప్రైవేట్ జెట్ కూడా ఉంది. ఈ జెట్ విలు రూ.250 కోట్లుగా ఉంది. ఇక రెండో స్థానంలో ఉన్న ధోనీ ఇండియాకు మూడు ఐసిసి ట్రోఫీలు అందచేసిన ఏకైక కెప్టెన్‌గా ఉన్నాడు. ఇతనికి సొంతంగా రూ.110 కోట్ల విలువైన ప్రైవేటు జెట్ ఉంది. ఇక రన్ మెషీన్‌గా పేరొందిన విరాట్ కోహ్లీ ప్రపంచంలోని ధనవంతులైన క్రికెటర్లలో మూడో స్థానంలో ఉన్నాడు. అతడు ప్రస్తుతం ఏటా సచిన్, ధోనీ కంటే ఎక్కువ సంపాదిస్తున్నాడు. అతని వద్ద ఖరీదైన కార్లు, ప్రైవేట్ జెట్ ఉన్నాయి. అతడి జెట్ విలువ రూ.120 కోట్లు. కాగా కపిల్ దేవ్‌కు క్రికెట్ చరిత్రలో గొప్ప ఆల్ రౌండర్‌గా గుర్తింపు ఉంది. 1983లో ఇండియాకి తొలి సారి ప్రపంచ కప్‌ను అందించాడు. స్వాతంత్ర్యానంతరం ప్రైవేటు జెట్‌ను కొనుగోలు చేసిన మొదటి వ్యక్తిగా నిలిచాడు. ఇతని వద్ద ఉన్న ప్రైవేట్ జెట్ విలు రూ.110 కోట్లు. టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ హార్ధిక్ పాండ్యా దేశంలో అత్యంత ధనిక క్రికెటర్లలో ఒకడుగా ఉన్నాడు. ఇతని వద్ద రూ.40 కోట్ల విలువైన ప్రైవేట్ జెట్ ఉంది.

## బుచ్చిబాబు టోర్నీలో ఫైనల్స్‌కు హైదరాబాద్



**న్యూఢిల్లీ:** తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న బుచ్చిబాబు క్రికెట్ టోర్నీలో హైదరాబాద్ జట్టు ఫైనల్స్‌కు చేరింది. ఆతిథ్య తమిళనాడు ప్రెసిడెంట్స్ ఎలెవన్‌తో ముగిసిన సెమీ ఫైనల్లో హైదరాబాద్ జట్లు 64 పరుగులు తేడాతో విజయం సాధించింది. దులీప్ ట్రోఫీ-2024 కోసం హైదరాబాద్ జట్టు రెగ్యులర్ కెప్టెన్ తిలక్ వర్మ ఈ మ్యాచ్‌కు దూరం కాగా, రాహుల్ సింగ్ జట్టును నిపిస్తున్నాడు. మూడు విభాగాల్లో సమిష్టిగా రాణించిన హైదరాబాద్ అద్భుత విజయాన్ని నమోదు చేసింది. హైదరాబాద్ నిర్దేశించిన 260 పరుగులు లక్ష్య ఛేదనలో రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన తమిళనాడు ప్రెసిడెంట్ ఎలెవన్ 68.2 ఓవర్లలో 195 పరుగులకు కుప్పకూలింది. హైదరాబాద్ బౌలర్లలో తనయ్ త్యాగరాజన్ (5/62), అనికేత్‌రెడ్డి (4/59)లు ప్రెసిడెంట్స్ ఎలెవన్ పతనాన్ని శాపించగా, రోహిత్ రాయుడు ఓ వికెట్ తీశాడు. ప్రెసిడెంట్ ఎలెవన్ బ్యాటర్లలో రాధాకృష్ణ 40 పరుగులు, మాధవ ప్రసాద్ 39 పరుగుల టాప్ స్కోరర్లుగా నిచిలిచారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 78.4 ఓవర్లలో 313 పరుగులు చేసింది. హిమతేజ 91 పరుగులతో తృటిలో శతకాం చేజార్చుకోగా, నితేశ్ కణ్ణా 59 పరుగులు, సీవీ మిలింద్ 58 పరుగులతో హాఫ్ సెంచరీలు చేసి తమ సత్తా చాటారు. తనయ్ గ్యాగరాజన్ 40 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. 9వ వికెట్‌కు 54 పరుగులు జోడించాడు. అనంతరం తమిళనాడు ప్రెసిడెంట్ ఎలెవన్ 100.4 ఓవర్లలో 327 పరుగులు చేసింది. 14 పరుగుల స్వల్ప ఆధిక్యాన్ని అందుకుంది. రితిక్ ఈశ్వరన్ 100 సెంచరీలు చేయగా, విమల్ 75 పరుగులతో హాఫ్ సెంచరీ చేసి రాణించాడు. హైదరాబాద్ బౌలర్లలో తనయ్ త్యాగరాజన్ (7/95) ఏడు వికెట్లతో సత్తా చాటగా, సీవీ మిలింద్ (2/59) వికెట్ల తీశాడు. 14 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన హైదరాబాద్ 81 ఓవర్లలో 9 వికెట్లకు 273 పరుగకుల డిక్లేర్ చేసింది. రోహితన రాయుడు 104 బంతుల్లో 61 పరుగులు, సీవీ మిలింద్ 53 పరుగులతో హాఫ్ సెంచరీలతో చెలరేగారు. కాగా ఈ నెల 8వ తేదీన ప్రారంభమయ్యే ఫైనల్లో హైదరాబాద్ చత్తీస్‌గఢ్‌తో తలపడనుంది.

# చందాకొచ్చర్ దంపతులకు సుప్రీం నోటీసులు


**ముంబై, సెప్టెంబర్ 6:** ఐసిఐసిఐ బ్యాంకు మాజీ సిఇఒ చందా కొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. చందాకొచ్చర్ దంపతుల అరెస్టు అక్రమం అంటూ గతేడాది బాంబే హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన విషయం విదితమే. అనంతరం ఈ విషయంపై సిబిఐ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. సిబిఐ అప్పీల్‌ను స్వీకరిస్తూ ఈ పిటిషన్‌పై తమ స్పందన తెలియచేయాలంటూ న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, పివి సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం కొచ్చర్ దంపతులకు తాజాగా నోటీసులు జారీచేసింది. ఈయేడాది ప్రారంభంలో ఇదే కేసులో విడియోకాన్ గ్రూప్ ప్రమోటర్ వేణుగోపాల్ ధూత్‌కు బెయిల్ మంజూరు చేసినందుకు వ్యతిరేకంగా వీరిపై ఏజెన్సీ దాఖలు చేసిన మరో పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకుంటామని కోర్టు తెలిపింది. విడియోకాన్ గ్రూప్ కంపెనీకు 2012లో మంజూరు చేసిన రుణాల వ్యవహారంలో అక్రమాలకు పాల్పడినట్లు చందా కొచ్చర్ దంపతులపై ఆరోపణలు వచ్చిన విషయం విదితమే. అప్పుడు బ్యాంకు సిఇఒ హోదాలో ఉన్న ఆమె రూ.3,250 కోట్ల రుణం మంజూరు చేయగా, అది నిరర్థక ఆస్తిగా మారడంతో ఆమె కుటుంబం లబ్ధి పొందినట్లు సిబిఐ ఆరోపించింది. విడియోకాన్‌కు మంజూరు రుణంలో కోట్లాది రూపాయలకు దీపక్ కొచ్చర్ నిర్వహించే న్యూపవర్‌లో విడియోకాన్ ప్రమోటర్ వేణుగోపాల్ ధూత్ పెట్టుబడులుగా పెట్టినట్లు పేర్కొంది. ఈ కేసులో



చందా కొచ్చర్ దంపతులు మోసం, అక్రమాలకు పాల్పడ్డారని సిబిఐ అభియోగాలు మోపింది. ఐపిసి, మనీ లాండరింగ్ నియంత్రణ చట్టం నిబంధనల కింద చందా కొచ్చర్, దీపక్ కొచ్చర్‌తో పాటు విడియోకాన్ గ్రూపునకు చెందిన వేణుగోపాల్ ధూత్, న్యూపవర్ రెన్యూవబుల్స్, సుప్రీమ్ ఎనర్జీ, విడియోకాన్ ఇంటర్నేషనల్ ఎలక్ట్రానిక్స్, విడియోకాన్ ఇండస్ట్రీస్‌లపై ఎఫ్‌ఐఆర్‌ను సిబిఐ నమోదు చేసింది.

## బంగ్లాదేశ్‌కు అదానీ పవర్ అభయహస్తం..

**ముంబై, సెప్టెంబర్ 6:** భారత బిలియనీర్ గౌతమ్ అదానీ సంస్థ పొరుగున ఉన్న బంగ్లాదేశ్‌తో వాణిజ్యం చేస్తున్న విషయం విదితమే. ప్రస్తుతం ఆ దేశంలో ఏర్పడిన రాజకీయ సంక్షోభంలోనూ అదానీ గ్రూప్ అండగా ఉంటుందని కీలక ప్రకటన వెలువరించింది. అదానీ పవర్ సంస్థ బంగ్లాదేశ్‌కు విద్యుత్ సరఫరా చేస్తున్న విషయం విదితమే. అయితే ప్రస్తుతం ఆ దేశం నుంచి రావాల్సిన చెల్లింపు బకాయిలు దాదాపు 800 మిలియన్ డాలర్లకు చేరుకున్నప్పటికీ, నిరంతరాయంగా సరఫరా కొనసాగిస్తామని అదానీ గ్రూప్ హామీ ఇచ్చిందని వెల్లడైంది. అయితే బకాయిల చెల్లింపులను వేగవంతం చేయాలని అదానీపవర్ బృందం ప్రస్తుత బంగ్లాదేశ్ మధ్యంతర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. ఈ క్రమంలో ప్లాంట్‌ను నిర్మించడంలో చేసిన రుణాన్ని తిరిగి చెల్లించడానికి రుణదాతల నుంచి పెరుగుతున్న ఒత్తిఇని ఎదుర్కొంటున్నట్లు గ్రూప్ బంగ్లాదేశ్ ప్రభుత్వానికి తెలియచేసింది. ఈ క్రమంలో ఆలస్యం కారణంగా వచ్చే వడ్డీతో పాటు చెల్లింపులు త్వరలో క్లియర్ అవుతాయని అదాని గ్రూప్ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. వాస్తవానికి అదానీ గ్రూప్ జార్ఖండ్‌లోని అదానీ పవర్ 1,600 మెగావాట్ల గొడ్డ ప్లాంట్ బంగాదేశ్ పవర్ డెవలప్‌మెంట్ బోర్డు (బిపిడిబి)తో 100 శాతం సరఫరా ఒప్పందాన్ని కొనసాగిస్తున్న విషయం విదితమే. దీని నుంచి సగటున నెలవారీ 90 నుంచి 100 మిలియన్ డాలర్లు విలువైన విద్యుత్ పంపిణీ కొనసాగుతోంది. కంపెనీ గతంట అధికారంలో ఉన్న షేక్ హసీనా నేతృత్వంలోని ప్రభుత్వ హయాంలో గొడ్డ పాంట్ల నుంచి 1చ496 మెగావాట్ల విద్యుత్ సరఫరా చేయడానికి నవంబర్ 2017లో బంగ్లాదేశ్ పవర్ డెవలప్‌మెంట్ బోర్డుతో విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని కుదుర్చుకున్న విషయం విదితమే. అదానీ నేతృత్వంలో కొనసాగుతున్న గొడ్డ పవర్ ప్లాంట్ దాదాపు 2 బిలియన్ డాలర్ల వ్యయంతో ఏర్పాటు చేయబడింది. ఇది ఇండియాలో మొట్టమొదటి కమీషన్డ్ ట్రాన్స్‌నేషన్ పవర్ ప్రాజెక్ట్. ఇక్కడ ఉత్పత్తి చేయబడిన విద్యుత్‌లో 100శాతం మరొక దేశానికి సరఫరా చేయబడుతోంది. అదానీపవర్ ఈప్లాంటులో జూన్ 2023 నుంచి ఉత్పత్తిని ప్రారంభించిబంగ్లాదేశ్‌కు నిరంతరాయంగా సరఫరాకు కొనసాగిస్తోంది.



## రెండో అతిపెద్ద 5జి స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌గా భారత్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6:** భారత్‌లో 5జి స్మార్ట్‌ఫోన్ల వినియోగం రోజు రోజుకు విపరీతంగా పెరిగిపోతుంది. తాజాగా విడుదలైన డేటా ప్రకారం భారత్ ప్రపంచంలోనే రెండో అతి పెద్ద 5జి స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌గా నిలిచింది. అగ్రరాజ్యం అమెరికాను దాటి ఈ ఘనతను సాధించడం విశేషం. కౌంటర్ పాయింట్ రీసెర్చ్ నివేదిక ప్రకారం, 5జి స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో చైనా మొదటి స్థానంలో ఉంది. ఇది ప్రపంచవ్యాప్తంగా 32శాతం వాటాను కలిగి ఉండగా, భారత్ 13శాతం వాటాను కలిగి ఉందని నివేదిక తెలిపింది. జాబితాలో 10శాతం మార్కెట్ వాటాతో అమెరికా మూడవ స్థానానికి పడిపోయింది. కంపెనీల వారీగా ఆపిల్, శాంసంగ్ గ్లోబల్ 5జి హ్యాండ్‌సెట్ షిప్‌మెంట్‌లలో ముందున్నాయి. మొత్తం 5జి స్మార్ట్‌ఫోన్లలోఆపిల్ కంపెనీ 25శాతం వాటాను కలిగి ఉంది. ప్రధానంగా ఐఫోన్ 15, ఐఫోన్ 14 సిరీస్‌ల అగ్రగామిగా ఉన్నాయి. తర్వాత శాంసంగ్ 5జి హ్యాండ్‌సెట్‌లలో 21శాతం కంటే ఎక్కువ వాటాతో రెండోస్థానంలో ఉంది. ముఖ్యంగా గెలాక్సీ ఎ సిరీస్, ఎస్24సిరీస్ ఎక్కువ షిప్‌మెంట్‌లను కలిగి ఉన్నాయి. బడ్జెట్ ధరల్లో 5జి హ్యాండ్‌సెట్‌లు లభిస్తుండడంతో అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు ఈ విభాగంలో అధిక వృద్ధిని సాధించాయి.




# వాణిజ్యం


## సెబి చీఫ్‌పై కాంగ్రెస్ మరో సంచలన ఆరోపణ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6:** సెక్యూరిటీస్ అండ్ఎక్స్ఛేంజ్ బోర్డు ఛైర్‌పర్సన్ మాధవీ పురి బుచ్‌పై కాంగ్రెస్ మరోసారి సంచలన ఆరోపణలు చేసింది. ముంబైలో మాధవికి చెందిన ఓ ప్రాపర్టీని సెబి దర్యాప్తు చేస్తున్న ఓ సంస్థకు అద్దెకి ఇచ్చినట్లు పేర్కొంది. దాన్నుంచి ఆమె ఆదాయం పొందుతున్నట్లు ఆరోపించిన కాంగ్రెస్, ఇది అవినీతికి సంబంధించిన వ్యవహారమని దుయ్యబట్టింది. దీనిపై ప్రధాని మోడీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించింది. ఇది కేవలం సొంత ప్రయోజనాలకు సంబంధించిన అంశం కాదు. అవినీతికి సంబంధించిన కేసు. సెబి సభ్యురాలిగా ఉన్న బుచ్, ముంబైలోని ఓ ప్రాపర్టీని 208-19లో క్యారల్ ఇన్ఫో సర్వీసెస్ అనే సంస్థ అద్దెకు ఇచ్చారు. ఇన్‌సైడర్ ట్రేడింగ్ సహా అనేక కేసుల్లో సెబి దర్యాప్తు చేస్తున్న ఓ కంపెనీకి క్యారల్ ఇన్ఫో అనుబంధ సంస్థగా ఉన్న ఈ రెండు కంపెనీల ప్రమోటర్లు కూడా ఒకరే. 2018-19 నుంచి 2023-24 వరకు అద్దె రూపంలో మాధవి మొత్తంగా రూ.2.16 కోట్లు పొందారు అని మాధవీ పురి బుచ్‌పై కాంగ్రెస్ నేత పవన్‌ఖేడా ఆరోపణలు చేశారు. సెబీకి సమగ్రత, జవాబుదారీతనం పతనమైందనడానికి ఇంత కంటే ఏం ఆధారాలు కావాలని కాంగ్రెస్ సీనియర్‌నేత జైరాం రమేష్ ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై ప్రధాని మోడీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. 2017 నుంచి 2021 వరకు సెబి సభ్యురాలిగా ఉన్న మాధవి, 2022 మార్చి 2న సెబి ఛైర్‌పర్సన్‌గా నియమితులయ్యారు. 2017 వరకు సెబిలో చేరినప్పటి నుంచి, ఇప్పటి వరకు ఐసిఐసిఐ బ్యాంకు అధికారి హోదాలో జీతభత్యాలు అందుకున్నారని తెలిపింది. సెబి సభ్యురాలిగా ఉన్న ప్పుడు ఐసిఐసిఐబ్యాంకుపై వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరుపుతూనే, అదేబ్యాంకు నుంచి ఆదాయం పొందారన్న విషయం ప్రధాని మోడీకి తెలుసా అని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ప్రశ్నించారు. అయితే 2013 అక్టోబర్ 31న బుచ్ పదవీ విరమణ చేసిన తర్వాత నుంచి ఆమెకు పదవీ విరమణ ప్రయోజనాలు మినహా ఎటువంటి వేతన చెల్లింపులు చేయలేదని ఐసిఐసిఐ బ్యాంకు స్పష్టం చేసింది.





## రూ.5లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

**ముంబై, సెప్టెంబర్ 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలతో సూచీలు ఆద్యంతం ఒత్తిడికి గురయ్యాయి. మరి కొన్ని గంటల్లో వెలువడబోయే అమెరికా ఉద్యోగ డేటాపై దృష్టిసారించిన ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరించారు. ఇది మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బ తీసింది. ఫలితంగా వరుసగా మూడోరోజు సూచీలు నష్టపోయాయి. శుక్రవారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ ఏకంగా 1000 పాయింట్లకుపైగా కుంగిపోగా, నిఫ్టీ 2,900 మార్క్‌ను కోల్పోయింది. ఫలితంగా దాదాపు రూ.5 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరైంది. సెన్సెక్స్ ఉదయం 82,171 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమై, రోజంతా నష్టాల్లో కొనసాగింది. చివరికి 1,017 పాయింట్లు నష్టపోయి 81,183 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 292 పాయింట్ల నష్టంతో 24,852 పాయింట్ల వద్ద నిలిచింది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బిపిసిఎల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఎన్‌టిపిసి, హెచ్‌సిఎల్‌టెక్నాలజీ, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి, టాటామోటార్స్, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, గ్రాసిమ్ ఇండియా, కోల్ ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, దివీస్ ల్యాబ్స్, ఎల్అండ్‌టి, హీరోమోటార్ కార్ప్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 73.13 డాలర్ల వద్ద ముగిసింది.



## వొడాఫోన్ ఐడియా కొత్త టార్గెట్ ధర ఇదే..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6:** దేశీయ స్టాక్ మార్కెట్లో పెన్నీ స్టాక్స్ పై పెట్టుబడి పెట్టాలనుకునే ఇన్వెస్టర్ల సంఖ్య ఎల్లప్పుడు అధికంగానే ఉంటుంది. ఈ క్రమంలో చాలా మంది తమ పోర్ట్‌ఫోలియోలో వొడాఫోన్ ఐడియా కంపెనీ షేర్లకు స్థానం కల్పించేందుకు అవకాశాలను పరిశీలిస్తూనే ఉన్నారు. ఈక్రమంలోనే కంపెనీ షేర్ల భవిష్యత్తుపై ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ నివేదిక వచ్చేసింది. భారతీయ టెలికం రంగంలో ఒకప్పుడు వెలుగు వెలిగిన వొడాఫోన్ ఐడియాలు అంబానీకి చెందిన జియో రాకతో కుదేలైన విషయం విదితమే. ఈక్రమంలో టెలికం ఆపరేటర్ కంపెనీ వొడాఫోన్ ఐడియా షేర్లకు సంబంధించి పెద్ద అప్‌డేట్ వచ్చింది. గ్లోబల్ బ్రోకరేజ్ సంస్థ గోల్డ్‌మన్ శాచ్ వొడాఫోన్ ఐడియాపై తాజాగా నివేదికను విడుదల చేసింది. బ్రోకరేజ్ అంచనాల ప్రకారం రానున్న కాలంలో టెలికం స్టాక్ ధర 83శాతం భారీ క్షీణతను చూడొచ్చని వెల్లడించింది. అంటే రానున్న కాలంలో స్టాక్ ఒక్కోటి రూ.2.5స్థాయికి చేరుకోవచ్చని చెప్పింది. ఈ నివేదిక తర్వాత స్టాక్ ధర ఇంట్రాడేలో దాదాపు 12 శాతం క్షీణతను చూసింది. ప్రస్తుతం కంపెనీ షేర్లు ఇతర ప్రత్యర్థుల కంటే విలువలో అత్యధికంగా 24 సార్లు అధికంగా ఉందని బ్రోకరేజ్ వెల్లడించింది. వొడాఫోన్ ఐడియా బలహీనమైన వృద్ధి, తక్కువ మార్జిన్లు, సహచరులతో పోలిస్తే తక్కువ బలమైన బ్యాలెన్స్ షీట్ కారణంగా ఈ ప్రీమియం కోసం బ్రోకరేజ్ సంస్థ ఎటువంటి సమర్థనను చూడలేదు. అయితే కంపెనీలో ఇటీవలి మూలధన వృద్ధి సానుకూలంగా ఉందని, అయితే దాని మార్కెట్ వాటా క్షీణతను ఆపడం అసాధ్యమని బ్రోకరేజ్ సంస్థ పేర్కొంది. గోల్డ్‌మాన్ రాబోయే మూడు, నాలుగు సంవత్సరాలలో మార్కెట్ వాటాలో 300 బేసిస్ పాయింట్లు తగ్గుదలని అంచనా వేసింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A, NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14